జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | మంగళవారం 29 జూలై 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




# సృష్టి కథ.. ఇంతింత కాదయా

## సృష్టి ఫర్టిలిటీ సెంటర్ కేసులో బిగ్ ట్విస్ట్

- నగరంలోని యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ను రాత్రికి రాత్రే ఎత్తేసినట్లు తెలుస్తోంది.
- సెంటర్‌కి ఉన్న బోర్డులను తొలగించడంతో పాటు సెల్లార్‌లో ఉన్న రెండు కార్లు మాయం
- విజయవాడ సెంటర్‌కు అనుమతులు లేవని, అక్రమంగా నిర్వహిస్తున్నారని జిల్లా వైద్యాధికారులు నిన్న ప్రకటించిన సంగతి తెలిసిందే
- ఈ తరుణంలో సోమవారం ఉదయం సెంటర్‌కు ఉన్న బోర్డులు మాయం కావడం గమనార్హం.
- సృష్టి ఫర్టిలిటీ సెంటర్ కేసులో దర్యాప్తు లోతుల్లోకి వెళ్లే కొద్దీ.. సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

విజయవాడ

సృష్టి ఫర్టిలిటీ సెంటర్ కేసులో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. ఈ కేసులో ఇప్పటికే డాక్టర్ అట్లూరి నమ్రతతో సహా 8 మందిని అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అయితే కేసుల నేపథ్యంలో.. నగరంలోని యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ను రాత్రికి రాత్రే ఎత్తేసినట్లు తెలుస్తోంది. సెంటర్‌కి ఉన్న బోర్డులను తొలగించడంతో పాటు సెల్లార్‌లో ఉన్న రెండు కార్లు మాయం అయ్యాయి. అదే సమయంలో.. విజయవాడ సెంటర్‌కు అనుమతులు లేవని, అక్రమంగా నిర్వహిస్తున్నారని జిల్లా వైద్యాధికారులు నిన్న ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ తరుణంలో సోమవారం ఉదయం సెంటర్‌కు ఉన్న - మిగతా3లో




## భూమ్మీద దేన్నైనా ఫోర్జరీ చేస్తారు కదా?

- ఈసీకి 'సుప్రీం' ప్రశ్న
- ఆధార్‌తో పాటు ఓటర్ ఐడీ ఎలక్టోరల్ ఫొటో ఐడెంటిటీ కార్డు ని చెల్లుబాటు అయ్యే డాక్యుమెంట్ల కింద పరిగణించాల్సిందే
- బీహార్ ఓటర్ లిస్ట్ రివిజన్‌లో భాగంగా ఆధార్‌ను గుర్తింపుకార్డుగా ఈసీ పరిగణించడం లేదు

# ఏపీ ఫ్రెండ్లీ ప్రభుత్వం.. పెట్టుబడులతో రండి

- సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చంద్రబాబు బృందం భేటీ
- ఏపీలో హౌసింగ్, సబ్ సీ కేబుల్ రంగంలో పని చేసేందుకు సింగపూర్ సిద్ధం
- గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలి
- లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగా ఉంది
- ప్రస్తుతం ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోంది
- సీఎం చంద్రబాబు




అమరావతి

గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులను చేపట్టిందని ఇందులో సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్ లో రెండో రోజు పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య పరిశ్రమల శాఖలోని మానవ వనరులు, శాస్త్ర సాంకేతిక విభాగం మంత్రి టాన్ సీ లాంగ్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం సోమవారం భేటీ అయ్యింది. అలాగే గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు - మిగతా3లో







## ఏపీలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

- రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 3 ఎంపీటీసీ 2 జడ్పీటీసీ, 2 సర్పంచ్ స్థానాల ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ
- రామకుప్పం, కారంపూడి, విడవలూరు ఎంపీటీసీ ఎన్నికలు..
- ఇక, జూలై 30 నుండి ఆగష్టు 1 వరకూ నామినేషన్ల స్వీకరణ
- ఆగస్టు 12న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు

3



## 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశాం

- భారత సైన్యం సత్తాకు 'ఆపరేషన్ సిందూర్' నిదర్శనం
- మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిది
- పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారు
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



## ఫలించిన ట్రంప్ దౌత్యం

- థాయ్-కంబోడియా తక్షణ కాల్పుల విరమణ
- థాయ్-కంబోడియా తాజా సరిహద్దు ఘర్షణలకు ఎట్టకేలకు ముగింపు
- ఈ ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదం దశాబ్దాలుగా కొనసాగుతున్నదే
- అయితే.. ఈ ఏడాది మే చివరి వారంలో కంబోడియన్ సైనికుడి కాల్చివేత ఘటన నుంచి 817 కిలోమీటర్ల సరిహద్దు వెంట ఉద్రిక్తతలు



## పహల్గాం ఉగ్రదాడి సూత్రధారి సులేమాన్ షా హతం!

- పరేషన్ మహదేవ్ పేరుతో చేపట్టిన ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్
- ఆపరేషన్‌లో శ్రీనగర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతం
- గత ఏడాది శ్రీనగర్-సోన్‌మార్గ్ హైవేలోని జడ్-మోర్హ్ టన్నెల్ నిర్మాణ పనుల్లో ఉన్న ఏడుగురిని హత్య చేసిన ఘటనలో కూడా సులేమాన్ ప్రమేయం

# 'కాలేజీలు ఖాళీ' అంటూ ప్రచారం

- మంత్రి లోకేష్ మాస్ వార్నింగ్
- ఆ క్రమంలో వివిధ అంశాలపై అవాస్తవాలను కథనాల రూపంలో వైసీపీకి చెందిన మీడియా ప్రచురిస్తోంది
- తాజాగా అటువంటి చర్యలే ఆ పార్టీ మీడియా పాల్పడింది
- ప్రకాశం జిల్లా కనిగిరి వంటి మారుమూల ప్రాంతాల్లోని కళాశాలల్లో సైతం అడ్మిషన్లు రెట్టింపు కావడం ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో పెరిగిన నమ్మకానికి నిదర్శనం



అమరావతి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పని తీరునే లక్ష్యంగా చేసుకొని వైసీపీ ఆరోపణలు, విమర్శలు గుప్పిస్తోంది. ఆ క్రమంలో వివిధ అంశాలపై అవాస్తవాలను కథనాల రూపంలో వైసీపీకి చెందిన మీడియా ప్రచురిస్తోంది. తాజాగా అటువంటి చర్యలే ఆ పార్టీ మీడియా పాల్పడింది. దీనిపై సింగపూర్ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ సోమవారం తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి అవినీతి విష పుత్రిక, రోత పత్రిక సాక్షిలో ఈ రోజు కాలేజీలు ఖాళీ అంటూ అబద్ధాలను వండి ఓ తప్పుడు కథనాన్ని ప్రచురించారు. ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యలో గత ఏడాది కాలంగా మేము - మిగతా3లో



## వైఎస్ జగన్ నెల్లూరు పర్యటన.. 10 మందికే అనుమతి!

- ఈనెల 31వ తేదీన గురువారం వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనపై ఆంక్షలు
- కేవలం పది మందికి మాత్రమే అనుమతి అంటూ పోలీసులతో నోటీసులు
- వైఎస్ జగన్ హెలీప్యాడ్ వద్ద కేవలం పది మంది మాత్రమే ఉండాలి
- జగన్ వస్తున్నారంటే జనం తండోపతండాలుగా వచ్చే అవకాశం

# నూతన విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఆదానికి వరం

– రాష్ట్ర ప్రజలకు శాపం

సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్.

**బద్వేల్ జూలై 28 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేలు స్థానిక పెన్షన్స్ అసోసియేషన్ మీటింగ్ హాల్ నందు విద్యుత్ చార్జీల వ్యతిరేక ప్రజా ఐక్య వేదిక అధ్యక్షులు కే.నాగేంద్రబాబు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ ఆదాని కిట్ ప్రోకో అవినీతి ఒప్పందాల కారణంగా దేశవ్యాప్తంగా స్మార్ట్ మీటర్ల పేరుతో యూనిట్ కరెంటు 2 రూపాయల 10 పైసలు నుండి 7 రూపాయలకు పెంచి ఆదానికి మూడు లక్షల కోట్ల రూపాయలు లాభం చేకూర్చుతున్నారని తెలిపారు. ప్రజలపై భారాలను వేసి ఆర్థిక నిలువు దోపిడీ చేయబోతున్నారని ఆరోపించారు. ఈ భారాలను దేశంలోని పేద ప్రజలైన 30 కోట్ల మందికి పైగా కట్టలేని వారున్నారన్నారు. 1998లో టిడిపి ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రైవేటీకరణ ప్రారంభించిందని, తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం, వైయస్సార్ ప్రభుత్వం విద్యుత్ ప్రైవేటీకరణ కొనసాగించిందని గుర్తు చేశారు. గత వైసిపి ప్రభుత్వం 5 సంవత్సరాలలో 32 వేల కోట్లు ప్రజలపై విద్యుత్తు భారాలు వేస్తే, నేడు టిడిపి ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వం ఏడాదికి 72 వేల కోట్లు విద్యుత్ భారాలు రాష్ట్ర ప్రజలపై వేస్తున్నారని, 2 కోట్ల స్మార్ట్ మీటర్లు రాష్ట్రంలో బిగించబోతున్నారని వారు తెలిపారు. విద్యుత్ భరాలను విరమించుకోకపోతే వైసీపీకి పట్టిన గతే టిడిపికి, ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఏడాది పాలనలోనే టిడిపి కూటమి ప్రజా పునాది క్షేత్రస్థాయిలో బద్దలవుతోందని తెలిపారు. రాజకీయాల్లో సామాజిక చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ రాజకీయాలను బలంగా ప్రభావితం చేస్తున 3వ ప్రజా బలం ఉన్న పార్టీ సిపిఎం అని గుర్తు చేశారు. అణగారిన వర్గాల హక్కుల పట్ల దృఢమైన నిబద్ధతలేని టిడిపి పాలన ప్రజా వ్యతిరేకతను ఎదురుకోక తప్పదు అన్నారు. సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కే.శ్రీనివాసులు, బీసీ సంఘం మాజీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బద్వేలు గురుమూర్తి, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నాయకులు శ్రీనివాసుల రెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు పిచ్చయ్య, రామ సుబ్బారెడ్డి, గంగయ్య, సిమాన్క్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణ, బెస్త సంఘం నాయకులు బోల నారాయణ, మాల మహానాడు నాయకులు మీసాల రవి, ఇన్సాఫ్ నాయకులు ఇస్మాయిల్, మెడికల్ అసోసియేషన్ నాయకులు శివ, జర్నలిస్టు యూనియన్ నాయకులు వెంకటేశు, వ్యవసాయ కార్మిక సంఘం



నాయకులు డి.వెంకటేశు, కౌవర వృత్తిదారుల సంఘం సంఘం నాయకుడు సుబ్బరాయుడు, వడ్డెర ఉత్తిదారుల సంఘం నాయకులు గంప సుబ్బరాయుడు, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు పి.చాన్ బాషా, బద్వేల్ పట్టణ నాయకులు అన్వర్ భాష, వికలాంగుల సంఘం నాయకులు వెంకటపతి మూరా ప్రసాద్ వెంకటేశ్వర్లు, విద్యుత్తు కార్మిక సంఘం నాయకులు నరసింహులు, ఎస్ఎఫ్ఐ నాయకులు రవి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, చెన్నయ్య రాయప్ప ఐద్వా మహిళా సంఘం నాయకురాలు మోక్షమ్మ మస్తాన్ బి దుర్గమ్మ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశాం

**న్యూఢిల్లీ:** భారత సైన్యం సత్తాకు 'ఆపరేషన్ సిందూర్' నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారంనాడు ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు. పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకంగా దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్యం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టుబెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు. ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనే కాదన్నారు. 2025 మే 10వ తేదీని మధ్యాహ్నం సుమారు 1.30 గంటలకు కూడా ఇండియాపై



క్షిపణలు, డ్రోన్లు, రాకెట్లు, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిందని చెప్పారు ఎస్-400, ఆకాశ్ మిజైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను విఫలం చేశాయని అన్నారు.

**పాక్ ఓటమిని అంగీకరించింది**

పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన భీకరంగా విరుచుకుపడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామని తెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు.

**ఎలాంటి ఒత్తిడి లేదు**

ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేదే పూర్తిగా తప్పని వివరించారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు.

**విమానాల కూల్చివేతపై..**

ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. ఎన్ని శత్రు విమానాలను కూల్చేశారని మాత్రం విపక్షాలు ప్రశ్నించ లేదన్నారు. ఉగ్రవాద శిబిరాలను కూల్చేశారా అని తప్పనిసరిగా వాళ్లు ప్రశ్నించి ఉంటే దానికి అవునన్నదే తన సమాధానమని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందా అని అడగవచ్చని, అందుకు అవునన్నదే తన సమాధానమని అన్నారు. మన సాహస జవాన్లు ఎవరైనా మరణించారా అని అడిగితే లేదన్నదే తన సమాధానమని అన్నారు. మన సైనికులెవ్వరికీ ఎలాంటి హాని జరగలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు.

# సొంత దేశాన్నే ఏర్పాటు చేయొచ్చు.. అయితే?

ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఉంటూ, రెండంతస్థుల భవనంలో వెస్ట్ ఆర్కిటికా, సబోర్గా, పౌల్వియా, లాడోనియా తదితర నకిలీ దేశాల రాయబార కార్యాలయాలను నిర్వహిస్తున్న హర్ష్ వర్ధన్ జైన్‌ను ఇటీవల ఉత్తర ప్రదేశ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ అరెస్టు చేసింది. ఈ నేపథ్యంలో ఆయన సాగించిన అనేక బాగోతాలు వెలుగులోకి వస్తున్నాయి. 47 ఏళ్ల ఈ మోసగాడు దౌత్యపరమైన ప్లేట్లు కలిగిన లగ్జరీ కార్లలో తిరిగాడు. దశాబ్ద కాలంలో 162 విదేశాల్లో పర్యటించాడు. రూ. 300 కోట్ల ఆర్థిక కుంభకోణాన్ని నడిపాడని ఉత్తర ప్రదేశ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్)దర్యాప్తులో వెల్లడైంది. అయితే ఇంతకీ కొత్త దేశాన్ని ఎలా సృష్టిస్తారు? ఇందుకు ఏ విధమైన రూపకల్పన చేస్తారు? దేశ జెండాలు, పాస్‌పోర్ట్‌లు, రాజ్యాంగాలు, జాతీయ గుర్తింపులను ఎలా సృష్టిస్తారు.. అనే వివరాల్లోకి వెళ్లే ముందు ఒక స్వతంత్ర దేశాన్ని ఎలా ఏర్పాటు చేయాలని విషయంలోకి వెళదాం. మోంటెవీడియో కన్వెన్షన్ ప్రకారం ఒక దేశానికి నాలుగు లక్షణాలు అవసరం. ఎవరూ హక్కుదారులుకాని భూభాగం, శాశ్వత జనాభా, అధికార ప్రభుత్వం, దౌత్యంలో పాల్గొనే సామర్థ్యం అనేవి తప్పనిసరి. అయితే ఐక్యరాజ్య సమితి గుర్తింపు లేకపోతే ఆ దేశానికి గుర్తింపు దక్కదు. అయినప్పటికీ ఇటువంటి దేశాలు పుట్టుకొస్తూనే ఉన్నాయి. 2019లో భారత్ విడిచి పారిపోయిన అత్యాచార నిందితుడు నిత్యానంద కొంతకాలానికి తెరపైకి వచ్చి, తాను ఒక కొత్త దేశాన్ని స్థాపించానని, దానికి యునైటెడ్ స్టేట్ ఆఫ్ కైలాస అని పేరు పెట్టానని తెలిపాడు. ఈ దేశం ఏర్పాటుకు తన అనుచరులు ఈక్వెడార్ సమీపంలో భూమిని కొనుగోలు చేశారని నిత్యానంద తెలిపారు. అయితే అది వాస్తవానికి ఎక్కడ ఉందో ఎవరికీ ఖచ్చితంగా తెలియదు.



నిత్యానంద వాదనను ఈక్వెడార్ తిరస్కరించింది. తమ గడ్డపై లేదా సమీపంలో అలాంటి దేశం ఏదీ లేదని స్పష్టం చేసింది. అయితే నిత్యానంద మాత్రం తన దేశం పేరుతో కైలాస వెబ్‌సైట్‌లు, సోషల్ మీడియా హ్యాండిల్స్, దౌత్య మిషన్లు, సొంత పాస్‌పోర్ట్‌లు, కరెన్సీని జారీ చేశారు. 2023 ఫిబ్రవరిలో నిత్యానంద సహాయకురాలు విజయప్రియ జనీవాలోని ఐక్యరాజ్యసమితి కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్నప్పుడు కైలాస దేశం అందరి దృష్టిని ఆకర్షించింది. కైలాస దేశం ప్రపంచంలోని పలు దేశాలలో తన రాయబార కార్యాలయాలను ప్రారంభించిందని ఐక్యరాజ్య సమితిలో విజయప్రియ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా, స్వయం ప్రకటిత సూక్ష్మదేశాలు చాలానే ఉన్నాయి. 1967లో పాడీ రాయ్ బేట్స్ బ్రిటిష్ సైనిక వేదిక అయిన సీలాండ్‌ను ఆక్రమించి, ఒక దేశంగా ప్రకటించాడు. దానికి ఒక జెండా, రాజ్యాంగం రూపొందించాడు. పాస్‌పోర్ట్‌లను కూడా జారీ చేశాడు. అయితే నేటికీ ఎవరూ సీలాండ్‌ను సార్వభౌమ దేశంగా గుర్తించ లేదు. ఇదేవిధంగా చెక్ రిపబ్లిక్ నేత వీటీ జెడ్లికా 2015లో లిబర్ల్యాండ్‌ను స్వేచ్ఛావాద కలల దేశంగా ప్రకటించాడు. అయితే నేటికీ దీనికి గుర్తింపు లేదు. ఏది ఏమైనప్పటికీ దేశ నిర్మాణం అంత తేలికైన పనేమీ కాదు.

# ఉత్తరప్రదేశ్ లాంగెస్ట్ సీఎంగా యోగీ ఆదిత్యనాథ్‌కు గుర్తింపు

ఉత్తరప్రదేశ్‌కు వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా యోగీ ఆదిత్యనాథ్ గుర్తింపు పొందారు. యూపీకి వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఇప్పటివరకు మాజీ సీఎం గోవింద్ వల్లభ్ పంత్ ఉన్నారు. ఇప్పుడు ఆయన రికార్డును యోగీ ఆదిత్యనాథ్ బద్దలుకొట్టారు. గోవింద్ వల్లభ్ పంత్ వరుసగా 8 సంవత్సరాల 127 రోజులు ముఖ్యమంత్రిగా కొనసాగి, రాష్ట్రానికి వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు. సోమవారంతో కలిపి యోగీ ఆదిత్యనాథ్ వరుసగా 8 సంవత్సరాల 4 నెలల 10 రోజులు యూపీ సీఎంగా కొనసాగారు. దాంతో గోవింద్ వల్లభ్ పంత్ రికార్డు బద్దలైంది. ఈ విషయాన్ని యూపీ సీఎంవో వెల్లడించింది.



## ఏపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరిని సాలువతో సత్కరించిన... అల్లూరి జిల్లా డిఎస్డిఓ






**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 28** అరకు నియోజకవర్గంలోని అరుకు స్పోర్ట్స్ స్కూల్ సందర్శించుట కొరకై పాడేరు విచ్చేసిన రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరిని అల్లూరి జిల్లా డిఎస్డిఓ శాలువతో సత్కరించి సన్మానించడం జరిగింది. అలాగే జగదీశ్వరి డి ఎస్ డి ఓ ఆఫీస్ ను సందర్శించారు. అలాగే జిల్లాలోని క్రీడాకారుల గురించి డి ఎస్ డి ఓ ని అడిగి తెలుసుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఎస్టి సెల్ ఉపాధ్యక్షులు బి.విజయ్ నాయక్, పోతరాజు. నరేష్ చౌదరి, పాల్గొన్నారు.

## పోలవరం నుండి పురుషోత్తపట్నం నడిచే ఫెర్రీ రేవు పాట రూ.14 లక్షల 400..



**పోలవరం ప్రజా జ్యోతి జూలై జులై 28** ఏలూరు జిల్లా పోలవరం మండలం పోలవరం నుండి తూర్పుగోదావరి జిల్లా పురుషోత్తపట్నం వరకు గోదావరి నదిలో లాంచీ పై రాకపోకలు సాగించే ఫెర్రి రేవు పాట 14 లక్షల 400 లకు ఖరారు అయినట్లు జిల్లా పరిషత్ ఏఓ ఎంజీ. విజయకుమార్ బాబు తెలిపారు.పోలవరం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జిల్లా పరిషత్ ఏఓ ఎం జీ విజయకుమార్ బాబు, ఎంపిడిఓ శ్రీనివాస్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఫెర్రీ రేవు పాటలో బహిరంగ వేలంలో 14 లక్షల నాలుగు వందలకు హెచ్చు పాట పాడిన పురుషోత్త పట్టణానికి చెందిన పాలడుగుల రత్నాజీరావు ఫెర్రీ రేవుపాటను దక్కించుకున్నారు. జాయింట్ కమిటీ సభ్యులు 9 మంది పాల్గొన్న ఈ ఫెర్రి పాటలో ఫెర్రీ రేవు పాట దక్కించుకున్న పాలడుగుల రత్నాజీ రావుతో పాటు గుర్రం సత్యవేణి ఫెర్రీ పాటలో పాల్గొన్నారు. రేవు పాటను దక్కించుకున్న పాటదారుడు జూన్ 1 నుండి 2026 మార్చి 31 వరకు పది నెలల కాలానికి ఫెర్రీ రేవును నిర్వహించుటకు అర్హుడని ఏఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలవరం మండల పరిషత్ అధ్యక్షులు సుంకర వెంకటరెడ్డి, పోలవరం ఎంపిడిఓ చెరుకూరి శ్రీనివాస్ బాబు, జాయింట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బద్వేల్ పట్టణ ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక




**గోపవరం జూలై 28 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణం లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో సోమవారం నూతన పట్టణ కమిటీ ఎన్నుకోవడం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ నూతన పట్టణ కమిటీ ఎన్నుకోవడం జరిగిందని వారు అన్నారు. రాష్ట్రంలో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన 6400 కోట్ల రూపాయల రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, జీవో నెంబర్ 77 ను రద్దు చేసి ప్రైవేట్ ఏయిడెడ్ విద్యాసంస్థల పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ కల్పించే విధంగా జీవోను రద్దు చేయాలన్నారు విద్యార్థులకు ఉన్నత విద్యను అవకాశాలు పెంచాలని. అదేవిధంగా డిగ్రీ హానర్స్ విధానాన్ని రద్దు చేయాలి విద్యార్థులకు కోర్స్ ఎంపిక చేసే హక్కులను కాలరాస్తుందని పరీక్షా విధానం అంతా గందరగోళం ఏర్పడుతుందని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న సంక్షేమ హాస్టళ్లు రోజురోజుకు దిగజారుతుంది.సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. చదువు పేరుతో ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యా సంస్థలు అడ్డగోలుగా వేల,లక్షల రూపాయలు దోచుకుంటున్నాయని వారన్నారు. తల్లికి వందనం ఎలాంటి షరతులు లేకుండా అందరికీ అమలు చేయాలని వారు అన్నారు. అలాగే కొన్ని సంక్షేమ వసతి గృహాలు సొంత భవనాలు ఉన్న కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. ఈ విధంగా ఉంటే విద్యార్థులు విద్యకు దూరమవుతారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని వారన్నారు. అనంతరం బద్వేల్ పట్టణ నూతన అధ్యక్ష,కార్యదర్శులుగా శ్రీనివాసులు, సుశాంత్, పట్టణ ఉపాధ్యక్షులుగా సుబ్బారెడ్డి, వెంకట సుబ్బయ్య, పవన్, చరణ్ సహాయ కార్యదర్శులుగా రామ కృష్ణ, సూర్య, గోవర్ధన్, సురేష్ పట్టణ కమిటీ సభ్యులుగా వేణు, నాగరాజు, బాల కృష్ణ, చరణ్ తేజ మొత్తం 14 మంది సభ్యులతో నూతన పట్టణ కమిటీ ఎన్నుకోవడం జరిగిందని. వారన్నారు ఈ విధంగా శ్రీనివాసులు, సుశాంత్ మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి నూతన నగర అధ్యక్ష,కార్యదర్శులుగా ఎన్నుకున్నందుకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.బద్వేల్ పట్టణ ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

## పహల్గాం ఉగ్రదాడి సూత్రదారి సులేమాన్ షా హతం..!

పహల్గాం ఉగ్రదాడి సూత్రదారి సులేమాన్ షా అలియాస్, మూసా ఫౌజీ భద్రతా బలగాల చేతిలో హతమయ్యాడు. ఆపరేషన్ మహదేవ్ పేరుతో చేపట్టిన ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా భద్రతాబలగాలు సోమవారం మధ్యాహ్నం జమ్ముకశ్మీర్‌లోని శ్రీనగర్‌లో ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చాయి. హతమైన ముగ్గురు ఉగ్రవాదుల్లో పహల్గాం ఉగ్రదాడి సూత్రదారి సులేమాన్ షా అలియాస్ మూసా ఫౌజీ ఉన్నట్లు బలగాలు గుర్తించాయి. ఈ విషయాన్ని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. లష్కరే తోయిబా టాప్ కమాండర్ అయిన సులేమాన్ షా పహల్గామ్ ఉగ్రదాడికి కుట్రపన్నడమే కాకుండా ఆ దాడిలో ప్రత్యక్షంగా పాల్గొన్నాడని భద్రతాబలగాలకు చెందిన విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. గత ఏడాది శ్రీనగర్-సోన్‌మార్గ్ హైవేలోని జడ్-మోర్హ్ టన్నెల్ నిర్మాణ పనుల్లో ఉన్న ఏడుగురిని హత్య చేసిన ఘటనలో కూడా సులేమాన్ ప్రమేయం ఉన్నట్లు తెలిసింది. జమ్ముకశ్మీర్ పోలీసులు, ఆర్మీ సంయుక్తంగా తాజా ఆపరేషన్ చేపట్టాయి. ఉగ్రవాదుల నుంచి భద్రతాబలగాలు 17 గ్రనేడ్‌లు, ఒక %వీ%4 కార్బైన్, రెండు %ూఖ%-47 రైఫిల్స్‌ను స్వాధీనం చేసుకున్నాయి. శ్రీనగర్‌లోని దచిగామ్ ఏరియాలో మౌంట్ మహదేవ్ సమీపంలో ఎన్‌కౌంటర్ జరిగింది.

# 250 కుటుంబాలను చంద్రబాబు దత్తత



**తిరుపతి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పీ4 కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలోని 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు బ్యాడ్జిని అధికారులు చంద్రబాబుకు అందించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి పీ4 కార్యక్రమంపై మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో ముఖ్యమంత్రి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోస్టర్ ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు."కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను దత్తత తీసుకుంటున్నాను. ఆ కుటుంబాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాది. మార్గదర్శులు ముందుకు రావాలని పిలుపు ఇస్తున్న నేను.. చెప్పడమే కాదు.. ఆచరించి చూపాలని 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నా. ఈ కుటుంబాల అభ్యున్నతి కోసం ప్రణాళిక రూపొందిస్తాను. ఐయామ్ ఏ మార్గదర్శి. సమాజంలో పేద-ధనికుల మధ్య అంతరాలు తగ్గించే ఇలాంటి కార్యక్రమాన్ని ఎక్కడా చేపట్టలేదు. గతంలో జన్మభూమి స్ఫూర్తితో గ్రామాలను అభివృద్ధి చేస్తే.. ఇప్పుడు పేదలను ఆదుకునేందుకు పీ4 అమలుకు ప్రణాళికలు చేపట్టాం. ఈ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచేలా రూపొందించాం. పేదలకు చేయూతనిచ్చే పీ4 కార్యక్రమం నిరంతరం కొనసాగుతుంది" అని ముఖ్యమంత్రి చెప్పారు.పీ4లో భాగంగా బంగారు కుటుంబాలుగా నమోదైన వారు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలి. ఇవాళ్టి బంగారు కుటుంబాలు.. రేపటి మార్గదర్శులుగా ఎదగాలన్నదే నా ఆలోచన. సాయం పొందిన సాయం చేసేందుకు ముందుకు వస్తారు. ఈ కార్యక్రమం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి. దీన్ని విజయవంతంగా అమలు చేయగలిగితే ఈ కార్యక్రమం శాశత్వంగా ఉండిపోతుంది. చాలా మందికి మంచి ఆలోచనలు ఉంటాయి.. ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యాలున్న వారు పేదరికం కారణంగా వెనుకబడిపోతున్నారు. ఇలాంటి వారికి చేయూతనిస్తే అద్భుతాలు సృష్టిస్తారు. ఎన్నో కార్యక్రమాలు చేసిన నాకు.. పీ4 కార్యక్రమం మనస్సుకు చాలా దగ్గరగా ఉంది" అని చంద్రబాబు అన్నారు."బంగారు కుటుంబాలుగా నమోదైన వారి అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తాం. బంగారు కుటుంబాలు అభివృద్ధికి ఏం చేస్తే బాగుంటుంది.. వాళ్లు చేయగలిగే పనులేంటీ..? అనే అంశాలపై ఓ పది పాయింట్లతో కూడిన సర్వే చేపడుతున్నాం. వీరి అభివృద్ధికి ఏం చేస్తున్నామనే విషయాన్ని వివరించేందుకు ప్రతి బంగారు కుటుంబానికి విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక ప్రణాళికల ద్వారా వారి అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తాం. బంగారు కుటుంబాల స్థితిగతులపై ప్రతి మూడు నెలలకోసారి సమీక్ష చేపట్టాలి." అని సీఎం అన్నారు. ప్రతిష్టాత్మక "పీ4" పథకంపై ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు నేడు సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్న ఈ కార్యక్రమంలో "పీ4" పథకం లోగోను ఆవిష్కరించారు.?

"ఆగస్టు 15 నుంచి పీ4 మొదటి విడత ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నా దగ్గర నుంచి ఎమ్మెల్యే వరకు పని చేయాలి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి క్షేత్ర స్థాయి ఉద్యోగి వరకు కృషి చేయాలి. బంగారు కుటుంబాలను.. మార్గదర్శులను గుర్తించే విషయంలో కొన్ని జిల్లాలు ఇంకా మెరుగ్గా పని చేయాలి. వచ్చే 15 రోజుల్లో దీని కోసం గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో కసరత్తు చేయాలి. ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలి." అని సీఎం సూచించారు. జూమ్ కాన్ఫరెన్సు ద్వారా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. సీఎం స్ఫూర్తితో తాను కూడా ఐదు పేద కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ ప్రకటించారు. షాజహాన్ ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. దేశంలోనే తొలిసారిగా చేపట్టిన ఈ తరహా కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేసేందుకు సహకరిస్తామని ప్రజా ప్రతినిధులు సీఎంకు హామీనిచ్చారు

# 2026 నాటికి స్టీల్ ప్లాంట్ పూర్తి



**కడప :** వైఎస్సార్ కడప జిల్లా వాసులకు గుడ్ న్యూస్.. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న తరుణం సమీపిస్తోంది. కడప జిల్లాలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు విషయం చాలా రోజుల నుంచి నడుస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా సున్నపురాళ్లపల్లెలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుపై జేఎస్‌డబ్ల్యూ ప్రతిపాదనలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం చేసిన ప్రతిపాదనలను ఆమోదిస్తూ.. ఏపీ పారిశ్రామికాభివృద్ధి పాలసీ ప్రకారం ప్రోత్సాహకాలు ఇవ్వాలని, చర్యలు తీసుకోవాలని విద్యుత్, పరిశ్రమలు, జలవనరులు, రెవెన్యూ, ఆర్థిక శాఖలను ప్రభుత్వం ఆదేశించింది. రూ.4,500 కోట్లతో సున్నపురాళ్లపల్లె వద్ద స్టీల్‌ప్లాంట్ తొలి దశ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. రూ.11,850 కోట్లతో స్టీల్ ప్లాంట్ రెండో దశ నిర్మాణ పనులు చేపట్టనున్నారు.మరోవైపు సున్నపురాళ్లపల్లె వద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం జేఎస్‌డబ్ల్యూ సంస్థకు ఏపీ ప్రభుత్వం 1100 ఎకరాల భూమిని కేటాయించిన సంగతి తెలిసిందే. ఎకరా రూ. 5లక్షల చొప్పున ఈ భూమిని కేటాయించింది. 2026 జనవరి నాటికి కడప స్టీల్‌ప్లాంట్ తొలి దశ పనులు ప్రారంభించాల్సి ఉంది. అలాగే 2026 ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని నిర్దేశించారు. ఇక 2029 ఏప్రిల్ సమయానికి స్టీల్ ప్లాంట్ నుంచి ఉత్పత్తి ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.జేఎస్‌డబ్ల్యూ ప్రతిపాదనలకు ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలపటంతో సకాలంలో పనులు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్న జేఎస్‌డబ్ల్యూ సంస్థకు ప్రోత్సాహకాలు ఇవ్వటంతో పాటుగా విద్యుత్, నీరు, ఇతరత్రా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.మరోవైపు సున్నపురాళ్లపల్లె వద్ద స్టీల్ ప్లాంట్ రెండో దశ పనులను 2031 జనవరి నాటికి మొదలుపెట్టనున్నారు. 2034 ఏప్రిల్ వచ్చేసరికి స్టీల్‌ప్లాంట్‌లో రెండో దశలోనూ ఉత్పత్తి ప్రారంభించాలని నిర్ణయించారు.ఆంధ్రప్రదేశ్ రీఆర్గనైజేషన్ యాక్ట్, 2014లోని 13వ షెడ్యూల్ ప్రకారం కడప స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే మూడు మిలియన్ టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యంతో రెండు దశలలో కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మొదటి దశలో ఒక మిలియన్ టన్నులు ఉత్పత్తి చేయాలని.. రెండో దశ కల్లా ఉత్పత్తి సామర్థ్యాన్ని మరో 2 మిలియన్ టన్నులకు పెంచుకోవాలని నిర్ణయించారు. ఇందుకోసం జేఎస్‌డబ్ల్యూ సంస్థకు 1100 ఎకరాల భూమిని 33 సంవత్సరాలు లీజుకు ఇచ్చారు.ఇక కడప స్టీల్‌ప్లాంట్ నిర్మాణానికి ఇప్పటికే పలుసార్లు శంకుస్థాపనలు చేశారు. 2023లో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ లిమిటెడ్ భూమి పూజ చేసింది. తాజాగా జేఎస్‌డబ్ల్యూ ప్రతిపాదనలకు ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలపటంతో పనులు వేగం పుంజుకోనున్నాయి. ఈ స్టీల్ ప్లాంట్ మొదటి దశ నిర్మాణం ద్వారా ప్రత్యక్షంగా 3,200 మందికి, పరోక్షంగా 25,000 మందికి ఉపాధి అవకాశాలు.లభిస్తాయని అధికారులు చెప్తున్నారు.

# చెత్త తీసుకెళ్లి.,..బహుమతులు తీసుకోండి




**గుంటూరు :** చెత్తే కదా అని వేస్టు కింద లెక్కగట్టకండి. చెత్త కాదు అది సంపద అంటోంది ఏపీ ప్రభుత్వం. అందుకే చెత్త సేకరణ చేస్తోంది. చెత్తతో సంపద తయారీ కేంద్రాలను కూడా నెలకొల్పుతోంది. ఇదే క్రమంలోనే గుంటూరు జిల్లా పొన్నూరు ను చెత్త రహిత పట్టణంగా మార్చేందుకు అధికారులు నడుం బిగించారు. పొన్నూరు మున్సిపాలిటీ ఐటీసీ సంస్థ మధ్య ఒప్పందం కుదిరింది. ఇక ఒప్పందంలో భాగంగా పొన్నూరు పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చెత్త సేకరణపై ఐటీసీ ప్రతినిధులు అవగాహన కల్పిస్తారు. అలాగే ఓ సంచి అందిస్తారు. స్కూలుకు వచ్చేటప్పుడు ఈ సంచీలో ఇంటి నుంచి పొడి చెత్తను తీసుకురావాల్సి ఉంటుంది. ఆ చెత్తను తూచి వారికి బహుమతులు అందిస్తారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా మార్చాలనే పట్టుదలతో ఏపీ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర అనే కార్యక్రమాన్ని ఇప్పటికే అమలు చేస్తున్నారు. అలాగే చెత్త వేస్తే నిత్యావసరాలు ఉచితంగా పంపిణీ చేసే స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని గుంటూరు గ్రామీణ మండలంలో ఇటీవల పైలెట్ ప్రాజెక్టు కింద ప్రారంభించారు. వీటితో పాటుగా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను కూడా నెలకొల్పుతున్నారు. తాజాగా గుంటూరు జిల్లా పొన్నూరును చెత్తరహిత పట్టణంగా మార్చే ప్రయత్నాలు మొదలయ్యాయి. పొన్నూరులో తడి, పొడి చెత్తలను సేకరించి డంపింగ్‌యార్డుకు తరలిస్తూ ఉంటారు. అయితే ఇక్కడి నుంచి వ్యర్థాల తొలగింపు లేకపోవటంతో డంపింగ్ యార్డులో చెత్త గుట్టలు గుట్టలుగా పెరిగిపోయింది. ఈ స్థాయిలో చెత్తను బయటకు తరలించాలంటే పొన్నూరు మున్సిపాలిటీకి ఆర్థికంగా ఇబ్బందిగా మారింది.ఈ నేపథ్యంలోనే పొన్నూరు మున్సిపాలిటీ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. చెత్తను తరలించేందుకు ఐటీసీ సంస్థతో పొన్నూరు మున్సిపాలిటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ప్రభుత్వ సూచనలతో పొన్నూరు మున్సిపాలిటీ, ఐటీసీ మధ్య ఒప్పందం కుదిరింది. ఈ నేపథ్యంలో చెత్త సేకరణకు కొత్త విధానాన్ని పొన్నూరు మున్సిపాలిటీలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నారు. ఇక్కడి నుంచి వచ్చే ఫలితాల ఆధారంగా మరికొన్ని చోట్ల ఇదే తరహా విధానాన్ని అమలు చేసే అవకాశాలు ఉన్నాయి.ఈ విధానంలో భాగంగా పొన్నూరులోని స్కూళ్ల విద్యార్థుల నుంచి చెత్త సేకరించి వారికి ప్రోత్సాహకాలు అందించనున్నారు. పొన్నూరు పరిధిలోని జిల్లా పరిషత్, మున్సిపాలిటీ, ప్రాథమిక పాఠశాలల్లో సుమారుగా 1500 మంది విద్యార్థులు చదువుకుంటున్నట్లు అంచనా. ఐటీసీ ప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు చెత్త సేకరణ, వాటి నుంచి సంపద ఎలా సృష్టించవచ్చో అవగాహన కల్పిస్తారు. అలాగే ప్రతి విద్యా?ర్థికి ఓ సంచీని అందజేయనున్నారు. రోజూ ఉదయం పాఠశాలకు వచ్చే సమయంలో విద్యార్థులు ఆ సంచీలో తమ ఇంటి నుంచి పొడి చెత్తను తీసుకుని రావాల్సి ఉంటంది. అలా తీసుకువచ్చిన పొడిచెత్తను తూకం వేసి.. ఆ బరువు ప్రకారం విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తారని పొన్నూరు మున్సిపాలిటీ అధికారులు తెలిపారు.లాగే మున్సిపాలిటీలోని ప్రతి ఇంటికి వెళ్లి మున్సిపాలిటీ అధికారులు, ఐటీసీ ప్రతినిధులు చెత్త సేకరణ, ఉపయోగాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు. అలాగే సేకరించిన తడిచెత్తను సేంద్రీయ ఎరువుగా మార్చే ప్రయత్నం చేస్తామని పొన్నూరు మున్సిపాలిటీ అధికారులు తెలిపారు.

## ఏపీ ఫ్రెండ్లీ ప్రభుత్వం.. పెట్టుబడులతో రండి

-మొదటిపేజీ తరువాయి

భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి కోరారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన అంశంలోనూ సింగపూర్ భాగస్వామ్యం అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు. లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగా ఉందని.. ప్రస్తుతం ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని సింగపూర్ మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలను అనుసరించటంలో సింగపూర్ ఏపీకి సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. మానవ వనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ, ట్రేడ్ రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యం అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మరోవైపు గత ప్రభుత్వం హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చర్చించారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా రికార్డులు సరి చేసేందుకే సింగపూర్ వచ్చానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సింగపూర్ పై ఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్ లో సింగపూర్ టౌన్ షిప్ నిర్మించామని చంద్రబాబు గుర్తు చేశారు. సింగపూర్ ను చూసే గతంలో హైదరాబాద్ లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. మరోవైపు ఏపీలో నవంబరు నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ను సీఎం ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ లో గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగంలో ఏపీతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ రంగంలో సింగపూర్- ఏపీ కలిసి పని చేస్తామని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీ, గృహనిర్మాణం లాంటి అంశాల్లో ప్రపంచ బ్యాంకుతో కలిసి పని చేస్తున్నామని సింగపూర్ మంత్రి ఏపీ సీఎంకు వివరించారు. గతంలో హైదరాబాద్ వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిశానని సింగపూర్ మంత్రి నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఏపీలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 3 ఎంపీటీసీ 2 జడ్పీటీసీ, 2 సర్పంచ్ స్థానాల ఎన్నికలకు ఇవాళ (జులై 28)నోటిఫికేషన్ జారీ అయింది. దీంతో రామకుప్పం, కారంపూడి, విడవలూరు ఎంపీటీసీ ఎన్నికలు జరుగుతాయి. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు కూడా ఎన్నికలు జరుగబోతున్నాయి. ఇక, ఇదే క్రమంలో కొండపూడి, కడియపులంక గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు కూడా జరుగుతాయి. ఇక, జూలై 30 నుండి ఆగష్టు 1 వరకూ నామినేషన్ల స్వీకరణకు అనుమతిస్తారు. ఆగస్టు 12న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరుగనుండగా, ఆగస్టు 14న ఏపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు వస్తాయి. ఆగస్టు 10న సర్పంచ్ ఎన్నికలు .. ఉండగా, అదే రోజున ఫలితాలు విడుదల చేస్తారు.

## వైఎస్ జగన్ నెల్లూరు పర్యటన..
## 10 మందికే అనుమతి!

**విజయవాడ:** వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై కూటమి ప్రభుత్వం మరోసారి కక్ష సాధింపు చర్యలకు దిగింది. వైఎస్ జగన్ ఏ పర్యటన చేపట్టినా జనం ప్రభంజనంలా తరలి రావడాన్ని చూసి ఓర్వలేక చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కారు.. అధికారాన్ని అడ్డం పెట్టుకొని జనాన్ని నియంత్రించాలని చూస్తోంది. ఇందులో భాగంగా ఈనెల 31వ తేదీన గురువారం వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనపై ఆంక్షలు విధించింది. కేవలం పది మందికి మాత్రమే అనుమతి అంటూ పోలీసులతో నోటీసులు ఇప్పించింది చంద్రబాబు సర్కారు. వైఎస్ జగన్ హెలీప్యాడ్ వద్ద కేవలం పది మంది మాత్రమే ఉండాలని నోటీసుల్లో పేర్కొంది. వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనలో భాగంగా జైల్లో ఉన్న వైఎస్సార్‌సీపీ నేత కాకాణితో వైఎస్ జగన్ ములాఖత్ కానున్నారు. ఇక్కడకు కూడా జనం రాకూడదని ఆంక్షలు విధించింది. అదే సమయంలో మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నేత ప్రసన్నకుమార్‌రెడ్డి నివాసానికి వైఎస్ జగన్ వెళ్లే క్రమంలో కూడా జనానికి అనుమతి లేదని పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. కేవలం కాన్వాయ్‌లకు మాత్రమే అనుమతి ఉందని, జనం పది మంది మించి రావడానికి వీల్లేదని నోటీసుల్లో స్పష్టం చేశారు. జగన్ వస్తున్నారంటే జనం తండోపతండాలుగా వచ్చే అవకాశం ఉండటంతో కూటమి సర్కారు భయభ్రాంతులకు గురౌవుతుంది., అందుకే ఆంక్షలతో వైఎస్ జగన్ జనాభిమానాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండిపడుతోంది.

**అప్పుడు హెలీప్యాడ్‌కు అనుమతి లేదంటూ..**

జులై 3న వైఎస్ జగన్ చేపట్టాల్సిన నెల్లూరు పర్యటనకు సైతం అ?డ్డంకులు సృష్టించింది కూటమి సర్కారు. హెలీప్యాడ్‌కు అనుమతి ఇవ్వకుండా కుట్రలకు తెరలేపింది. గత నెల 27న వైఎస్ జగన్ పర్యటన కోసం వైఎస్సార్‌సీపీ నేతలు దరఖాస్తు చేశారు. ఆ సమయంలో హెలిప్యాడ్‌కి అనుమతి ఇవ్వకుండా అడ్డంకులు కల్గించారు. ఇప్పుడు పది మంది మాత్రమే రావాలంటూ ఆంక్షల పర్వాన్ని తెరపైకి తెస్తూ మరోమారు నోటీసులు ఇవ్వడం వైఎస్ జగన్ పర్యటనను ఏదో రకంగా అడ్డుకోవాలని చూడటమేనని వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## 'కాలేజీలు ఖాళీ' అంటూ ప్రచారం..

-మొదటిపేజీ తరువాయి

తెచ్చిన సంస్కరణల కారణంగా 2025-26 విద్య సంవత్సరంలో దాదాపు 18 శాతం మేర అడ్మిషన్లు పెరిగాయి. %ఖణ×ూజు% డేటా ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఈ నెల 31వ తేదీ వరకు అడ్మిషన్లు కొనసాగుతాయి. ప్రకాశం జిల్లా కనిగిరి వంటి మారుమూల ప్రాంతాల్లోని కళాశాలల్లో సైతం అడ్మిషన్లు రెట్టింపు కావడం ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో పెరిగిన నమ్మకానికి నిదర్శనం. విద్యార్థులు, అధ్యాపకుల్లో మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసే తప్పుడు రాతలపై ప్రభుత్వం చట్ట పరంగా చర్యలు తీసుకుంటుంది. ఈ మేరకు వైసీపీ మీడియా, నేతలపై రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను లక్ష్యంగా చేసుకుని పెట్టుబడులు ఆకర్షించేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు పి. నారాయణ, నారా లోకేష్, టీజీ భరత్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. ఆ క్రమంలో ఈ ప్రతినిధి బృందం పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. జులై 31వ తేదీన ఈ పర్యటన ముగించుకుని సీఎం చంద్రబాబు బృందం స్వదేశానికి తిరిగి రానుంది. మరోవైపు గత అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి పట్టం కడుతూ ఆంధ్రప్రదేశ్ ఓటరు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. దీంతో చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం గత ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న పలు కుంభకోణాలను వెలికి తీసే ప్రయత్నాలను కూటమి ప్రభుత్వం చేపట్టంది. అలాంటి వేళ.. చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని వైసీపీకి చెందిన మీడియా అస్యత కథనాలకు తెర తీసిందనే వాదన వినిపిస్తోంది.

## మారనున్న ఓర్వకల్లు

**కర్నూలు :** కర్నూలు జిల్లాలోని ఓర్వకర్లు సమీపంలో ఉన్న నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్ టెస్ట్ రేంజ్‌లో లాంచ్‌డ్ ప్రెసిషన్ గైడెడ్ మిస్సైల్ క్క ఫ్లైట్ ట్రయల్స్‌ను డీఆర్‌డీఏ విజయవంతంగా నిర్వహించింది. భారత రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన మైలురాయిగా భావిస్తున్నారు. డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో ఈ విజయాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోషల్ మీడియా లో ప్రకటించారు. కర్నూలుజిల్లా ఓర్వకల్లు మండలం, పాలకొలను సమీపంలో నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్ ఉంది. ఔాంఖీ అనేది అత్యాధునిక రక్షణ సాంకేతికతలను పరీక్షించడానికి డీఆర్ డీఓ ఉపయోగించే కీలక సౌకర్యం, ఇది గతంలో హై-ఎనర్జీ లేజర్ ఆధారిత డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్స్ పరీక్షలకు కూడా ఉపయోగించబడింది. జఒఖఉఓ-ఎ3 ఫ్లైట్ ట్రయల్స్ విజయవంతంగా పూర్తయ్యాయి, ఇది భారత్ కు చెందిన డ్రోన్-లాంచ్‌డ్ ప్రెసిషన్ స్ట్రైక్ సామర్థ్యాలలో ఎంతో కీలకమైనది. సిరీస్‌లో మూడు తెలిసిన వేరియంట్‌లు ఉన్నాయి. డీఆర్ డీఓ టెర్మినల్ బాలిస్టిక్స్ రిసెర్చ్ లాబొరేటరీ ద్వారా అభివృద్ధి చేసిన ప్రొడక్షన్ వేరియంట్ బహుళ వార్‌హెడ్ కాన్ఫిగరేషన్‌లతో ఉంటుంది. ఎక్స్‌టెండెడ్ రేంజ్ వేరియంట్, ఇమేజింగ్ ఇన్‌ఫ్రారెడ్ సీకర్ , డ్యూయల్-థ్రస్ట్ ప్రొపల్షన్ సిస్టమ్‌లతో మెరుగైన ఫీచర్లను కలిగి ఉంది. ఈ వేరియంట్ ను 2025లో ప్రదర్శించారు. ఈ మిస్సైల్ సిస్టమ్ తేలికైనది, ఖచ్చితమైనది, వివిధ ఏరియల్ ప్లాట్‌ఫామ్‌లతో అనుకూలంగా ఉంటుంది, ఇది ఆధునిక యుద్ధాలలో వ్యూహాత్మక సౌలభ్యాన్ని అందిస్తుంది. అదానీ గ్రూప్ , భారత్ డైనమిక్స్ లిమిటెడ్

# ధర్మస్థల హత్యోదంత ఘటనల దర్యాప్తును వేగవంతం చేయాలి.

ప్రచురణార్థం
నిందితులను అరెస్టు చేసి కటినంగా శిక్షించాలి..
ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య డిమాండ్







**(ప్రజా జ్యోతి రిపోర్టర్) జూలై 28 కర్నూలులో** గత వారం రోజులుగా వెలుగు లోకి వస్తున్న కర్ణాటక రాష్ట్రం లోనీ మంజునాథ దేవాలయం ధర్మస్థలంలో వందలాది మంది యువతులు మరియు మహిళలపై దారుణమైన అత్యాచారం మరియు హత్యోదంతం ఘటనలు భయానకం తో పాటు తీవ్రమైన ఆవేధనను, ఆందోళనను కల్గిస్తున్నాయినీ, ఈ హత్యోదంత ఘటనలపై సమగ్ర దర్యాప్తు ను జరిపి దోషులను కటినంగా శిక్షించాలని ఆంధ్ర పదేశ్ మహిళా సమాఖ్య డిమాండ్ చేస్తూ కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు రాష్ట్ర సమితి పిలుపు మేరకు ధర్నా నిర్వహించారు ఈ ధర్నా కార్యక్రమానికి మహిళా సమాఖ్య నగర అధ్యక్షురాలు నాగేంద్రమ్మ అధ్యక్షత జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపి మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గిడ్డమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు రేణుక,నగర కార్యదర్శి వి భారతి లు మాట్లాడుతూ ఈ హత్యోదంత పరంపర మనసును కలిచి వేస్తుందని, ఆశ్రమాల పేరుతో, ఆలయాల పేరుతో,ఆధ్యాత్మిక చింతన పేరుతో, భక్తి పేరుతో మహిళలను వంచిస్తూ,సమాజంలో పెద్ద మనుషులుగా మతగురువులుగా, చెలామణి అవుతూ మహిళల మాన ప్రాణాలను హరించివేస్తున్నారని, తమకున్న అధికార బలం అండబలం, డబ్బు పలుకుబడితో చేసిన నేరాలు బయట పడకుండా నిర్దోషులుగా చెలామణి అవుతున్నారనడానికి ప్రత్యక్ష సాక్ష్యం ధర్మస్థల ఉదంతాలే అన్నారు..1998 నుండి 2014 వరకు దాదాపు 500 పైగా అమ్మాయిలు శవాలు పూడ్చిపెట్టారంటే ఆరాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీసు అధికారులు చూపిన నిర్లక్ష్యం కనిపిస్తుందని,ధర్మస్థల యాజమాన్యం నేరాల సాక్ష్యాధారాలను కూడా లేకుండా చేశారని,ప్రభుత్వం ను కూడ తమ కనుసన్నలలో ఉండేలా చేసుకున్నారనే అభిప్రాయం కలుగుతోందన్నారు.. ఈ కేసు మొదట జూన్ 22న, దాదాపు ఒక నెల క్రితం వెలుగులోకి వచ్చిందినీ,ప్రభుత్వం ఆలస్యంగా ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది మరియు జూలై 14న మాత్రమే అని,అదికూడా విజిల్ బ్లోవర్ అయిన మాజీ పారిశుద్ధ్య కార్మికుడు బయటకు వచ్చి తను చేసిన పాపాలను చెప్పుకోవాలి అనే భావంతో తనతో బలవంతంగా ఖననం చేయించిన మృతదేహాలను బయటకు తీయమని కోరాడు. జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు పారిశుద్ధ్య కార్మికుడి ఒప్పుకోలు స్టేట్మెంట్ లో లైంగిక దాడులు, హత్యలు, ఖననాలు మరియు దహన సంస్కారాల యొక్క భయంకరమైన వివరాల వెల్లడి సభ్యసమాజం భయం తో నివ్వెర పోయేలా వుంది అన్నారు.. 1998 నుండి 2014 వరకు వందలాది మందిపై అత్యాచారాలు, హత్యలు, దహనం లేదా ఖననం చేయబడుతున్నాయని, ఇప్పటివరకు అది వెలుగులోకి రాకపోవడం దిగ్భ్రాంతికరం. 2014 తరువాత ఇంకెన్ని జరిగాయో ,తలుచుకుంటే భయంగా ఉందన్నారు. .కొంతమంది తల్లిదండ్రులు ఫిర్యాదులు చేసినప్పటికీ ధర్మస్థల పోలీసులు పూర్తిగా ఉదాసీనంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. గతంలో సౌజన్య, అనన్యాబట్ మిస్సింగ్ విషయం లో పోలీస్ సమగ్ర దర్యాప్తు చేసి నిజానిజాలు బయటకు తీసి దోషులకు శిక్ష లు పడే విధంగా చేసివుంటే వుంటే కొన్ని అనర్థాలు అగేవి అన్నారు.. ముఖ్యంగా ధర్మస్థల పోలీస్ స్టేషన్లో నమోదైన తప్పిపోయిన వారందరి స్థితి నివేదికను తయారు చేయాలినీ, ఇది ధర్మస్థల ఆలయ ట్రస్ట్ యొక్క ప్రభావం మరియు శక్తిని మరియు రాజకీయ శక్తికి వారి సామీప్యాన్ని స్పష్టంగా వెల్లడిస్తుందనీ కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు న్యాయం చేయడం మరియు నిందితులు ఎంత శక్తివంతులైనా శిక్ష నుండి బయటపడకుండా చేయాలనే రాజ్యాంగ విధిని తప్పకుండా నెరవేర్చాలనీ ,ట్రస్ట్ ల పేరుతో ఆశ్రమాల పేరుతో నడుస్తున్న సంస్థల కార్యకలాపాలపై పోలీస్ అధికారులు నిఘా ఉంచాలని డిమాండ్ చేశారు. భేటీ బచావో, బీటీ పడావో అనే బీజేపీ నినాదం అమ్మాయిలని అనుభవించండి,చంపండి పూడ్చి పెట్టండి. అనుకునే విదంగా ఉందని హిందువునని గర్వించు..హిందువుగా జీవించు అంటూ ప్రచారం చేసే బీజేపీ హిందూత్వ ముసుగులో మహిళల మాన ప్రాణాలను దోచుకోవడమే ప్రధానంగా పెట్టుకున్నట్లు ఈ ఘటన లో అర్థమవుతుందని బిజేపీ నాయకులే మంజునాథ్ దేవాలయం ట్రస్టీలు గా ఉన్నారని వారి కనుసన్నల్లోనే ఈ అరాచకాలన్నీ జరిగాయని తెలుస్తున్నది.ఇదే కాదు గతం లో ఆంధ్రప్రదేశ్ లో పుట్టపర్తి,విశాఖపట్నం ,మహారాష్ట్ర,కర్ణాటక, పలు రాష్ట్రాల్లో బాబాల పేరుతో,స్వామీజీ ల పేరుతో, బ్రహ్మ కుమారి ల పేరుతో ఆధ్యాత్మిక గురువులు పేరుతో అమ్మాయిల ను వంచించి వెలుగులోకి వచ్చిన కేసులు కోకొల్లలు..వీటి మీద ప్రభుత్వాలు నిఘా ఉంచక పోవడం వల్ల ఇటువంటి అరాచకాలకు అంతులేకుండా ఉందన్నారు.. ధర్మస్థల ఉదంతం పై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించి ,దోషులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు,ఈ ఉదంతాన్ని బయట పెట్టిన పారిశుధ్య కార్మికుడు విజిల్ బ్లోయర్ కు అతని కుటుంబానికి రక్షణ కల్పించాలి,నిందితులు సాక్ష్యాలను నాశనం చేయకుండా ఉండేలా మృత దేహాలను వెంటనే వెలికి తీసేందుకు ఆదేశాలు ఇవ్వాలి, పిర్యాదు దారులకు మరియు పరిశుధ్య కార్మికుడు విజిల్ బ్లోయర్ తరుపు న్యాయవాదులకు రక్షణ భద్రత కల్పించాలి, రాజకీయ జోక్య లేకుండా %ంట్% తన దర్యాప్తు సమగ్రంగా నిర్వర్తించడానికి అనుమతించాలని వారు డిమాండ్ చేశారు ఈ ధర్నా కార్యక్రమంలో నగర నగర నాయకులు పావని, విజయ, సుధా, కోటమ్మ, వెంకటేశ్వరమ్మ, సులోచనమ్మ, చంద్రకళ, ఆశా బేగం, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు

# కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయాలి సిపిఐ డిమాండ్.








**(ప్రజా జ్యోతి రిపోర్టర్) జూలై 28 వెల్దుర్తి మండలంలోని** కౌలు రైతుల రక్షణ సంక్షేమ కోసం సమగ్రమైన కౌలు చట్టాన్ని తక్షణమే తీసుకురావాలని గ్రామసభలలోని నేరుగా కౌలు రైతులకు గుర్తించి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ఒకవేళ ఏమైనా అభ్యంతరాలు వస్తే వ్యవసాయ ఉద్యాయన రెవెన్యూ అధికారులు సంయుక్తంగా పంట పొలాలను పరిశీలించి చుట్టుపక్కల రైతులను కూడా విచారించి గుర్తింపు కార్డులు ఇవ్వాలి దేవాదాయ ధర్మాదాయ మరియు వక్ఫ్ భూములు వివిధ ట్రస్ట్ భూములను సాగు చేసుకుంటున్న వారికి అగ్రిమెంట్ ప్రకారం గుర్తింపు కార్డు జారీ చేయాలి. ఈ సందర్భంగా వెల్దుర్తి మండల కార్యదర్శి టీ కృష్ణ మాట్లాడుతూ విధులకు హాజరుకాని వెల్దుర్తి సచివాలయము 2 ఉద్యోగస్తులు ఉదయం 10:30 అయినా కూడా విధులకు హాజరు కాకపోవడం ప్రజలకు అందుబాటులో లేకపోవడం ఎంతవరకు సమంజసం తక్షణమే టైం పాటించలేని సచివాలయం ఉద్యోగస్తులను విధుల నుంచి తొలగించి సమయం పాలన పాటించే అధికారులను నియమించాలని వారు అన్నారు. అదేవిధంగా సచివాలయం 2 ఆంధ్రప్రదేశ్ కౌలు సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా వినతి పత్రం ఇవ్వడానికి వెళితే అక్కడ ఏ ఒక్క అధికారి కూడా లేరు సచివాలయాల 1 లో పంచాయతీ సెక్రటరీ లక్ష్మీకాంత్ సార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది సచివాలయం 1 గ్రామ సెక్రెటరీ లక్ష్మి కాంత్ సార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ వెల్దుర్తి మండల కార్యవర్గ సభ్యులు చిన్నమాదులు,శివ,పట్టణ కార్యదర్శి గిరి,చిన్న వ్యాపారస్తుల సంఘం అనీలు, ఏఐఎస్ఎఫ్ నాయకులు చరణ్ తది తరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ బాలికల వసతి గృహాన్ని సందర్శించిన వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం



**గుంతకల్లు జులై 29 (ప్రజా జ్యోతి):**వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మరియు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలో ఉన్నటువంటి "ఎస్సీ మరియు ఎస్టీ "బాలికల వసతి గృహాన్ని సందర్శించి అక్కడ ఉన్నటువంటి వారికి ప్రభుత్వం నుంచి వస్తున్నటు వంటి కాస్మోటిక్ చార్జీలు వస్తున్నాయా లేదా మెనూ ప్రకారం భోజనం పెడుతున్నా రా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది. వైయస్సార్ విద్యార్థి విభాగం "రాష్ట్ర ప్రధాన కార్యదర్శి" "వంశి యాదవ్" గుంతకల్ నియోజకవర్గం అధ్యక్షులు నక్క నారప్ప మాట్లాడుతూ ముఖ్యంగా ఈ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుంచి సాంఘిక సంక్షేమ హాస్టల్లో పరిస్థితి అధ్వాన్నంగా తయార యింది.వారం రోజుల క్రితం "దేవరకొండ ఎస్టి గురుకుల బాలికల హాస్టల్"లో ఉదయం టిఫిన్ తిని 15 మంది బాలికల కు అస్వస్థ గురి కావడం. అదేవిధంగా పాణ్యం మండ లం సంబంధించి రెండు రోజుల క్రితమే గురుకుల బాలుర "వసతిగృహంలో 25 మందికి" అస్వస్థతకు గురై హాస్పిటల్ పాలు కావడం మనం చూశాం. ఈ సంఘటనకు కారణమై నటువంటి హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని పై అధికారులను డిమాండ్ కూడా చేయడం జరిగింది.ఇలాంటి సంఘటనలు ఎన్ని జరిగినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో పరిస్థితి పట్టించుకున్న పాపాన కూడా పోలేదు.ఇలాంటి సంఘటనలో ముమ్మందు జరగకూడదని "వైయస్సార్ విద్యార్థి విభాగం" ఆధ్వర్యంలో ఈనెల 28,29,30,31వ తేదీల లో "హాస్టల్ బాట" అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ఒకటే తెలియజే స్తున్నాం ఏవైతే సంక్షేమ హాస్ట ల్లు సంక్షోభంలో కూరుకుపోయి నాయో వాటన్నిటిని వెంటనే అభివృద్ధి చేయాలి సొంత భవనాలు లేనటువంటి సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు వెంటనే ఏర్పాటు చేయాలి హాస్టల్లో ఉన్నటు వంటి మౌలిక సదుపాయా లను మెరుగుపరచాలి అని వైయస్సార్ విద్యార్థి విభాగం గా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండలం విద్యార్థి విభాగ అధ్యక్షులు అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు గణేష్,మధు, నాయకులు పవన్,జయ, తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండ్ సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తలారి మస్తానప్ప



**గుంతకల్లు జులై 28 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాలతో గుంతకల్లు ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి సూచన మేరకు గుత్తి సబ్ డివిజనల్ సహకార అధికారి వి.ఏ. శ్రీనివాసులు మరియు గుంతకల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో డి. కుల్లయ్య పీరా, స్టాఫ్ అసిస్టెంట్ కే. అంజిరెడ్డి, కే.మధుబాబు అధికారుల ఆధ్వర్యంలో తలారి మస్తానప్ప సింగిల్ విండ్ సొసైటీ చైర్మన్ గా సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో తలారి శివశంకర్,తలారి కుటుంబ సభ్యులు బూత్ కన్వీనర్ వాసు,రిషి,బ్యాంక్ అధికారులు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## పోలవరం గ్రామ సభలో పాల్గొన్న...


ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 26** పోలవరం మండలం పోలవరం పంచాయతీ పోలవరం లో అధికారులతో కలిసి గ్రామ సభలో పాల్గొని ప్రజల నుండి వచ్చిన వినతుల సమస్యలను స్వీకరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం. శ్రీనివాసులు, వారి వెంట పంచాయతి సెక్రెటరీ తాతి. విజయకుమారి, ఉప సర్పంచ్ కొరసిక. శ్రీనివాస్, మంగిన. కొండ, జనసేన సీనియర్ నాయకులు కొణతాల. ప్రసాద్,ఒకటవ వార్డ్ నెంబర్ పట్నాల. నారాయణరావు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్ల అభివృద్దిపై ప్రత్యేక దృష్టి సారించండి..


పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జులై 26** పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ని శనివారం ఏలూరు జిల్లా రోడ్లు మరియు భవనాల శాఖా అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో శాఖా ఎస్.ఈ కె. విజయరత్నం, ఈ.ఈ వై.వి. కృష్ణబాబూజీ, డి.ఈ సి.హెచ్. హరికృష్ణ పాల్గొన్నారు. అధికారులు ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛం అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని ఏడుమండలాల్లో రోడ్ల పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. ప్రత్యేకించి గ్రామాలను కలిపే ప్రధాన రహదారులపై మరమ్మత్తులు, పునర్నిర్మాణ పనుల గురించి చర్చ జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా తక్షణ చర్యలు చేపట్టాలి. అనుసంధాన రహదారుల అభివృద్ధికి వేగం పెంచాలి, అని అధికారులకు సూచించారు. ప్రజా అవసరాల దృష్ట్యా అవసరమైన ప్రణాళికలు రూపొందించి, సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

## పోలవరం మరియు తాళ్లపూడి మండలాల మత్స్యకార (ఫిషర్మెన్) లకు గోదావరిలో చేపల వేట నిషేధం...

పోలవరం ఎస్సై ఎస్. ఎస్. ఎస్. పవన్ కుమార్



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 28** ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పోలవరం పోలీస్ స్టేషన్ పరిధిలో గోదావరి నదిలో నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో, మరియు ప్రాజెక్టు ప్రాంతం సున్నితమైన భద్రతా పరిధిగా ఉండటంతో, మత్స్యకారులు, దుంగలు తేల్చే వ్యక్తులు లేదా ఇతరులు గోదావరిలోకి ప్రవేశించడం, చేపల వేట చేయడం, తేలుతూ వస్తున్న కలపను సేకరించడం వంటి పనులు చేయడం పూర్తిగా నిషిద్ధం. ఈ నిషేధం జనసురక్షణ, ప్రాణాపాయం నివారణ, మరియు ప్రాజెక్టు భద్రత దృష్ట్యా విధించబడింది. ఈ నిషేధాన్ని ఉల్లంఘించిన వారు, భద్రతా నిబంధనలు ఉల్లంఘించినట్టు పరిగణించబడతారు. వారి మీద చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయి, పోలీస్ శాఖ మరియు ప్రాజెక్టు నిర్వాహకులు తగిన నిబంధనల ప్రకారం కఠిన చర్యలు చేపడతారు. ఇటువంటి నదిలోకి ప్రవేశాలు చేయకుండా, మీ ప్రాణాలు మరియు ఇతరుల ప్రాణాలను హానిలోకి నెట్టు కోకండి. మీరు పోలీసులకు సహకరించగలరని ఆశిస్తున్నాము. భద్రత మీ చేతుల్లో ఉంది సహకరించండి. అవసరమైతే లేదా అనుమానాస్పదంగా ఏదైనా గమనించినచో, వెంటనే పోలీస్ స్టేషన్ను సంప్రదించండి. ఇప్పుడి నుండి ఈ నోటీసు అమల్లోకి వస్తుంది. గమనిక: ఈ నోటీసును గ్రామాలలో, మత్స్యకార సంఘాల వద్ద మరియు దినపత్రికల ద్వారా ప్రచారం చేయబడుతుంది.

# అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** ఈ వారం అన్న క్యాంటీన్ దాతలు పిల్ల అర్జున సార ది(చంటిబాబు) బత్తుల శ్రీనివాస సారంగదరుడు(ఎస్ బాబు)ఆర్థిక సాయంతో స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కుగోకవరం మండలం వెదురుపాక గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు పిల్లా అర్జున్ సారది (చంటిబాబు), గోకవరం మండల ఐటీడీపీ చాంపియన్ బత్తుల శ్రీనివాస సారంగదరుడు(ఎస్ బాబు)ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ కు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. అనంతరం పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా పిల్లా చంటిబాబు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో ప్రతిపక్షంలో ఉండి గత నాలుగు సంవత్సరాలుగా దాతల సహకారంతో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ఈరోజు నేను ఎస్ బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్తకొండ బాబు, పిల్ల చంటిబాబు, ఎస్ బాబు, సొసైటీ డైరెక్టర్ నండ్ల చిరంజీవి,బోదిరెడ్ల సుబ్బారావు, వేములకొండ జోగారావు, గొంతిన రాజు, దేగల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవ వేడుకలు






**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జె కొత్తూరు గ్రామంలో హ్యాపీ చిల్డ్రన్స్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నకీరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులతో మొక్కలను నాటించారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా తమ పాఠశాల విద్యార్థులతో మొక్కలను నాటించడం జరిగిందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి మండల విద్యాశాఖ అధికారి తల్లి పేరున ఒక మొక్క నాటాలనే పిలుపుమేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి బాలలే రేపటి పౌరులు అన్న విధంగా ప్రతి ఒక్క విద్యార్థితో మొక్కలు నాటించి విద్యార్థుల్ని బాధ్యత తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా నేటి సమాజంలో పచ్చదనం లేక ప్రజానీకం తీర ఇబ్బందులు పడుతున్నారని ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి పచ్చదనాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా విద్యార్థునులు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా పరిశ్రమలు ఎక్కువ అవ్వడం వల్ల కాలుష్యంతో చెట్లు మొక్కలు ఎదగడం లేదని వీటివల్ల ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని దీన్ని నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఏదో ఒక రకమైన మొక్కలు నాటి వాటిని పెంచి వృక్షం అయ్యాక పలువురికి నీడనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# మోసం చేయడం చంద్రబాబు నైజం...




**పధ్నాలుగు నెలలు అయినా హామీలను అమలు చేయరా?**
**ఏడాది కాలంలోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత..**
**రామాపురం మండలం గోపగుడిపల్లె గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ- చంద్రబాబూస్ రీకాలింగ్ మ్యానిఫెస్టో కార్యక్రమంపై సమావేశం- గ్రామంలో పర్యటించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డిలు**

**రామాపురం జూలై 28 (ప్రజా జ్యోతి)** మోసం చేయడం చంద్రబాబు నైజమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం రామాపురం మండలం గోపగుడిపల్లె గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ.చంద్రబాబూస్ రీకాలింగ్ మ్యానిఫెస్టో కార్యక్రమంపై నిర్వహించిన రచ్చబండ సమావేశంలో వైఎస్ఆర్ సిపి హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ గడికోట జనార్ధన్ రెడ్డి, జెడ్ పి టి సి మాసన వెంకట రమణ, సర్పంచ్ ముంగర సరోజమ్మ సుబ్బయ్య , రేఖం నారాయణ, వైఎస్ఆర్ సిపి మండల,గ్రామనాయకులు కార్యకర్తల తో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.సమావేశ అనంతరం గ్రామంలో పర్యటించారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంపై ప్రజల మొబైల్ ఫోన్ లలో క్యూ ఆర్ కోడ్ ను డౌన్ లోడ్ చేయించి ,స్కాన్ చేపించి కూటమి ప్రభుత్వ మోసాలను వివరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గత వైఎస్ఆర్ సిపి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని,అదే విధంగా ఎన్నికలకు ముందు చంద్రబాబు ,కూటమి నేతలు సూపర్ సిక్స్ తో పాటువు143 హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి పధ్నాలుగు నెలలు అవుతున్నా హామీలను అమలు చేయకపోవడాన్ని వివరించారు. ప్రజా సంక్షేమం ఒక్క జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్య పడుతుందన్నారు. గత ముఖ్యమంత్రి ఎన్నికల మ్యానిఫెస్టో ను ఒక పవిత్ర గ్రంధంలా భావించి హామీలన్నింటినీ అమలు చేయగా, నేడు చంద్రబాబు ఎన్నికల మ్యానిఫెస్టో అమలుపై దృష్టి సారించడంలేదన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు త్రికరణ శుద్ధితో సంతకాలు చేసిన బాండ్లను ప్రజలకు ఇచ్చారని, అధికారంలోకి వచ్చి పధ్నాలుగు నెలలు దాటుతున్నా బాండ్లలో పేర్కొన్న ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయలేదన్నారు. గోపగుడిపల్లె గ్రామానికి తమ హయాంలో పూర్తి స్థాయిలో సిసి రోడ్లు, బోర్లు తదితర అభివృద్ధి పనులను చేసియున్నామని ఆయన గుర్తు చేశారు.

**హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ**

అంబేద్కర్ ను చూస్తే రాజ్యాంగం,అబ్దుల్ కలాం ను చూస్తే రాకెట్లు,ఉప గ్రహాలు స్మరణ కు వచ్చినట్లు చంద్రబాబును చూస్తే దగా,నయవంచన, మోసం గుర్తుకు వస్తాయన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు.

**ప్రజలపై మోసం కూటమి ప్రభుత్వ హామీలన్నీ గాలి కబుర్లే**

**నూతన పెన్షన్ రాలేదని వృద్ధులు, ఉద్యోగం కానీ.. నిరుద్యోగ భృతి రూ 3 వేలు ఇవ్వలేదని నిరుద్యోగులు, 50 ఏళ్లకే పెన్షన్ అని చెప్పి మోసగించారంటూ బడుగు, బలహీన వర్గాలు, రెండవ ఏడాది ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నా రైతు భరోసా అందివ్వలేదని రైతన్నల గోడు... శ్రీకాంత్ రెడ్డి , రమేష్ రెడ్డి ల ఎదుట ఆవేదన వ్యక్తం చేసిన గోపగుడిపల్లె గ్రామ ప్రజలు**

బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా రామాపురం మండలం గోపగుడిపల్లె గ్రామానికి వెళ్లిన శ్రీకాంత్ రెడ్డి,రమేష్ రెడ్డి లకు తో గ్రామ మహిళలు,రైతులు, నిరుద్యోగులు వారి గోడును వెళ్లబోసుకున్నారు. కొత్త పక్కా గృహాలు,కొత్త పెన్షన్లు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు కల్పిస్తామని లేదా నిరుద్యోగ భృతి క్రింద నెలకు రూ 3 వేలు అందిస్తామని చెప్పిన కూటమి నేతలు ఆ హామీని మరిచారని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తంచేశారు.రెండవ ఏడాది ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నా రైతు భరోసా అందివ్వలేదని, ఏ పంటలకూ గిట్టుబాటు ధరలు లేక ఎన్నో కష్టాలను ఎదుర్కొంటున్నామంటూ రైతన్నలు నేతల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వంలో విద్యార్థులకు నాణ్యమైన బ్యాగులు, మధ్యాహ్న భోజనం అందేదని, కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన స్కూల్ బ్యాగులు నెలలోపే చిరిగిపోయాయని విద్యార్థుల తల్లిదండ్రులు వివరించారు. గత జగన్ ప్రభుత్వం ఇంటికే వచ్చి అన్ని సంక్షేమ పథకాలను అందించేదని, చంద్రబాబు మోసపు మాటలు నమ్మి నమ్మి మోసపోయామంటూ ఆ ప్రాంత ప్రజలు శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డి ల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.

**శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డి లకు అపూర్వ ఆదరణ**

గోపగుడిపల్లె గ్రామానికి విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డి లకు స్థానిక వైఎస్ఆర్ సిపి నాయకులు,కార్యకర్తలు, ప్రజలు ఆత్మీయ స్వాగతాలు పలికారు. గోపగుడిపల్లెలో పర్యటించిన శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డిలను ఇంటింటా ప్రజలు ఆత్మీయంగా స్వాగతించారు. ప్రజలతో వారు మమేకమై, ప్రజల కష్ట నష్టాలను తెలుసుకున్నారు.

**కసిరెడ్డిగారిపల్లె, గువ్వల చెరువు గ్రామాల వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులతో మమేకమైన శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డి లు.**

కసిరెడ్డిగారిపల్లె, గువ్వల చెరువు గ్రామాల వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు తో శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డిలు మమేక మయ్యారు. బాబు షూరిటీ- మోసం గ్యారెంటీ- చంద్రబాబూస్ రీకాలింగ్ మ్యానిఫెస్టో కార్యక్రమాన్ని గ్రామాల్లో విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాజా, మాజీ సర్పంచ్ బసయ్య, ఉప సర్పంచ్ బాబు, వైఎస్ఆర్ సిపి నాయకులు రఘు వెంకట రెడ్డి మౌలా, జిలాన్, ఆర్ ఎంపీ రమణ, ఆయూబ్,సూరం వెంకట సుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, సగినాల శివ శంకర్,సిరాజ్, మల్లయ్య ,నాగబసయ్య, బలరాం, బాబు, ప్రసాద్, శ్రీను రామాంజులు సత్యనారాయణ, సూరపుఅచ్చిరాజు, చెంద్రాయుడు,శ్రీరాములు ,లవకుమార్, చెంచయ్య, తిరుమలయ్య, రాఘవ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**లక్కిరెడ్డిపల్లి, 28( ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లె టౌన్ నందు బూత్ నెంబర్ 15 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మంగా చేపట్టిన వంటి సుపరిపాలన తొలి అడుగు లోని కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజవర్గం టిడిపి యువ నాయకులు సయ్యద్ ముక్తార్, అహ్మద్ రిజ్వాన్,ఇంటింటికి తిరిగి తల్లికి వందనం పింఛన్లు. గ్యాస్ సిలిండర్లు వారికి అందుతున్నాయా లేదా తెలుసుకోవడం జరిగినది తెలుగుదేశం ప్రభుత్వంలో అన్ని మాకు సకాలంలో అందుతున్నాయి అని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

## పీలేరు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శిగా టీఎల్ వెంకటేష్ ఏకగ్రీవ ఎన్నిక



**అన్నమయ్య జిల్లా జూలై 28 (ప్రజా జ్యోతి)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శిగా టీఎల్ వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు సోమవారం పీలేరు సిపిఐ కార్యాలయంలో ప్రతినిధుల సమావేశం జరిగింది సమావేశంలో సిపిఐ పీలేరు నియోజకవర్గ నూతన కమిటీని సిపిఐ జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది పీలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా టిఎల్ వెంకటేష్ ను రెండవసారి ఎన్నుకోవడం జరిగింది ఆయనతోపాటు సహాయ కార్యదర్శిలుగా నరసింహులు ,పివి రమణ కార్యవర్గ సభ్యులుగా 11 మందిని ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా టి ఎల్ వెంకటేష్ మాట్లాడుతూ నియోజకవర్గ కార్యదర్శిగా రెండవసారి నన్ను ఎన్నుకున్న జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి విప్లవ అభినందనలు తెలియజేస్తూ నియోజకవర్గంలో పేద ప్రజల సమస్యల పైన నిరంతర పోరాటాలు సాగిస్తానని ఆయన అన్నారు అదేవిధంగా పట్టణంలో నూతన బస్టాండ్ కొరకు, అంతర్గత మురుగునీటి ,కాలువలు, రైల్వే అండర్ బ్రిడ్జి , ఫ్లై ఓవర్ రోడ్డు పనులు సత్వరమే పూర్తి చేయాలని, పీలేరులో ఇండస్ట్రియల్ పార్కులో నూతన పరిశ్రమ లు ఏర్పాటు చేయాలని ఇల్లు లేని నిరుపేదలకు మూడు సెంట్ల భూమి కోసం పోరాటం చేస్తానని అన్నారు అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని పోరాటం చేస్తామన్నారు

## రాజకీయాలకు దూరంగా కిరణ్ కుమార్ రెడ్డి




**అన్నమయ్య జిల్లా జూలై 28 (ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి రాజకీయ భవిష్యత్తుపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. 2014లో రాష్ట్ర విభజనకు నిరసనగా తన పదవికి రాజీనామా చేశారు. అనంతరం సొంత పార్టీ పెట్టుకున్నారు. 2014 ఎన్నికల్లో ఆయన పార్టీ సక్సెస్ కాకపోవడంతో దాదాపు ఐదేళ్లు రాజకీయ విరామం తీసుకున్నారు. 2018 చివర్లో కాంగ్రెస్‌లో చేరినా ఫలితం కనిపించలేదు. గత ఎన్నికలకు ముందు బీజేపీలో చేరి రాజంపేట నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాతి నుంచి రాజకీయాలకు దూరంగా ఉన్నారు.

## ఈనెల 29న రాయచోటిలో ప్రజలకు అందుబాటులో రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి



**రాయచోటి జూలై 28 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఈ నెల 29న మంగళవారం ఉదయం 9:00 గం.ల నుండి సాయంత్రం 6:00 గం.ల వరకు ప్రజలకు మంత్రివర్యులు వారి క్యాంపు కార్యాలయం నందు అందుబాటులో ఉంటారని ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని మంత్రి గారి కార్యాలయం వారు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు

## ఘనంగా సింగిల్ విండో అధ్యక్షులు శివ శంకర్ యాదవ్ గారి ప్రమాణ స్వీకారం హాజరైన యువనేత గుమ్మనూరు ఈశ్వర్ గారు



**ఈరోజు 28-07-2025** తేదిన తొండపాడు బొలికొండ రంగనాథ స్వామి దేవాలయం నందు సింగల్ విండో అధ్యక్షుడు గా గొందిపల్లి గ్రామానికి చెందిన నంద్యాల శివశంకర్ యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవకార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం కి ముఖ్య అతిది గా గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ గుమ్మనూరు జయరాం గారి తనయుడు లిగుత్తి మరియు పామిడి ఇంచార్జ్ యువనేత శ్రీ గుమ్మనూరు ఈశ్వర్ గారు హాజరవడం జరిగింది ఈసందర్బంగా గుమ్మనూరు ఈశ్వర్ గారికి తొండపాడు గ్రామం లో శివ శంకర్ యాదవ్ గారు గుమ్మనూరు ఈశ్వర్ గారికి ఘన స్వాగతం పలికారు అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ గారు బొలికొండ రంగనాద స్వామి వారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన ప్రమాణస్వీకార కార్యక్రమం లో పాల్గొన్నారు... ఈ కార్యక్రమం లో గుత్తి మండలం మరియు గుత్తి పట్టణం కూటమి నాయకులు మరియు కార్యకర్తలు మరియు క్లస్టర్ ఇన్చార్జిలు యూనిట్ ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జులు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అనుబంధ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# ఎస్పీ బాలసుబ్రమణ్యం జాతీయ అవార్డు ప్రధానోత్సవం







**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** ముఖ్య అతిధిగా పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్ కళాకారులకు ఎస్పీ బాలసుబ్రమణ్యం జాతీయ అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమం జగ్గంపేట సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ నందు వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పులి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించి నారు ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుండి కళాకారులు సింగర్స్ అందరి కి ఎస్పీ బాలసుబ్రమణ్యం గారి నేషనల్ అవార్డు ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం అని ఇక్కడికి వచ్చి కళలు ప్రదర్శించడం చాలా ఆనందదయాకం కళలు అంతరించిపోకుండా వాటిని నిరంతరం ఇలా కాపాడుకోవాలని అన్నారు 100 మంది కళాకారులకు ఎస్పీ బాలసుబ్రమణ్యం జాతీయ అవార్డును తుమ్మలపల్లి రమేష్ చేతుల మీదుగా ప్రధానం చేసినారు ఈ అవార్డు మహోత్సవంలో సీనియర్ ఎస్జీవో బోడపాటి కాంత మాట్లాడుతూ ఎస్పీ బాలసుబ్రమణ్యం అవార్డు అందుకోవడం ప్రతి ఒక్కరికి గర్వకారణం అని అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకురాలు చల్లా రాజ్యలక్ష్మి క్యాండిల్ యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు జుత్తుక నాగేశ్వరరావు మాదారపు వీరబాబు కురుమల్ల నాగేశ్వరరావు కాయల మణికంత మ్యూజిక్ మాస్టర్ ముసలి విజయభాస్కర్ సింగర్ సుజాత, రత్న, సరిపల్లి రమణ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు

# పెట్టుబడుల కోసమే సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సింగపూర్ పర్యటన

**రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయి శరవేగంగా అభివృద్ధి చెందుతోంది**

**ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడుతున్నాయనే దురుద్దేశంతో పెట్టుబడులు రాకుండా చేసేందుకు జగన్ రెడ్డి కుట్రలు పన్ను తున్నారు.**

**రాష్ట్రానికి వస్తున్న కంపెనీ ల పైన కూడా వైసీపీ నేతలు బురద జల్లుతున్నారు.**

**రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**రాయచోటి జూలై 28 (ప్రజా జ్యోతి)** ఐదేళ్లు రాష్ట్రాన్ని దోచుకొని పారిశ్రామికీకరణ అనే పదమే రాష్ట్రంలో వినపడకుండా చేసి ప్రజల జీవనోపాధిని వైసీపీ నేతలు దెబ్బతీశారు. పేదల భూములుదోచుకోవడానికే మీరు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తీసుకొస్తే మేము అంతర్జాతీయ కంపెనీల తీసుకొచ్చి యువతకు ఉపాధి అందిస్తున్నాం. పారిశ్రామికవేత్తల విశ్వాసం, నమ్మకం కల్పించి రాష్ట్రానికి సీబిఎన్ గారు పరిశ్రమలు తెస్తుంటే వైసీపీ భవిష్యత్ చీకటి మయం అవుతుందనే భయంతో తాడేపల్లి ప్యాలెస్ నేతలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయి, శరవేగంగా అభివృద్ధి చెందుతోంది, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయనే దురుద్దేశంతో పెట్టుబడులు రాకుండా చేసేందుకు జగన్ రెడ్డి కుట్రలు పన్నుతున్నాడు. ఆర్థికంగా దివాళా తీసిన రాష్ట్రాన్ని కాపాడేందుకు పరిశ్రమలను ఆకర్షించడానికి ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, పారిశ్రామిక, ఎంఎస్ఎంఈ, ఎలక్ట్రానిక్స్ వంటి పాలసీలను తీసుకువచ్చి భూమి, విద్యుత్ వంటి రాయితీలను ప్రభుత్వం కల్పిస్తుంది. దాంతో ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, రెన్యూ, మిట్టల్, ఎన్ఎస్ఆర్ వంటి ఎన్నో కంపెనీలు రాష్ట్రంలో రూ.9.50 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. నాడు మీరు తెచ్చిన పరిశ్రమలు ఏంటయ్యా అంటే బొబ్బట్లు, అప్పడాలు మొదలగు చిరుబండరాల పరిశ్రమలు తెచ్చామని నిస్సిగ్గుగా చెప్పుకున్నారుఅంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఫార్చ్యూన్ 500 కంపెనీలు, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, హెచ్సీఎల్, ఐబిఎం, ఫిన్ టెక్, హెచ్ఎస్బీసి, టైటాన్స్, లులూ గ్రూప్, బిఆర్ షెట్టి గ్రూప్, ఎపీపీ పేపర్ పరిశ్రమ, 17 కియా అనుబంధ సంస్థలు, అశోక్ లేల్యాండ్, అమర్ రాజా బ్యాటరీస్ మొదలగు కంపెనీలను తరిమేశారు. పెట్టుబడులు ఎంతోచ్చాయి అంటే "ఇప్పుడే పెట్ట గుడ్డు పెట్టింది. పొదగడానికి సమయం పడుతుంది" అంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా కాలయాపన చేసి వైసీపీ నేతలు నేడు అభివృద్ధిని అడ్డుకునే పనిలో ఉన్నారు. రాష్ట్రానికి వస్తున్న కంపెనీ లపైన కూడా వైసీపీ నేతలు బురద జల్లుతున్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థల మినహా మరే ఇతర సంస్థలకు మేము ఎకరా రూ.99 పైసలకే ఇవ్వలేదు. కంపెనీలకు భూకేటాయింపు లపై వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉర్సా డేటా సెంటర్కు ఎకరా రూ.55 లక్షలు, ఐటీ ఆఫీస్కు ఎకరా రూ.కోటి చొప్పున భూ కేటాయించాం. 201419 మధ్య కూడా అమెరికా, సింగపూర్, దక్షిణ కొరియా, యూకే, దావోస్, జపాన్ వంటి దేశాల్లో పర్యటించి రూ.65,327 కోట్ల విదేశీ పెట్టుబడులను తీసుకువచ్చి 14.7 శాతం వాటాతో ఎఫ్ఐల్లో దేశంలోనే రెండో స్థానంగా ఏపీని చంద్రబాబు గారు నిలిపారు. ఐదేళ్ల జగన్ రెడ్డి అసమర్థ పాలన వలన ఎఫ్ఐల్లో దేశంలో ముందుండాల్సిన రాష్ట్రం రూ.6,808.20 కోట్లతో అట్టడుగుకు చేరింది. కోర్టు పర్మిషన్ తీసుకొని మరీ సతి సమేతంగా ప్రత్యేక విమానంలో దావోస్ పర్యటనకు



పెట్టుబడుల కోసం అని చెప్పి ప్రజా ధనంతో జగన్ రెడ్డి ఫ్యామిలీ టూర్ వేశాడు. దావోస్, జర్మనీ, అమెరికా వంటి దేశాల్లో పర్యటనలు చేసి ఒక్క కంపెనీ, పెట్టుబడులు తీసుకురాకుండా అవి కేవలం ఫొటో షూట్లు, మీడియా ప్రచారాలకు మాత్రమే పరిమితం చేశారు. పెట్టుబడుల కోసమే సీఎం సింగపూర్ పర్యటన పెట్టుబడుల ఆకర్షణ, అంతర్జాతీయ స్థాయిలో ఏపీ ప్రతిష్టతను పెంచడమే ప్రధాన అజెండా. ఫిన్టెక్, డిజిటల్ టెక్నాలజీ, ఇన్నోవేషన్ రంగాల్లో ప్రపంచంలో ముందున్న కంపెనీలను రాష్ట్రానికి తీసుకురావాడమే లక్ష్యం. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అనువైన వాతావరణాన్ని, వనరులను గురించి పారిశ్రామికవేత్తలకు వివరించేందుకు. ఒకసారి దావోస్లో ని వరల్డ్ ఎకనామిక్ ఫొరంకు హాజరై అనేక దిగ్గజ కంపెనీలతో ప్రత్యేక సమావేశామయ్యారు. ఆర్సెలార్ మిట్టల్, హెచ్ఎంఈఎల్, రెన్యూ పవర్, గూగుల్ క్లౌడ్, పెట్రోనస్, సిస్కో వంటి కంపెనీలు సీఎం దావోస్ పర్యటన ఫలితాలే. జగన్ రెడ్డిలా విదేశాలకు వెళ్ళేది పబ్లిసిటీ కోసమో.. వ్యాపారాలను చక్కదిద్దుకోవడంకోసమో కాదు.. పెట్టుబడులు తీసుకొచ్చి రాష్ట్ర ప్రగతిని ప్రపంచానికి మరోసారి చాటి చెప్పడం కోసమే చంద్రబాబు సింగపూర్ పర్యటన ఉద్దేశం.

# జవహర్ నవోదయ విద్యాలయ ఇంటర్మీడియట్ విద్యార్థిని, పారా అథ్లెట్ హెచ్. శివాని క్రీడాకారిణికి కృత్రిమ కుడి చెయ్యి అమరిక ఏర్పాటు


**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**రాయచోటి జూలై 28 (ప్రజా జ్యోతి)** జన్మతః కుడి చేయి లేకుండా జన్మించిన జవహర్ నవోదయ విద్యాలయ సమితి, మదనపల్లి ఇంటర్మీడియట్ విద్యార్థిని కుమారి హెచ్. శివాని, పారా అథ్లెటిక్ క్రీడాకారిణికి కృత్రిమ కుడి చెయ్యి అమర్చినట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితెలిపారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అభినందనీయమైన మానవీయమైన చర్యకు శ్రీకారం చుట్టారు. జన్మతః కుడి చేయి లేకుండా జన్మించిన జవహర్ నవోదయ విద్యాలయ సమితి, మదనపల్లి ఇంటర్మీడియట్ విద్యార్థిని కుమారి హెచ్. శివాని పారా అథ్లెటిక్ క్రీడాకారిణికి కృత్రిమ కుడి చెయ్యి అమరిక ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. ఈమె దివ్యాంగుల కేటగిరీ పోటీలలో షాట్పుట్ మరియు జావెలిన్ త్రోలలో జాతీయ స్థాయి పారా అథ్లెట్ గా, థాయిలాండ్, బెంగళూరు, గుజరాత్ వంటి దేశీయ-అంతర్జాతీయ వేదికలపై పోటీపడి మూడు బంగారు పతకాలు సాధించి గర్వించదగిన క్రీడాకారిణి హెచ్. శివాని అన్నారు. ప్రతి ప్రతిభావంతుడికి అవసరమైన వనరులు అందించడం మన బాధ్యతని కలెక్టర్ తెలిపారు. శివాని చదువులో, క్రీడలలో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. గతంలో కుమారి హెచ్. శివాని "కృత్రిమ చేయి" ఏర్పాటు కొరకు జిల్లా కలెక్టర్ గారిని అభ్యర్థించగా, కలెక్టర్ గారు వెంటనే స్పందించి రూ.21,000 మంజూరు చేయగా, డిస్ట్రిక్ట్ డిసెబిలిటి రిహాబిలిటేషన్ సెంటర్ (డీడీఆర్సీ), కడప మరియు దాని అమలు సంస్థ దర్శిని హ్యాండిక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా రూ.39,000 తో అదనపు సహకారం అందించారన్నారు. కృత్రిమ చేయి అందించే ప్రక్రియను విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సమర్థవంతంగా పూర్తి చేసిందని కలెక్టర్ తెలిపారు. కుమారి శివాని మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారి దాతృత్వంతో చేసిన ఈ సహాయం వల్ల నా చదువు, క్రీడా జీవితాన్ని సమన్వయం చేసుకొని మరింత మెరుగ్గా రాణించడానికి వీలవుతుందని తెలియచేస్తూ, అడిగిన వెంటనే స్పందించి మరిచిపోలేని సహాయం అందించిన జిల్లా కలెక్టర్ గారికి, అధికారులకు, సంస్థలకు తన మనస్పూర్వకమైన కృతజ్ఞతలు తెలియచేశారు.

# గండేపల్లి మండలంలో పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** గండేపల్లి మండలం బొర్రంపాలెం గ్రామానికి చెందిన నామాల రఘు ఇటీవలే మరణించడంతో వారి కుటుంబాన్ని మల్లేపల్లి గ్రామంలో చింతపల్లి పెద్ద వీరబ్బాయి, భోగాది కృష్ణ, దు ళ్ళు రామారావు లు ఇటీవలే మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆయన వెంట రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి బాబ్జి, పల్లపు సుబ్బారావు, కాటేపల్లి భద్ర రావు, చింతపల్లి భద్రరావు, తెలగరెడ్డి భద్రరావు, తణుకు దుర్గయ్య, దార్లంక శ్రీను, ఇంటి సత్యనారాయణ, తలారి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులే సమాజ నిర్మాణానికి మూల స్తంభాలు



**రాయచోటి జూలై 28 (ప్రజా జ్యోతి)** ఉపాధ్యాయులే సమాజ నిర్మాణానికి మూల స్తంభాలు అని డైట్ ప్రిన్సిపల్ అజయ్ కుమార్ బాబు అన్నారు. రాయచోటిలోని అర్చన కళాశాలలో ఈనెల 28 నుండి 31 వరకు పాఠశాల నాయకత్వ లక్షణాలపై నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ తరగతుల ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ బోధకుడిగా ఎదిగితేనే విద్యార్థులు విజేతలుగా మారతారన్నారు.

## ఆర్య వైశ్య యువ కిరణాలు ఆధ్వర్యంలో ఘనంగా సీడ్ బాల్స్ పంపిణీ...



**జూలై 28 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుచానూరు లోని ఆర్యవైశ్య నిత్యాన్నదాన సేవా సమాజం వారు ఆర్య వైశ్య యువ కిరణాల వారు సంయుక్తంగా సమాజ సేవా దృక్పథంతో సమాజానికి తమ వంతు సహాయంగా సీడ్ బాల్స్ ని తయారు చేయించారు ఇందులో ఐదు రకాల విత్తనాలు (వేప, అడవి బాదం, కానుగ, కుంకుడుకాయ, గచ్చ కాయలు) ఇవి పర్యావరణ హితంగా ఉండి మహా వృక్షాలుగా మారగలవు. ఈ సీడ్ బాల్స్ ను ఆర్య వైశ్య యువ కిరణాల వారు రామాపురం మరియు పరిసర ప్రాంతాలలోని అడవి ప్రాంతంలో వేశారు. వాతావరణం అనుకూలంగా ఉండడం త్వరగా విత్తనాలు భూమిలోకి వెళ్లి వృక్షాలుగా పరివర్తన చెందే అవకాశంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాని ఆర్య వైశ్య యన్ ఏ ఎస్ కార్యవర్గం జెండా ఊపి ప్రారంభించగా ఆర్య వైశ్య యువ కిరణాల అధ్యక్షుడు కళ్యాణ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సాయిరాం, కోశాధికారి అనుదీప్, మహిళా కిరణాల అధ్యక్షురాలు రమ్యాదేవి, మహేష్, ధనరాజ్, సాయి, జయ, రేవంత్, నందు, అశ్విత్, చక్రి, ఫణి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## 5 వ సచివాలయంలో పి4 అవగాహనా సదస్సు

**పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ప్రమీలమ్మ**



**గుంతకల్లు జులై 28 (ప్రజా జ్యోతి):**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 కార్యక్రమం గూర్చి అవగాహన సదస్సు సోమవారం 5వ సచివాలయంలో వార్డు వీఆర్ఓ చంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 5వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎన్. ప్రమీలమ్మ ముఖ్య అతిథులు గా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన పి4 కార్యక్రమం ప్రజలు,ప్రభుత్వం దాతలు కలసి రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 20 శాతం మంది ప్రజలకు ఆర్థికంగా ఎదిగేందుకు విద్య,ఉపాధి అవకాశాలు అందించేందుకు ధనవంతులైన వారు వ్యక్తిగ తంగా కానీ వారి సంస్థల ద్వారా గాని సహకారం అందించి రాబోవు 2047వ సంవత్సరం లోపల పేదరికం రాష్ట్రంలో పూర్తిగా నిర్మూలించే బృహత్తర కార్యక్రమాన్ని చంద్రబాబు నాయుడు చేపట్టారని,దానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, సచివాలయం సిబ్బంది మీ వార్డు పరిధిలోని పేదలను గుర్తించి,సరైన లబ్దిదారుల జాబితాను తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డ్ టీడీపీ ఇన్చార్జి ఎన్.రవికుమార్, టిడిపి నాయకులు సి. శ్రీనివాసులు,జింకల.ప్రసాద్, సి.నారాయణ, జింకల. వేణుగోపాల్, ఎం .మస్తానమ్మ, ఆర్ పి. జింకల.సరస్వతి, లారెన్స్ విజయ్,మరియు సచివాలయం ఎడ్యుకేషన్ సెక్రెటరీ రాజగోపాల్ రెడ్డి, వెల్ఫేర్ నరేంద్ర,ఎనిమినేట్ శ్రీనివాసు లు,ఏఎన్ఎం కామాక్షి మహిళా పోలీస్ సునీత పాల్గొన్నారు.

## కాగువాడలో పేకాట రాయుళ్లు అరెస్ట్...



**పాతపట్నం జూలై 28 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం మండలం కాగువాడ లో గల మురళి ఫంక్షన్ హాల్ లో పాతపట్నం గ్రామానికి చెందిన ఎనిమిది మంది పేకాట ఆడుతుండగా పాతపట్నం సిఐ వి రామారావు తన సిబ్బందితో01బీ 00గంట సమయంలో పేకాట రాయుళ్లను పట్టుకుని వారి వద్ద నుండి1,12,030/- రూపాయలు,6 మోటార్ సైకిలు, 8 సెల్ ఫోన్లు సీజ్ చేసి కేసు నమోదు చేయడమైనదని సి.ఐ వి.రామారావు మీడియాకు తెలియజేశారు.

## మహారాజా మార్కెట్ లో ట్రాఫిక్ సమస్యతో ప్రజల ఇక్కట్లు

- ఎక్కడిక్కడే దుకాణాల ముందు వాహనాలు నిలుపుదల
- ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించిన ఎస్. ఐ
- ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే ఉపేక్షించేది లేదు
- స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మహారాజా మార్కెట్ ఆవరణంలో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మార్కెట్ లోపల ,దుకాణాల ముందు ఎక్కడిక్కడే వాహనాలను నిలిపివేయడం తో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ మార్కెట్ ఆవరణంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. దుకాణదారులు కూడా తమ దుకాణాల ముందు బస్తాలను ఉంచడం గమనించిన ఆయన దుకాణదారులకు ఎటువంటి బస్తాలను అయినా ఉంచరాదని దీనివల్ల ట్రాఫిక్ కు ఇబ్బందులు ఏర్పడతాయని హెచ్చరిస్తూ బస్తాలను దుకాణాల్లో తానే స్వయంగా పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్కెట్ ఆవరణంలో ఉన్న దుకాణాల వద్ద ద్విచక్రవాహనాలు , ఆటో లు నిలిపివేయడం తో రోడ్డు ఇరుక్కుగా మారి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. దీంతో వాహనదారులు రోడ్డు పై వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మార్కెట్ కు వచ్చే ఆటోలు ,వ్యాన్ లు ,ద్వి చక్ర వాహనాలను షాపు ల ముందు ఉంచరాదని సూచించారు. ట్రాఫిక్ స్తంభించిపోయే చర్యలు చేపడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలన్నారు.

# మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం.

**జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు.**





**రాయచోటి జులై 28 ( ప్రజా జ్యోతి)** జిల్లా నలుమూలల నుండి సోమవారం నాడు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్., గారి ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది.ప్రజల నుండి జిల్లా ఎస్పీ గారు నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులు చెబుతున్న ప్రతి ఒక్క సమస్యను వివరాలతో సహా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులకు పంపించి త్వరగా పరిష్కరించమని ఆదేశించారు. బాధితులు చెబుతున్న మాటలలో వాస్తవికతను దృష్టి లో పెట్టుకుని సమస్యలను పరిష్కరించడంలో వేగం పెంచాలని అధికారులను ఆదేశించిన ఎస్పీ గారు.బాధితులు మన వద్దకు వచ్చి ఫిర్యాదు చేస్తే ఆ సమస్యను మనం పరిష్కరిస్తే వాళ్ళకు కలిగే అనందం చెప్పలేనిదన్నారు.ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జవాబుదారీతనం కలిగి ఉండాలన్నారు. ప్రత్యేకించి వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని పోలీసు అధికారులను అదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల సమస్యలను సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చున్నారు. ఆ ఫిర్యాదులను మీకోసం - ప్రజా సమస్య పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్., గారు తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కార మార్గం చూపవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. దివ్యాంగుడి వద్దకు ఎస్పీ గారు రైల్వే కోడూరు మండలం, సి. కమ్మపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు బాలు కోటేశ్వరరావు (బాలు రాజేశ్వరమ్మ) నడవలేని పరిస్థితిలో తన తల్లి సమస్యను చెప్పుకునేందుకు జిల్లా ఎస్పీ గారి కార్యాలయానికి వచ్చారు. విషయం తెలుసుకున్న ఎస్పీ గారు అతని వద్దకు వెళ్లి సమస్య విన్నారు. అతని ఇచ్చిన ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ గారు చట్ట పరిధిలో అతని సమస్యను పరిష్కరించాలని రాజంపేట ఏఎస్పీ గారిని ఆదేశించారు.

# మున్సిపల్ కమిషనర్ కు సిపిఎం నగర కమిటీ అభినందనలు.

**జూలై 28 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** సుందరయ్య నగర్, ఏ ఎస్ ఆర్ కాలనీ, సప్తగిరి నగర్, మధురానగర్, స్మశానం దగ్గర ఉన్న సమస్యలను సిపిఎం ఆధ్వర్యంలో పర్యటన చేసి గ్రీవెన్స్ లో మున్సిపల్ కమిషనర్ కు సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సుందరయ్య నగర్ రైల్వే కాలనీ ప్రధానమైన రోడ్డులో రోడ్డును తవ్వేసి వదిలిపెట్టడంతో అక్కడ ఎటువంటి భద్రత ఏర్పాట్లు చేయకపోవడంతో ఒక వ్యక్తి అందులో ప్రమాదవశాత్తు పడి మరణించడం జరిగింది. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వెంటనే సంఘటన జరిగిన స్థలం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడంతో కమిషనర్ స్వయంగా పర్యటన చేసి ఆ సమస్యను పరిష్కరించడం జరిగింది. అదేవిధంగా ఏ ఎస్ ఆర్ కాలనీలో తెలుగు గంగా నీటిలో డ్రైనేజీ నీరు కలిసి స్థానిక ప్రజా తీవ్రంగా ఇబ్బంది పడుతుంటే ఆ రోడ్డును తొమిది వదిలి పెట్టేశారు నాలుగు నెలలుగా ఆ సమస్య పరిష్కారం కాకపోవడంతో ఆ సమస్యపై కూడా ఆందోళన చేపట్టడంతో కమిషనర్ రెండు సార్లు పర్యటన చేసి ఆ సమస్యను పరిష్కరించి అక్కడ కూడా రోడ్డు వేయడం జరిగింది. అదేవిధంగా సప్తగిరి నగర్ ప్రధానమైన మార్గంలో పైపులైను రిపేరు చేయడం గుంతలు పడిన రోడ్లను రిపేరు చేయడం డ్రైనేజీ సమస్యను పరిష్కరించడం వీధిలైట్లను పాడైపోయిన వాటిని మరమ్మత్తులు చేయడం 34, 44, 43 వార్డులలో స్థానిక సిపిఎం చేసిన ఆందోళనకు ఎప్పటికప్పుడు స్పందించి ప్రజా సమస్యలను పరిష్కరించడంలో తనదైన శైలిని ప్రదర్శిస్తున్న కమిషనర్ కు సిపిఎం నగర్ కమిటీ అభినందనలు తెలపడం జరిగింది. సమస్యలపై ఏవిధంగా అధికారులను నిలదీస్తాము ఆ సమస్య పరిష్కారమైన తరువాత కూడా అదే విధంగా అభినందనలు తెలపడం మా



బాధ్యత అని కమిషనర్ కు బుక్కు ఇచ్చి అభినందనలు తెలపడం జరిగింది. కమిషనర్ను అభినందించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి సుబ్రహ్మణ్యం, సిపిఎం నగర కార్యదర్శి కే వేణుగోపాల్, శాఖ కార్యదర్శి ఎం నరేంద్ర, నగర్ కమిటీ సభ్యులు ఎం జయంతి, టి రామకృష్ణ, లోకేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు పనితీరును సమూలంగా మార్చే అత్యాధునిక వ్యవస్థ

**పౌరులకు మెరుగైన సేవలను అందించండి**

**పోలీసు సిబ్బందికి, ఫౌండేషన్ కోర్సును ప్రారంభించిన జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు.**



**రాయచోటి జులై 28 (ప్రజా జ్యోతి)** జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని ఐటీ కోర్ టీం కార్యాలయంలో పోలీసు సిబ్బందికి నాలుగు రోజుల (క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ అండ్ సిస్టమ్స్) ఫౌండేషన్ కోర్సును జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా శిక్షణకు వచ్చిన పోలీసు సిబ్బందిని ఉద్దేశించి జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. ఈరోజు మనం (క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ అండ్ సిస్టమ్స్) ఫౌండేషన్ కోర్సును ప్రారంభించుకుంటున్నాము. ఇది మన జిల్లా పోలీసు విభాగంలో ఒక ముఖ్యమైన ముందడుగు. అనేది కేవలం ఒక సాఫ్ట్వేర్ లేదా టెక్నాలజీ మాత్రమే కాదు. ఇది మన పోలీసు పనితీరును సమూలంగా మార్చే ఒక అత్యాధునిక వ్యవస్థ. దీని ద్వారా మనం నేరాల దర్యాప్తును, నేరగాళ్ల గుర్తింపును, మరియు సమాచార మార్పిడిని మరింత వేగంగా, సమర్థవంతంగా చేయగలుగుతాం. ఈ కోర్సు మీకు వ్యవస్థ గురించి సమగ్రమైన జ్ఞానాన్ని అందిస్తుంది. దీనిలోని ప్రతి మాడ్యూల్ను ఎలా ఉపయోగించాలి, డేటాను ఎలా నమోదు చేయాలి, మరియు సమాచారాన్ని ఎలా విశ్లేషించాలి వంటి విషయాలను నేర్చుకుంటారు. నేటి డిజిటల్ యుగంలో, సాంకేతిక నైపుణ్యాలు చాలా అవసరం. ఈ శిక్షణ మీకు కంప్యూటర్ నైపుణ్యాలను మెరుగుపరచడమే కాకుండా, ఆధునిక పోలీసు వ్యవస్థకు అనుగుణంగా మిమ్మల్ని తీర్చిదిద్దుతుంది. %జజుచీూ% ద్వారా, మనం ఫిర్యాదుల నమోదు నుండి దర్యాప్తు పూర్తయ్యే వరకు ప్రతి దశను ఆన్లైన్లో ట్రాక్ చేయగలం. ఇది మన పనిలో పారదర్శకతను పెంచుతుంది మరియు పౌరులకు మెరుగైన సేవలను అందించడానికి సహాయపడుతుంది.ఈ వ్యవస్థ దేశవ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లను అనుసంధానిస్తుంది. దీని ద్వారా మనం ఇతర జిల్లాల్లో లేదా రాష్ట్రాల్లో జరిగిన నేరాలకు సంబంధించిన సమాచారాన్ని తక్షణమే పొందవచ్చు, ఇది నేరగాళ్లను పట్టుకోవడానికి మరియు నేరాలను నియంత్రించడానికి చాలా ఉపయోగపడుతుంది.మీరు ఈ శిక్షణను సీరియస్గా తీసుకోవాలని కోరుతున్నాను. ఇది మీ వ్యక్తిగత మరియు వృత్తిపరమైన ఎదుగుదలకు దోహదపడుతుంది. నేర్చుకోవాలనే తపనతో, అంకితభావంతో ఈ కోర్సును పూర్తి చేయండి. మన పోలీసు విభాగాన్ని మరింత ఆధునికంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దడానికి మీ అందరి సహకారం చాలా ముఖ్యం అని సిబ్బందికి సూచించారు. మొబైల్ మేనేజ్మెంట్ అప్లికేషన్స్. పోలీస్ స్టేషన్ లకు సంబంధించిన సమాచారం ఎఫ్ఐఆర్ కాపీలు మొదలగు విషయాలు ఎవరికి పడితే వారికి చేరవేసేలాగా దుర్వినియోగం అవుతుందనే ఉద్దేశంతో, టెక్నికల్ ఐజీ శ్రీ. సిహెచ్, శ్రీకాంత్ ఐపీఎస్,. గారు, వాటిని పరిశీలించి. రాష్ట్ర డీజీపీ శ్రీ. హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్,. గారి ఆదేశాల మేరకు, రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం నుండి, ఆల్ ఇన్ వన్ కంపాక్ట్ డెస్క్ టాప్స్ 136, ప్రింటర్లు 39, వెబ్ కామ్స్ 34, జిల్లాకు కేటాయించారు. ప్రతి పోలీస్ స్టేషన్ కు నాలుగు చొప్పున మంజూరు చేయడం జరిగింది. గురించి జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ (ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ పోలీసింగ్ సొల్యూషన్స్) అనేది మన రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ మరియు ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించడానికి ఉద్దేశించిన ఒక సమగ్ర సాంకేతిక వేదిక. ఈ వ్యవస్థ యొక్క పూర్తి ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవడం మనందరి బాధ్యత. యొక్క ప్రాముఖ్యతను మరియు ప్రతి ఒక్కరూ దానిని సమర్థవంతంగా ఉపయోగించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ద్వారా, వివిధ పోలీస్ స్టేషన్లు మరియు విభాగాలు తక్షణమే సమాచారాన్ని పంచుకోవచ్చు. ఇది నేరస్థులను పట్టుకోవడానికి, తప్పిపోయిన వారిని గుర్తించడానికి మరియు శాంతిభద్రతలను పర్యవేక్షించడానికి ఎంతో సహాయపడుతుంది.కేసులను నమోదు చేయడం నుండి విచారణ మరియు పరిష్కారం వరకు, ప్రతి దశలోనూ డేటాను నిక్షిప్తం చేస్తుంది. ఇది కేసుల పురోగతిని పర్యవేక్షించడానికి, తప్పులను గుర్తించడానికి మరియు నేరాలను వేగంగా పరిష్కరించడానికి వీలు కల్పిస్తుంది. ఫిర్యాదులను స్వీకరించడం, దర్యాప్తు పురోగతిని తెలియజేయడం, మరియు వివిధ ధ్రువీకరణ పత్రాలను జారీ చేయడం వంటి సేవలను సులభతరం చేస్తుంది. ఇది ప్రజలకు పారదర్శకమైన మరియు వేగవంతమైన సేవలను అందిస్తుంది.ఉన్నతాధికారులు కేసుల స్థితిని, సిబ్బంది పనితీరును సులభంగా పర్యవేక్షించవచ్చు. ఇది పోలీసు వ్యవస్థలో జవాబుదారీతనాన్ని పెంచుతుంది మరియు పనితీరును మెరుగుపరుస్తుంది.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, మనం నేరాలను మరింత తెలివిగా ఎదుర్కోవచ్చు. డిజిటల్ డేటా విశ్లేషణ, జియో-ట్యాగింగ్, మరియు ఇతర ఫీచర్లు నేర నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయి. యొక్క విజయం ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది భాగస్వామ్యంపై ఆధారపడి ఉంటుంది. ప్రతి సంఘటన, ఫిర్యాదు, దర్యాప్తు పురోగతి వివరాలను సకాలంలో మరియు కచ్చితంగా లో నమోదు చేయండి. తప్పుడు లేదా అసంపూర్తి సమాచారం మొత్తం వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. లో ఉన్న అన్ని ఫీచర్లను అర్థం చేసుకొని, వాటిని మీ రోజువారీ విధుల్లో పూర్తిగా ఉపయోగించండి. శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని. వాడకంలో మీకు ఏమైనా సందేహాలు లేదా సమస్యలు ఎదురైతే, వెంటనే మీ ఉన్నతాధికారులను లేదా సాంకేతిక బృందాన్ని సంప్రదించాలని, కేవలం ఒక సాఫ్ట్వేర్ కాదు, ఇది ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవ చేయాలనే మన నిబద్ధతకు నిదర్శనం. ఈ వ్యవస్థను మనం ఎంత బాగా ఉపయోగిస్తే, ప్రజలకు అంత మంచి సేవలను అందించగలమని ఎస్పీ గారు సిబ్బందికి అవగాహన కల్పించారు.

## లిమానవతా స్వచ్ఛంద సేవా సంస్థ -

**కోనేటి.లక్ష్మీదేవికి ఆర్థిక సహాయం**



**లక్కిరెడ్డిపల్లి జులై 28 ( ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి గ్రామ నివాసి అయిన కోనేటి లక్ష్మీదేవి మర్రి చెట్టు దగ్గర జరిగిన యాక్సిడెంట్ లో ఒక కాలు కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో మానవతా సంస్థ డైరెక్టర్ రమణారావు గారిని సంప్రదించగా ఆర్థిక సహాయం చేస్తానని తెలియజేసినారు. ఈ విషయంపై నిన్న జరిగిన నెలవారి సమావేశంలో ప్రస్తావించగా సభ్యులందరూ ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించారు. ఆర్థిక సహాయం కింద కోనేటి లక్ష్మీదేవికి అధ్యక్షుడు షఫీ నాయక్ మరియు మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి గారి చేతుల మీదుగా ఈ రోజు రూ.5000/- అందజేసినారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎస్ బాల సుబ్రహ్మణ్యం,,మానవతా కేంద్ర కమిటీ సభ్యులు వై.ప్రసాద్ యాదవ్, కన్వీనర్ అరె శివయ్య, జిల్లా సభ్యులు ఇ వి కృష్ణ చైతన్య రెడ్డి, రక్తదాత పకీరయ్య, డైరెక్టర్ శ్రీరాములు, మాజీ గంగమ్మ టెంపుల్ చైర్మన్ నరసింహారెడ్డి, ఈసీ ఎడ్యుకేషన్ బి.శ్రీనివాసులు, కోశాధికారి రవిశంకర్, సభ్యులు రమణయ్య, సాయి చరణ్, శ్రీరాములు, పాల్గొన్నారు


## హిరమండలం లో త్రాగు నీటి సమస్యను త్వరగా పరిష్కరించండి,

**బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు..**



**హిరమండలం జూలై 28 ప్రజా జ్యోతి న్యూస్.** హిరమండలం మండల కేంద్రంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు పర్యటనలో భాగంగా స్థానిక సమస్యలపై పంచాయితీ కార్యనిర్వాహణాధికారి, ఆర్డబ్ల్యూఎస్ అధికారి కి హిరమండలంలో నీటి సమస్యపై పంచాయతీ వారు తీసుకుంటున్న చర్యలపై అడిగి తెలుసుకున్నారు.హిరమండలంలో గత 10 ఏళ్లుగా తాగునీటి సమస్య ఉంది వీలైనంత త్వరగా ఈ సమస్యను పరిష్కరించ వలససింధిగ చెప్పారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రేళ్ల ఢిల్లేశ్వరరావు బీజేపీ జిల్లా కార్యదర్శి పనుకు సూర్యనారాయణ, బీజేపీ నాయకులు పరిసళ్ల తిరుపతిరావు, మేల్కోటి రామ్ శర్మ ,కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి**



జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం కిర్లంపూడి గ్రామానికి చెందిన ఎల్లపు వీర రాఘవమ్మ ఇటీవలే స్వర్గస్తులైనారని తెలిసి ఈరోజు కిర్లంపూడిలో వారి స్వగృహంలో జరిగిన వారి దశదిన కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. విమర్శించిన వారిలో గంధం ప్రభాకర్, నాగబోయిన శ్రీను, చిక్కాల కల్కి భగవాన్, రాజు,కాయల మణికంఠ, పాలెం బాబి ఇతరులు పాల్గొన్నారు

## పైడిమెట్ట ఎత్తిపోతల పథకం లో దగ్ధమైన ట్రాన్స్ఫార్మర్ ను పరిశీలించిన ఎమ్మెల్యే ముప్పిడి





**తాళ్లపూడి,జులై 28, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం పైడిమెట్ట ఎత్తిపోతల పథకం వద్ద ట్రాన్స్ఫార్మర్ ఆదివారం రాత్రి దగ్ధంఅయ్యింది .ఈసందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కూటమి నాయకుల తో కలిసి ట్రాన్స్ఫా ర్మ్ ను సోమవారం పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కొవ్వూరు నియోజకవర్గం లో ఐదు ఎత్తిపోతల పథకాలు ఉన్నా యని పైడిమెట్ట ఎత్తి పోతల పథకం ద్వారా దాదాపు 2006 నుంచి రైతులకు నీరు అంది స్తుందని అన్నారు. ట్రాన్స్ఫార్మ ర్లు ఎక్కువ కాలంగా పనిచేయ డం కారణంగా ఒక్కొక్కసారి ఇలా అనుకోని పరిస్థితుల్లో దగ్ధమవుతున్నట్లు తెలిపారు.గతంలోకుమారదేవం మరి యు పైడిమెట్ట ఎత్తిపోతల పథకంలో ట్రాన్స్ఫార్మర్లు దగ్ధమైన విషయాన్ని గుర్తు చేశారు. పాత ట్రాన్స్ఫార్మర్లు మరమ్మతులు చేస్తే కొంత కాలమేపనిచేస్తున్నాయని కొత్తవి ఏర్పాటు చేస్తే ఎక్కువ కాలం రైతులకు నీరు అందించే దిశగా పంపుహౌస్ నిర్వాహ కులు ముందుకు వెళతారని అన్నారు.గతంలోముఖ్యమంత్రి నారా చంద్రబాబు పంపింగ్ స్కీములకు అవసరమైన మోటార్లు, స్టార్టర్లు తదితర పరికరాలను స్కీములకు అందించాలని ఒక సందర్భంలో తెలపడం జరిగిందన్నారు కలెక్టర్, మంత్రులతో మాట్లాడి కొత్త ట్రాన్స్ఫార్మర్లను తొందరగా అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా కృషిచేస్తాననిఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈసందర్భంగా పంపింగ్ స్కీం అధ్యక్షులు ముళ్ళపూడి రామచంద్రం మాట్లాడుతూ ప్రస్తుతం వరి నాట్లు ఊడుపు దశలో ఉన్నా యని వీలైనంత త్వరగా ట్రాన్స్ఫార్మర్లు అందుబాటులోకి తెచ్చి పంటలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా రైతులకు నీరందిస్తామని అన్నారు. పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనిసిబ్బందికిసూచించారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు.జొన్నలగడ్డ. సుబ్బరాయచౌదరి, తాహసి ల్దార్ లక్ష్మీ లావణ్య, టిడిపి మండల అధ్యక్షుడు నామన. పరమేశ్వరరావు ,ఏఎంసి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, విద్యుత్ శాఖఏ.ఈ.గరగ.శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె.రామ కృష్ణ, గన్నిన సత్తిబాబు, కొప్పాక కోట్నిస్, కూచిపూడి గణపతి, కందులనాగు, కూటమి నాయకులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# కౌలు రైతులకు గుర్తింపు కార్డులు సులభంగా అందజేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం డిమాండ్

**రాయచోటి జూలై 28 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం లో ఈరోజు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కవులు రైతుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి రంగారెడ్డి రైతు సంఘం రాయచోటి ఏరియా అధ్యక్షులు హరినాధ నాయుడు డాక్టర్ కె వి ఎస్ నాయుడు రంజాన్ అలీ ఖాన్ రామాపురం మండలం అధ్యక్ష కార్యదర్శులు నవీన్ కుమార్ రెడ్డి షబ్బీర్ భాష ఆఫీస్ వీరి ఆధ్వర్యంలో తాసిల్దార్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ వినతిపత్రంలో పొందుపరిచినటువంటి కపుల్ రైతుల డిమాండ్ కౌన్ రైతులకు సులభంగా గుర్తింపు కార్డు జారీ చేయాలని అదేవిధంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు కావస్తుంది కవులు రైతులకు కవుల గుర్తింపు కార్డు కొంతమందికి మాత్రమే ఉంది మరి కొంతమందికి లేదు ఈ అన్ని గుర్తించి ఎంతమందికి గుర్తింపు కార్డు అందజేశాము ఎంతమందికి మనం ఇవ్వాలా అని రెవెన్యూ అధికారులు దీనిపైన గుర్తించి మరి అందరికీ మేలు జరిగే విధంగా అందజేయాలని ఈ సమావేశంలో ముఖ్యంగా ఈరోజు సోమవారం స్పందన కనుక గ్రామాల సర్పంచులు అందరితో రాయచోటి తాసిల్దారు గారు మీటింగ్ సమయంలో వీఆర్వో గారి అందరి సమక్షంలో రైతు సంఘాలు కబుర్ రైతుల సమస్యలు ఎన్ని ఉన్నా కూడా వారిని అందరిని సంప్రదించి మీకు అవగాహన లేని వారు ఎవరు ఉంటే మీరు రైతు సంఘాల్లో కూడా వారి సలహాలు పాటించి కబురు రైతులకు న్యాయం చేయాలని రాయచోటి తాసిల్దార్ గారు ఈ సమావేశంలో తెలియజేశారు ఈ సమావేశంలో కపుల్ రైతుల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి ఈ డిమాండ్లను అతివేగంగా పరిష్కారం చేయాలని ఈ కవులు రైతుల డిమాండ్లు ఒకటి కవులు రైతుల రచన సంక్షేమ కోసం సమగ్రహమైన కవులు చట్టాన్ని తక్షణమే తీసుకోవాలి 2 గ్రామ సభలోని నేరుగా కవులు రైతులను గుర్తించి గుర్తింపు కార్డు జారీ చేయాలని ఒకవేళ ఏమైనా అభ్యంతరాలు వస్తే వ్యవసాయం ఉద్యాన రెవెన్యూ అధికారుల సంయుక్తంగా పంట పొలాలను పరిశీలించి చుట్టుపక్కల రైతులను కూడా కట్టుకొని విచారించి కార్డులు ఇవ్వాలి మూడు దేవాలయ ధర్మాదాయ మరియు వర్ఫ్ భూములు వివిధ రాష్ట్ర భూములను గుర్తు చేసుకుంటూ వారికి కవుల అగ్రిమెంట్ ప్రకారము గుర్తించు కార్డు జారీచేయలే గుర్తింపు కార్డు పొందిన ప్రతి ఒక్క కపుల్ రైతులకు అన్నదాత సుఖీభవ పీఎం




కిసాన్ ఇన్సూరెన్స్ ఇంకోటి సబ్సిడీ అన్నీ కూడా రైతుల మాదిరిగా కబురు రైతులకు కూడా వర్తించే విధంగా ఈ కబురు రైతులను గుర్తించాలి ఈ కవులు రైతులు పండిస్తున్నటువంటి పంటలకు ఉచిత భీమా అందజేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగును చర్యలు తీసుకొని కవులు రైతులకు న్యాయం చేసే విధంగా ఆలోచించాలని ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి ఈ కార్యక్రమాలలో ఈ కార్యక్రమం రాయచోట్లో చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి రాయచోటి తాసిల్దార్ గారు సానుకూలంగా స్పందించి తగిన న్యాయం చేసే విధంగా చేస్తామని హామీ ఇవ్వడం కూడా జరిగింది.

# కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం

**గుంతకల్లు జూలై 28 (ప్రజా జ్యోతి):** పట్టణంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి 49వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఆయన చిత్రపటానికి ఓపిడిఆ ర్ జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకే ట్ నాగరాజు,రాయలసీమ విద్యావంతుల వేదిక కార్యదర్శి వెంకటేష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించి వివిధ ప్రజా సంఘాల నాయకులు అమరవీరులకు ఘనంగా నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా న్యూ డెమోక్ర సీ పార్టీ డివిజన్ కమిటీ సభ్య లు రఘునాథరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్, ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకప్ప మాట్లాడు తూ కా " తరిమెల నాగిరెడ్డి భూస్వామ్య కుటుంబంలో జన్మించిన తాడిత పీడిత కులాల కోసం పోరాడిన గొప్ప విప్లవ యోధుడు. ఆయన బెనారస్ విశ్వవిద్యాలయంలో స్టూడెంట్ యూనియన్ అధ్యక్షుడిగా ఉంటూ అనేక పోరాటాలు చేస్తూ కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరించినారు. ఆయన మూడుసార్లు ఎమ్మెల్యేగా ఒక సారీ పార్లమెంటు సభ్యునిగా కొనసాగినారు. కామ్రేడ్ చారు మజుందార్ నాయకత్వంలో జరిగిన నక్సల్ బరి సాయిధ రైతాంగ ఉద్యమం ఎంతో ఆకర్షించడంతో 1969 లో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి విప్లవ ఉద్యమ నిర్మాణం లో పాల్గొన్నారు. ఆయన నాయకత్వంలో గార్లదిన్నె ప్రాంతంలో 3000 ఎకరాలను భూమిలేని నిరుపేదలకు భూమిని పంచడం జరిగినది. ఆయన మీద హైదరాబాద్ కుట్ర కేసును ప్రభుత్వం బనాయించడంతో ఈ కేసు విషయం మీద కోర్టులో తన వాణిని వినిపిస్తూ విప్లవకా రుల వైఖరిని,చర్యలను సమర్థించుకుంటూ 700 పేజీల నివేదికను తయారుచేసి కోర్టులో వినిపించడం జరిగిన ది. అదే నేడు తాకట్టులో భారతదేశం పుస్తకం ప్రసిద్ధి చెందినది. ఆయన విప్లవ ఉద్యమ నిర్మాణంలో ఉంటూ నే జులై 28వ తారీఖున మరణించడం జరిగినది. భారత విప్లవ ఉద్యమం మీద ఆపరేషన్ కగార్ పేరుతో నరేంద్ర మోడీ పాసిస్ట్ ప్రభు త్వం అమానుషంగా దుర్మార్గం గా చత్తీస్గడ్ దండకారణ్యం ప్రాంతంలో ఆదివాసులను, మావోయిస్టులను హత్యలు చేస్తూ ప్రతిరోజు రక్తపు ఏరుల ను పారించడం జరుగుతున్న ది. దండకారణ్యం ప్రాంతంలో ఉన్న విలువైన వివిధ ఖనిజ సంపదను ఆదానీ,అంబానీ కార్పొరేట్ కంపెనీలకు అప్ప జెప్పడానికి రాజ్యాంగ నిబంధ నలను ఉల్లంఘించి అణిచివే త చర్యలకు పాల్పడడం జరుగుతున్నది. మోడీ ప్రభు త్వం కార్పొరేట్ కంపెనీల కనుసన్నల్లో పనిచేస్తూ ఉండడంతో ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం ఏర్పడినది. లౌకికవాదాన్ని దెబ్బతిస్తూ మత ఘర్షణలను సృష్టిస్తున్న ది. పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు,కార్మికుల హక్కులు ,సౌకర్యాల మీద ఉక్కు పాదాన్ని మోపి కార్పొరే ట్ కంపెనీల కోసం నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం జరుగుతున్నది.



దీనితో కార్మిక చట్టాలు నిర్వీరం అవుతున్నా యి. రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసి ఆదాని కంపెనీకి కూటమి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను దోచిపెడుతు న్నది. మోడీ, చంద్రబాబు ప్రభుత్వం కార్పొరేట్ విధానా లకు వ్యతిరేకంగా రైతులు, కార్మికులు, విద్యార్థులు, యువకులు, మహిళలు వీరందరూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం ద్వారానే అడ్డుకోగలుగుతా మని పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు అనంతపురం నగర అధ్యక్షులు దావీద్, నాగరత్నమ్మ,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ సభ్యులు జిలాన్, సత్తార్, రామాంజనే యులు,హనుమంతు మాట్లాడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు రామ్ దాస్, భాష,విశ్వనాథ్,రామ్ రెడ్డి, సురేంద్ర, వీరేంద్ర,బాలు,గోపి తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఉద్యోగ మేళా కు విశేష స్పందన..






**పాతపట్నం జూలై 28 ప్రజా జ్యోతి న్యూస్.** రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించాలని ఇచ్చిన ఆదేశాలమేరకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా పాతపట్నం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి స్థానిక పాతపట్నం లోని మహేంద్ర డిగ్రీ కళాశాల ఆవరణంలో మెగా జాబ్ మేళా నిర్వహించటం జరిగింది. ఈ మెగా జాబ్ మేళాకి 12 ప్రైవేటు సంస్థల ప్రతినిధులు హాజరయ్యి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ఈ జాబు మేళాలో 365 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా అందులో 162 మంది వివిధ కంపెనీలలో ఎంపిక అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిధి గా విచ్చేసిన శాసన సభ్యులు మామిడి గోవిందరావు మాట్లాడుతూ జాబ్ మేళా కి హాజరైన ప్రతి నిరుద్యోగ యువత ఈ ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని సూచించారు, గతంలో అభ్యర్థులు కంపెనీల చుట్టూ తిరుగుతూ ఉద్యోగాల కోసం నిరీక్షణ చేయాల్సి వచ్చేదని కానీ ఇప్పుడు నైపుణ్యాభివృద్ధి సంస్థవారి ఆధ్వర్యం లో కంపెనీలే మనవద్దకు వచ్చి వారికి కావాల్సిన అభ్యర్థులను ఎంపిక చేసుకునే విధంగా పరిస్థితులు మెరుగుపడ్డాయని తెలిపారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ రాజగోపాల ఆచార్యులు మాట్లాడుతూ నైపుణ్య అభివృద్ధి సంస్థ అందిస్తున్నటువంటి కార్యక్రమాలను యువతలో ఉండాల్సిన నైపుణ్యాల యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తూ ఈ జాబ్ మేళా కి హాజరైనటువంటి ప్రతి ఒక్క నిరుద్యోగ యువత ఈరోజు ఉద్యోగ అవకాశాన్ని పొందాలని కోరారు. అదేవిధంగా జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయి కుమార్ మాట్లాడుతూ ఏ రంగంలో ఉద్యోగ అవకాశం వచ్చినా సరే దూరం తో సంబంధం లేకుండా అభ్యర్థులు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరచుకావాలని కోరారు, ముందు ఉద్యోగం చేరి తర్వాత ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమానికి జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయి కుమార్,, మండల టీడీపీ అధ్యక్షులు పైల బాబ్జీ,పట్టణ టీడీపీ అధ్యక్షుడు సైలాడ సతీశ్,, కళాశాల ప్రిన్సిపల్ రాజగోపాల ఆచార్యులు, కళాశాల కరెస్పాండెంట్ ఎస్. మధుబాబు ,శ్రీరామ దుర్గాప్రసాద్ ,, జోగారావు,ఆలయ కమిటీ చైర్మన్ అక్కంద్ర సన్యాసి, హిరమండలం ఎంపీపీ ప్రతినిధి తూలుగు తిరుపతిరావు ఇతర ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది, మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్స్ పంపిణీ

జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రారంభం

**బాపట్ల జూలై 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో టీబీ వ్యాధిగ్రస్తుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పౌష్టికాహార కిట్స్ పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్ లో కలెక్టర్ జె.వెంకట మురళి ప్రారంభించారు. జిల్లా క్షయ వ్యాధి నివారణ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం 1056 మంది టీబీ బాధితులకు రెండు నెలలకు సరిపడే విధంగా పౌష్టికాహార కిట్లు అందించనున్నారు. ఈ కిట్లలో కిలో కందిపప్పు, రాగిపిండి, గోధుమపిండి, వంట నూనె, తెల్లసెనగలు, వేరుశనగపప్పు, మినప్పప్పు, పెసరపప్పు, బెల్లం, 100 గ్రాముల ప్రొటీన్ పౌడర్ మరియు 30 గుడ్లు ఉంటాయి. ఒక్కో కిట్ విలువ సుమారు 700 వందల రూపాయలు కాగా, ఒక్క టీబీ రోగికి ఆరు నెలలపాటు 4200 వేల రెండు వందల రూపాయలు విలువైన పౌష్టికాహార కిట్లు అందించనున్నారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్రమం తప్పకుండా మందులు తీసుకుంటూ, పౌష్టికాహారం తీసుకుంటే టీబీ




పూర్తిగా నయమవుతుంది. నిక్షయ మిత్రులుగా సాధ్యమైనంత మంది దాతలు, సంస్థలు, మహిళా సంఘాలు ముందుకు రావాలి అని సూచించారు. దాతల కోసం ప్రత్యేక ఖాతా ఏర్పాటు చేయగా, వివరాలు ఇలా ఉన్నాయి,: 0037110100001330800376 దీ: బవన్నారాయణ గుడి సమీపం, బాపట్ల. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో ఎస్. విజయమ్మ, టిబి,ఎయిడ్స్ అధికారి డా. షేక్ మహ్మద్ సాదిక్, జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమ సిబ్బంది పాల్గొన్నారు. కలెక్టర్ చేసిన ముందడుగుకు అధికారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ధరల అవకతవకలపై కలెక్టర్ సమీక్ష - ఇసుక సరఫరా పటిష్టం చేయాలి



**బాపట్ల జూలై 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఇసుక సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఐవిఆర్ఎస్ ద్వారా ఇసుక 'మీ ఇంటికి' విధానంపై వచ్చిన ప్రజా అభిప్రాయాల్లో ధరపై అసంతృప్తి వ్యక్తమైన నేపథ్యంలో, కలెక్టర్ స్వయంగా కొన్ని లబ్ధిదారులకు ఫోన్ చేసి సమాచారం సేకరించారు. ప్రభుత్వ నిర్ణయించిన ధరకంటే ఎక్కువగా వసూలు చేస్తున్నట్లు వారు కలెక్టరుకు తెలిపారు. ప్రస్తుతం గాజులలంక బీచ్ నుంచే ఇసుక సరఫరా జరుగుతుండగా, అక్కడ రవాణాకు అనుకూల మార్గం సరిగా లేనందున ధర పెరగడం జరుగుతోందని అధికారులు తెలిపారు. అక్కడ ఉన్న 20 వేల టన్నుల ఇసుక మరో రెండు నెలలకే సరిపోతుందన్న హితవు నేపథ్యంలో, ఇతర జిల్లాల నుండి ఇసుకను తరలించి నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని గనుల శాఖను కలెక్టర్ ఆదేశించారు. లారీలపై 'ఇసుక రవాణా వాహనం' అనే గుర్తింపు బ్యానర్లు ఉండాలనీ, పట్టాలు ఏర్పాటు చేయాలని, నిర్ణీత పరిమితికి మించి నింపే రీచ్‌లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, గనుల శాఖ ఏడీ డి. రామచంద్ర, రవాణా శాఖ అధికారి పరంధామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి పలువురు అరెస్ట్ నగదు స్వాధీనం




**తాళ్లపూడి,జూలై 28 ,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో సోమవారం మధ్యాహ్నం పలువురువ్యక్తులుపేకాటఆడుతున్నారనే సమాచారం రావడంతో పేకాట శిబిరం పై దాడి చేయడం జరిగిందని ఎస్సై. టి.రామకృష్ణ తెలిపారు. పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.9720 నగదు ను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు తాళ్లపూడి మండల పరిధిలో నాటు సారాతయారు చేసిన, సారా వ్యాపారం చేసిన అదేవిధంగా సంఘ విద్రోహక చర్యలకు పాల్పడిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రతి గ్రామ శివారు లలో డ్రోన్ నిఘా ఉందని, బహిరంగ ప్రదేశాలలో మద్యంసేవించరాదని, అలాసేవించినఎడలశిక్షార్హులతారని అన్నారు. ఈ దాడిలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారానికే "సుపరిపాలనలో తొలి అడుగు"

**క్లస్టర్ 6 ఇంచార్జి, మండల టిడిపి అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ.**



**సారవకోట జూలై 28 ప్రజా జ్యోతి న్యూస్ ..** సారవకోట మండలం వడ్డీనవలస, మాకివలస,వెంకటాపురం,చీడిపూడి తదితర గ్రామాల్లో జరిగిందన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు క్లస్టర్ 6 ఇంచార్జి, మండల టిడిపి అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ అన్నారు. ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకా లను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నిక్కు జనార్దన్, కింజరాపు రాము, బలగ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో సుపరిపాలనలో పాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్.





**పాతపట్నం జూలై 28 ప్రజా జ్యోతి న్యూస్.** పాతపట్నం మేజర్ పంచాయతీ ఇందిరమ్మ కొలని లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం డోర్ టు డోర్ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాదికాలంలో చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల గురించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి వివరిస్తూ గ్రామస్తులతో కలిసి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి నేరుగా ఒక సమస్యలపై అర్జీలను స్వీకరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజల హక్కులను కాలరాశారు జగన్ ప్రభుత్వంలో పేదలకు అన్యాయం జరిగింది జగన్ నియంత్రత్వంతో రాష్ట్రం అభివృద్ధిలో అధోగతి పాలయ్యింది అస్తవ్యస్తమైన ఆర్థిక వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చక్కదిద్దుతూనే పేదలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నారు. తల్లికి వందనంతో తల్లులు సంతోషంగా ఉన్నారు దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్తో మహిళలు వంటింటి కష్టాలు తొలగిపోయాయి. అలాగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంపుతో వృద్ధులు వితంతులు దివ్యాంగులకు ఆర్థిక భరోసా దొరికిందని ఆనందంగా ఉన్నారు. అలాగే ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఎన్నికల సమయంలో తాము గడపగడపకు తిరుగుతున్నప్పుడు ప్రజల నుండి లభించిన ఆదరణ నేడు సంవత్సరం తర్వాత తిరిగి అపూర్వ ఆదరణ తమకు లభిస్తుందని ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన హామీలు నేడు వాటిని నెరవేర్చి తిరిగి గ్రామాల్లో పర్యటిస్తున్న తమకు ప్రజలు భ్రమరాదం పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, మండల క్లస్టర్ యూనిట్ బూత్ ఇంచార్జ్ లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా చంద్రబాబు పాలన

పేదల ప్రభుత్వం కూటమి
- కూటమి పాలనలో అభివృద్ధి పథంలో రాష్ట్రం
- సమస్యల పరిష్కారానికి తొలి అడుగు కార్యక్రమం ఒక చక్కని మార్గం
- పట్టణాలకు దీటుగా గ్రామాల అభివృద్ధి
- త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్న నాయకుడు చంద్రబాబు
- టీడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** నవ్యాంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నిర్మాణమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని టీడిపి మండల మహిళా అధ్యక్షురాలు ,మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మీ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ఆదేశాల మేరకు పొందూరు మండల కేంద్రంలో రాంభజన వీధి ,జల్లెపల్లి వీధితో పాటు పలు వీధులలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని , చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అభివృద్ధి , సంక్షేమం రెండు కళ్లుగా పాలన అందిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం లో అన్ని వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాడి తప్పిన అన్ని వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల కోసమే పనిచేస్తుందని , ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ ఫలాలను అందిస్తూ ప్రజా నాయకుడు చంద్రబాబు అన్న పేరు నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంక్షోభం లో ఉన్నపటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని అన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలకు శ్రీకారం చుట్టనున్నారని తెలిపారు. సంపదను సృష్టించి రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆయన ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు.



స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆమదాలవలస నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచి అగ్రగామిగా నిలపాలని అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్నడూ లేని విధంగా వేల కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు ,కాలువలు ఏర్పాటు చేసి గ్రామాల రూపురేఖలు మార్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దండా మురళీ , భాస్కర రావు టీడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తెలుగు అధ్యాయన శాఖ, తిరుపతి శ్రీ కృష్ణ దేవరాయ సత్సంగ్ సంయుక్త ఆధ్వర్యంలో గోదాదేవి అవతారోత్సవాలు

**జూలై 28 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తెలుగు అధ్యాయన శాఖ, తిరుపతి శ్రీ కృష్ణ దేవరాయ సత్సంగ్ సంయుక్త ఆధ్వర్యంలో గోదాదేవి అవతారోత్సవ సందర్భంగా నిర్వహించిన గోదాంకితావధానము సావేరి సెమినార్ హాల్లో నేడు 28-7-2025న దిగ్విజయంగా జరిగింది. కలియుగంలో శ్రీమన్నారాయణుని ప్రాశస్త్యాన్ని, ఔన్నత్యాన్ని భక్త లోకానికి తెలపడం కోసం అవతరించిన వ్యక్తి గోదాదేవి . తాను అలంకరించుకున్న పుష్పమాలతో భగవంతుడి అర్చామూర్తిని అలంకరించిన వ్యక్తి. ఆ పరమాత్మతో తనకున్న తాదాత్మ్యాన్ని, నిత్యానుబంధాన్ని జగద్విదితం చేసిన భక్త శిఖామణి గోదాదేవిగా, ఆండాళ్ గా చూడికొడుత్త నాచ్చియార్ గా ఆముక్తమాల్యదగా భక్త లోకం చేత కీర్తింపబడుతూ ఉన్నటువంటి స్త్రీ మూర్తి గోదాదేవి. ఆమె గురించి ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో సభా సంచాలకులు ఆచార్య కొలకలూరి మధు జ్యోతి గారు సభను ఉద్దేశించి మాట్లాడుతూ గోదాదేవి అవతారోత్సవం సందర్భంగా మా విశ్వవిద్యాలయంలో గోదాంకితావధానం నిర్వహించడం చాలా సంతోషం అన్నారు. ఈమె వైష్ణవులలో పన్నిద్దరాళ్వారులలోని ఏకైక మహిళా భక్తురాలు. భగవంతుడిని కీర్తిస్తూ ఆమె గానం చేసిన పాశురాలు తిరుప్పావై రచన దివ్య ప్రబంధంలో పన్నిద్దరాళ్వారుల రచనతో పాటు ఇది ఉంది. ధనుర్మాసంలో రోజుకొక పాశురం చొప్పున నేటికీ వైష్ణవాలయాలలో ఆలపిస్తారు. దీనిని ఆలపిస్తే అమ్మాయిలకు త్వరగా వివాహం అవుతుందని విశ్వాసం ఉంది. విల్లివత్తూరులో గోదాదేవి ఆలయం ఉంది ఆమె ధరించిన మాలను బ్రహ్మోత్సవాలలో గరుడ ఉత్సవం నాడు తెప్పించి శ్రీ వెంకటేశ్వర కి ధరింప చేసే ఏర్పాటు శ్రీ కృష్ణదేవరాయలు చేశాడు అది నేటికీ కొనసాగుతూ ఉండడం విశేషమన్నారు.తాను ధరించిన మాలను దేవునికి సమర్పించిన గోదాదేవిని భక్త శిఖామణిగా కొనియాడుతూ ఆవిడ చరిత్రను కావ్యంగా మలచిన శ్రీకృష్ణదేవరాయలు ప్రశంసనీయులన్నారు. సాహితీ





సమరంగణ సార్వభముడు చరిత్ర, ఆధ్యాత్మికత సాహిత్యం కలగలిసిన రచనగా ఆముక్తమాల్యదను తీర్చిదిద్దారన్నారు. ముఖ్య అతిథులు ఆచార్య. వి. ఉమగారు మాట్లాడుతూ పంచ సహస్రావధాన సార్వభౌముడైన డాక్టర్ మేడసాని మోహన్ గారు జగమెరిగిన అవధాని అంటూ బాష పట్ల ఆయనకున్న మక్కువను ప్రశంసించారు. కేవలం 15 సంవత్సరాల వయసులోనే మొదటి అవధానం చేయటం ఆయనకు మాత్రమే సాధ్యమని కొనియాడారు. మహిళా విశ్వవిద్యాలయంలో మహిళామణులే పృచ్ఛకులుగా ఉండి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందదాయకమన్నారు. ఈ గోదాంకితావధానం మా విశ్వవిద్యాలయ ఆవరణలో జరగడం ఆనందదాయకమని ఈ అవకాశాన్ని కల్పించిన ఆచార్య సి. గోవిందరాజులు గారికి ధన్యవాదాలు తెలియజేశారు. గౌరవ అతిథి ఆచార్య నిర్మల తమ్మా రెడ్డి గారు మాట్లాడుతూ మేడసాని మోహన్ గారికి తనకు ఉన్న గురు శిష్యుల బంధాన్ని తెలుపుతూ సభా సదస్యులని ఆనంద పరవశుల్ని చేశారు. తమ శిష్యుడు తనకన్నా విజ్ఞానం కలిగి ఉండటమూ ఎన్నో సత్కారాలను పొందటమూ గురువుగా తనకు సంతోషాన్ని ఇచ్చిందని, ఎంఏ తో మొదలైన గురు శిష్యుల బంధం నేటికీ కొనసాగుతూ ఉండడం వెనుక మేడసాని మోహన్ గారి గురువాత్సల్యానికి నిదర్శనమన్నారు. ముఖ్యఅతిథి ఇమ్మని దీపా వెంకట్ గారు మాట్లాడుతూ ఇంతటి అత్యున్నతమైన కార్యక్రమానికి తనను ఆహ్వానించడం సుకృతమని తమ నాన్నగారైన వెంకయ్య నాయుడు గారికి తెలుగు భాష పై గల మక్కువను గుర్తు చేస్తూ డాక్టర్ మేడసాని మోహన్ గారి కృషిని ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు మరింత సులభరీతిలో జరిగినట్లయితే రాబోయే తరాలు ప్రభావితమై దీని పట్ల మక్కువ చూపుతారన్నారు. అనంతరం అపూర్వ సహస్రావధాన సార్వభౌములు డాక్టర్ మేడసాని మోహన్ గారు గోదాంకితావధానాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. పృచ్ఛకులు అడిగిన ప్రతిదానికి చక్కగా సమన్వయం చేసుకుంటూ అందరూ ప్రశంసించేలా అందరి కరతాళధ్వనుల మధ్య కార్యక్రమం సజావుగా సాగింది. ఈ అవధాన కార్యక్రమంలో పృచ్ఛక విదుషీమణులుగా నిషిద్ధాక్షరి - ఆచార్య సి. లలితా రాణి, న్యస్తాక్షరి - డాక్టర్ యువశ్రీ, దత్తపతి - డాక్టర్ వై సుభాషిణి, సమస్య - డాక్టర్ సి.లత, వర్ణన - డాక్టర్ సి. స్వరాజ్యలక్ష్మి, అప్రస్తుత ప్రసంగము - డాక్టర్ జయమ్మ, పురాణ పఠనము- డాక్టర్ జి సుహాసిని, ఆశువు- డాక్టర్ బి కృష్ణవేణి గార్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు, వివిధ శాఖల ఆచార్యులు, ఎస్వీబీసీ సిబ్బంది, డాక్టర్ జి లక్ష్మీ ప్రియ, తెలుగు న్యాయశాఖ విద్యార్థులు పరిశోధక విద్యార్థినిలు పాల్గొని సభను విజయవంతం చేశారు. ఆచార్య కొలకలూరి మధు జ్యోతి తెలుగు శాఖాధ్యక్షులు

# ఆర్అండ్ బి స్థలంలో అక్రమ నిర్మాణం పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు.

ప్రైవేటు వ్యక్తులు చెప్పే కుంటి సాకులు విని అనుమతులు ఇవ్వవలసిన అవసరం ఏముంది.

అక్రమ నిర్మాణాలపై ప్రజలు న్యాయస్థానాలను ఆశ్రయిస్తే శిక్షపడేది ప్రభుత్వ ఉద్యోగులుకా రాజకీయ నాయకులుకా.

**ఆచంట జులై 28 ప్రజాజ్యోతి ప్రతినిధి :** ప్రజలకి ఉపయోగపడే ఆస్తులను, స్థలాలను ఆక్రమణదారులు ఆక్రమించకుండా,అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా, కాపాడవలసిన ప్రభుత్వ అధికారులే, ప్రైవేటు వ్యక్తులకు ఏ కారణం చేతనో లొంగిపోయి ప్రభుత్వ ఆస్తులను వారికి తారాదత్తం చేస్తున్నారంటే ఈ రాష్ట్ర పరిపాలన ఎంత దారుణంగా నడుస్తుందో ప్రజలు అర్థం చేసుకుని గమనించాలి.విషయంలోకి వెళితే ఆచంట నుంచి మార్టేరు వెళ్లే ప్రధాన రహదారి ఆర్ అండ్ బి రోడ్డుని ఆనుకుని ఆచంట గ్రామంలో గతంలో జైన్ దేవాలయాన్ని నిర్మించారు.అయితే జైన్ దేవాలయానికి సంబంధించి వారు నిర్మించుకున్న ప్రహరీ గోడవరికే వారికి హద్దులు,హక్కులు ఉన్నాయి.గోడకి బయట వైపు జైన్ దేవాలయం నిర్మాణకులకు ఏ విధమైన సంబంధం లేదు,ఆర్ అండ్ బి రోడ్డు నుంచి జైన్ దేవాలయము ప్రహరీ గోడ వరకు ఆర్ అండ్ బి శాఖ వారికి, లేదా గ్రామ పంచాయతీ వారికి మాత్రమే గోడకి రోడ్డుకి మధ్యలో ఉన్న స్థలంపై హక్కు కలదు,కాగా ఈ మధ్య కొత్తగా జైన్ దేవాలయం నిర్మాణకులు గోడకి బయట ఆర్ అండ్ బి స్థలంలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమంగా ఒక కట్టడాన్ని నిర్మానిస్తున్నారని, ఇది అన్యాయం అక్రమం అంటూ గ్రామంలోని ప్రజలు కొంతమంది పాత్రికేయుల దృష్టికి తీసుకురాగా ఇదే విషయంపై ఆచంట మండలంలోని ఆర్ అండ్ బి జెఈ ప్రసాద్ ని వివరణ కోరగా ఆయన వివరణ ఇస్తూ జైను దేవాలయం ప్రహరీ గోడ బయట వైపు స్థలంలో నిర్మాణం చేపట్టడానికి జైను దేవాలయం వారికి ఏ విధమైన హక్కు లేదని అది పూర్తిగా ఆర్ అండ్ బి స్థలము అని జైను దేవాలయం వారికి తెలియజేసి నిర్మాణాన్ని ఆపమని వారిని కోరమని అయితే జైను దేవాలయం వారు కొన్ని రోజుల్లో తమకు సంబంధించిన పండగ వస్తుంది కాబట్టి మా పండగ అనంతరం ఈ నిర్మాణాన్ని తొలగిస్తామని అంతవరకు ఈ నిర్మాణాన్ని కట్టుకొనిచ్చి పండగ వెళ్లే వరకు నిర్మాణాన్ని ఉంచేలా సమయాన్ని ఇవ్వాలని



కోరారని అని తెలియజేసి, మాపై స్థానిక రాజకీయ నాయకుల ఒత్తిడి మేరకే జైలు దేవాలయం వారికి సమయాన్ని ఇవ్వడం జరిగిందని, వారి పండగ అనంతరం నిర్మాణాన్ని తొలగిస్తామని,అంతేగాని ప్రస్తుతానికి మేము ఏమీ చేయలేని పరిస్థితి ఉంది అర్థం చేసుకోమని ఆర్ అండ్ బి జేఈ ప్రసాద్ అన్నారు.ఇదిలా ఉండగా ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుని నిర్మాణాలను చేపడుతుంటే వారు చెప్పిన కుంటి సాకులు విని ప్రభుత్వ అధికారులు, వారికి అనుమతులు ఇవ్వవలసిన అవసరం ఏముందని,అసలు రాజకీయ నాయకులు ఆ నిర్మాణాల జోలికి వెళ్ళొద్దని ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి ఎందుకు తెస్తున్నారు అని ప్రజలు గుసగుసలాడుతున్నారు. స్థానిక రాజకీయ నాయకుల మాటలు విని ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించి అక్రమ కట్టడాలను నిర్మించే ఆక్రమణదారులపై చర్యలు తీసుకోకుండా వారికి వత్తాసు పలుకుతున్న సంబంధిత ప్రభుత్వ ఉద్యోగులపై వారిపై అధికారులకు గానీ, లేదా న్యాయ స్థానాలను గాని ఆశ్రయించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోమని ప్రజలు కోరితే రేపు శిక్షపడేది ఎవరికి ప్రభుత్వ ఉద్యోగులుగా రాజకీయ నాయకులుకా అనేది ప్రభుత్వం ఉద్యోగులు ఒక్కసారి ఆలోచించుకోవాలి, రాజకీయ నాయకులు అనుమతులు ఇవ్వాలని ఒత్తిడి తెచ్చి వారి పని అయిన తదనంతరం ప్రభుత్వ ఉద్యోగులను గాలికి వదిలేస్తే, రాజకీయ నాయకుల మాటలు నమ్మి లేదా వారి మాటలకు లొంగి అనవసరపు అనుమతులు ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులు ఊరుకుంటే శిక్షను అనుభవించేది మాత్రం ప్రభుత్వ ఉద్యోగులే ఈ విషయాన్ని ఖచ్చితంగా కరాకండిగా ప్రభుత్వ ఉద్యోగులు గమనించి ఇప్పటికైనా జైను దేవాలయం బయట నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని వాహన శోధకులు,గ్రామ ప్రజలు సంబంధిత శాఖ అధికారులను కోరుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ 60 మంది నుంచి అర్జీలు స్వీకరణ

పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపించాలి ఎస్పీ తుషార్ దూడి



**బాపట్ల జూలై 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన 60 మంది అర్జీదారుల వినతులను స్వయంగా పరిశీలించిన ఎస్పీ, సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించేందుకు ఆదేశాలు జారీ చేశారు.కుటుంబ కలహాలు, భూ తగాదాలు, ఆస్తి వివాదాలు, ఆర్థిక మోసాలు వంటి సమస్యలు ప్రధానంగా వచ్చినట్లు పేర్కొన్నారు. ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలంటూ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు, చీరాల డిఎస్పీ మోయిన్, రేపల్లె డిఎస్పీ శ్రీనివాసరావు, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## బాపట్లలో బాబు షూరిటీ - మోసం గ్యారంటీ రచ్చబండ

పబ్లిక్ వేదికలో పాల్గొన్న మాజీ ఉపసభాపతి కోన రఘుపతి



**బాపట్ల జూలై 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణం 6, 7, 8 వార్డుల్లో సోమవారం నిర్వహించిన బాబు షూరిటీ - మోసం గ్యారంటీ రచ్చబండ కార్యక్రమం ప్రజా ఆవేదనలకు వేదికైంది. ప్రజలతో నేరుగా ముఖాముఖి మాట్లాడేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ ఉపసభాపతి కోన రఘుపతి పాల్గొని, మాజీ సీఎం చంద్రబాబు నాయుడి పాలనలో జరిగిన హామీల తప్పుదోవలపై విమర్శలు గుప్పించారు.జనంలో పెరిగిన నిరాశ, మోసపోయిన అభిప్రాయాలను కలిగి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.బాబు ఇచ్చిన హామీలు ప్రజలకు నష్టాన్ని మిగిలించాయి, అభివృద్ధి పేరుతో మోసం జరిగింది అంటూ కోన రఘుపతి ఆరోపించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి, వైసీపీ పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, పీర్, మాజీ తూర్పు సొసైటీ అధ్యక్షుడు పీట వెంకటేశ్వరరావు, ఇమర్శెట్టి శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## అన్నమయ్య పోలీసు శాఖకు అరుదైన గౌరవం



**రాయచోటి జూలై 28 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు నాయకత్వాన్ని అభినందించి, ప్రశంసా పత్రాన్ని అందించిన విజయవాడ ప్రాంతీయ పాస్ పోర్ట్ అధికారి శివ హర్షఅన్నమయ్య జిల్లా పోలీసులు, జులై 2024 నుండి జూన్ 2025 మధ్య కాలంలో 30 వేలకు పైగా పాస్ పోర్ట్ దరఖాస్తులను గడువు లోపలే అత్యంత వేగవంతంగా విచారణ పూర్తి చేసి, అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచి రాష్ట్రవ్యాప్తంగా మొదటి స్థానం సాధించి గొప్ప విజయాన్ని నమోదు చేశారు.విజయవాడ ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రాంతీయ పాస్ పోర్ట్ అధికారి శివ హర్ష చేతుల మీదుగా అన్నమయ్య జిల్లా పోలీసు విభాగం తరుపున జిల్లా స్పెషల్ బ్రాంచ్ విభాగం సీఐ పి. రాజా రమేష్ అవార్డును అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ పాస్ పోర్ట్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతంగా, సమర్థవంతంగా నిర్వహించినందుకు, జిల్లా పోలీసుల సేవా నీరతికి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ పౌర సేవలను మెరుగుపరచడంలో పోలీసు సిబ్బంది కృషికి దక్కిన గౌరవం అన్నారు. అన్నమయ్య జిల్లా పోలీసు యంత్రాంగం ఈ గుర్తింపుతో మరింత ప్రోత్సాహంతో ముందుకు సాగుతుందని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

## అనంతగిరి అంగన్వాడికేంద్రాన్ని సందర్శించిన అరకు ఇన్చార్జి దోన్నుదొర.



**అనంతగిరి మండలం జులై 28. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** మండల కేంద్రమైన అనంతగిరి బొడ్డచెట్టు కాలనీ అంగన్వాడి కేంద్రాన్ని సోమవారం నాడు తెలుగుదేశం పార్టీ అరుకు ఇంచార్జ్ సేవేరి దోన్నుదొర సందర్శించి చిన్నారుల యోగక్షేమాలు తెలుసుకొని చిన్నారులకు రోజువారి అందిస్తున్న పౌష్టికాహారం శుభ్రంగా ఉండాలని ఆట పాటలు నేర్పించాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు. గులాబి అనే చిన్నారిని దగ్గరికి పిలిచి రోజు మీకు గుడ్లు.పాలు ఇస్తున్నారా లేదా అని ముద్దుగా అడగగా చిన్నారి ముద్దు ముద్దుగా పాలు.గుడ్లు రోజు అంగన్వాడి టీచర్ ఇస్తున్నారని సమాధానం చెప్పడంతో దొర ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోవేరి సుబ్బారావు. పార్టీ సీనియర్ నాయకుడుబొర్రా సర్పంచ్ అప్పారావు. పార్టీ నాయకుడు రవీంద్ర. మండల క్లస్టర్ ఇంచార్జ్ పాంగి సందీప్. సీనియర్ నాయకుడు శివ. భీమన్న.శంకర్రావు. తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై వెంకటేశ్వరరావు



**కాకినాడ జూలై 28 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రౌతులపూడి మండలం ములగపూడి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రౌతులపూడి ఎస్సై వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై, విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, ఆకతాయిల వేధింపులు, సైబర్ నేరాలు, సోషల్ మీడియా మోసాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. పాఠశాల విద్యార్థులు నేటి బాలలు, రేపటి సమాజ పౌరులని పేర్కొంటూ, చట్టాలు, బాధ్యతలపై అవగాహన ఉండేలా విద్యా వ్యవస్థలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# తమ అధినేత పై అభిమానాన్ని చాటుకున్న పేడాడ

- ఆమదాలవలసలో మహిళలకు హరిహర వీరమల్లు సినిమా ఫ్రీ స్పెషల్ షో
- వేయించిన జనసేన నియోజకవర్గ ఇన్చార్జి పేడాడ రామ్మోహన్
- భారీ ఎత్తున తరలివచ్చిన మహిళలు
- ఆహ్లాదకరమైన వాతావరణంలో సినిమాను వీక్షించిన మహిళలు
- పేడాడ కు ఆనందంతో కృతజ్ఞతలు తెలిపిన అభిమానులు
- సనాతన ధర్మం పై ప్రతీఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నదే ఉద్దేశ్యం








**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** ఇటీవల సనాతన ధర్మాన్ని ప్రతిబింబించేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం విడుదలై ఘన విజయం సాధించింది. ఈ సందర్భంగా ఆమదాలవలస నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు నియోజకవర్గంలోని మహిళల కోసం ప్రత్యేక షోను స్థానిక ఆముదాలవలస పట్టణంలోని శ్రీదేవి థియేటర్లో ఉచితంగా ప్రదర్శన చేపట్టారు. ఫలితంగా భారీ ఎత్తున మహిళలందరూ ఆహ్లాదకరమైన వాతావరణంలో చిత్రాన్ని చూసి ఆనందించారు. ఇటువంటి అవకాశాన్ని కల్పించినందుకు మహిళలందరి తరఫున పేడాడ రామ్మోహన్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని కాపాడటంలో దేశ మహిళలదే కీలకపాత్రగా భావించి, మహిళలందరికీ ఈ చిత్రం ద్వారా పవన్ కళ్యాణ్ హిందుత్వం , సనాతన ధర్మం కోసం చేసే పోరాటం గుర్తు చేసేందుకు ఈరోజు ఈ చిత్రం వారికి ఉచితంగా అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. వారిని కూడా ఈ విషయంలో భాగస్వామ్యం చేయాలన్న ధ్యేయంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. సినిమా అనంతరం మహిళలందరితోను చిత్రం మీద స్పందనను అడిగి తెలుసుకున్నారు.

# శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఇ)లో ఆరు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ డ్యుయల్ డిగ్రీ ప్రోగ్రాం

**జూలై 28 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తిరుపతి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.ఉమ మరియు స్వీడన్‌కు చెందిన బ్లెకింగే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీటిఎచ్) అంతర్జాతీయ డైరెక్టర్ శ్రీ గురుదత్ వెల్పులా కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఇ)లో ఆరు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ డ్యుయల్ డిగ్రీ ప్రోగ్రాం (3ం1ం2) పునరుద్ధరణ ఒప్పందాన్ని మారచుకున్నారు. బీటెక్ డ్యుయల్ డిగ్రీ ప్రోగ్రాం నిర్వహించేందుకు 2018లో రెండు విశ్వవిద్యాలయాలు మొదటగా ఒప్పందం చేసుకున్నాయి. అదనంగా, ప్రొఫెసర్ ఉమ మరియు శ్రీ గురుదత్ వెల్పులా పలు విద్యా సహకార అంశాలపై చర్చించారు. ఇందులో అధ్యాపకుల మార్పిడి, అక్టోబర్‌లో భారత్‌కు బీటిఎచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెన్రిక్ జాన్సన్ సందర్శన, విద్యార్థినులకు బీటిఎచ్‌లో ఒక సెమిస్టర్ చదివే అవకాశం వంటి అంశాలు చర్చకు వచ్చాయి. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజని, డీన్ ప్రొఫెసర్ పి.విజయలక్ష్మి, ఇంటర్నేషనల్ రిలేషన్స్ అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ ఆర్.ఉష కూడా పాల్గొన్నారు. ఈ ఆరు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం కింద విద్యార్థులు బీటిఎచ్‌లో ఎంటెక్ కొనసాగించే అవకాశముండగా, అవసరమైతే బీటెక్ పూర్తయ్యాకే నిష్క్రమించవచ్చు. శ్రీ గురుదత్ వెల్పులా బీటిఎచ్ డ్యుయల్ డిగ్రీ ప్రోగ్రాంలో చేరిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో కూడా సమావేశమయ్యారు. డీన్ ప్రొఫెసర్ పి.విజయలక్ష్మి మాట్లాడుతూ రెండవ కౌన్సెలింగ్ తేదీలను




త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

# బాపట్ల జిల్లాలో అర్ధవార్షిక నేర సమీక్ష

ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు ఎస్పీ ప్రశంస పత్రాలు

నూతన సాంకేతికంతో నేరాల నియంత్రణకు దిశానిర్దేశం

**బాపట్ల జూలై 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలోని పోలీస్ అధికారులతో అర్ధవార్షిక నేర సమీక్ష సమావేశాన్ని సోమవారం బాపట్ల ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశానికి జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ అధ్యక్షత వహించారు. గత ఆరు నెలల క్రైంకు సంబంధించి కేసుల విచారణ పురోగతి, తదితర అంశాలపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు విధుల్లో ప్రజల విశ్వాసం పెరిగేలా, నేరాలపై సమగ్ర కట్టడి కావాలని తెలిపారు . డ్రోన్‌లు, సీసీ కెమెరాలు, సైబర్ టూల్స్ వంటివి వినియోగించి అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెంచాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రాత్రి గస్తీ విధులను మరింత పటిష్టం చేయాలని చెప్పారు. గంజాయి వంటి మత్తు పదార్థాల రవాణా, వినియోగంపై ఉక్కుపాదం మోపాలని, కేసులు నమోదయ్యాక పునరావృతం కాకుండా బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోర్టు హాజరుల విషయంలో వర్చువల్ విధానాన్ని అనుసరించడంతో సమయాన్ని, ఖర్చులను తగ్గించవచ్చని తెలిపారు. ప్రజలకిచ్చే సేవలే యూనిఫాం విలువను పెంచుతాయన్నారు. ఉత్తమ ప్రతిభతో ప్రశంసలు అందుకున్న అధికారులు:లోక్ అదాలత్‌లో అత్యధిక కేసులు పరిష్కరించిన అద్దంకి సీఐ సుబ్బరాజు, బాపట్ల పట్టణ ఇన్‌స్పెక్టర్ రాంబాబు, బాపట్ల రూరల్ పరిధిలో లోక అదాలత్ కేసుల పరిష్కారంలో ప్రతిభ కనబరిచిన సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, ప్రాపర్టీ రికవరీలో రేపల్లె పట్టణ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున రావు, మార్టూరు ఇన్‌స్పెక్టర్ శేషగిరిరావు, చీరాల వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్




సుబ్బారావు, వేమూరు సీఐ ఆంజనేయులు, రేపల్లె రూరల్ సీఐ సురేష్‌బాబు లు ప్రశంసలు పొందారు. అలాగే కోర్టు కానిస్టేబుల్ కిరణ్ (మార్టూరు), శివయ్య (బాపట్ల రూరల్), నాగేశ్వరరావు (చిన్న గంజాం), కరీముల్లా (రేపల్లె పట్టణం), నాగార్జున (బల్లికురవ)లకు ఎస్పీ ప్రశంస పత్రాలు అందజేశారు.

# మోసం చేయడం చంద్రబాబు నైజం.. .కూటమి ప్రభుత్వ హామీలన్నీ గాలి కబుర్లే

.. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి..

పధ్నాలుగు నెలలు అయినా హామీలను అమలు చేయరా?

ఏడాది కాలంలోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత..

**పాతపట్నం జూలై 28 ప్రజా జ్యోతి న్యూస్.** మోసం చేయడం చంద్రబాబు నైజమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యురాలు , మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. సోమవారం పాతపట్నం మండలం సీది గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ. చంద్రబాబూస్ రీకాలింగ్ మ్యానిఫెస్టో కార్యక్రమంపై నిర్వహించిన రచ్చబండ సమావేశంలో పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి వైఎస్ఆర్ సిపి మండల ,గ్రామనాయకులు కార్యకర్తల తో కలసి పాల్గొన్నారు .సమావేశ అనంతరం గ్రామంలో పర్యటించారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంపై ప్రజల మొబైల్ ఫోన్ లలో క్యూ ఆర్ కోడ్ ను డౌన్ లోడ్ చేయించి ,స్కాన్ చేపించి కూటమి ప్రభుత్వ మోసాలను వివరించారు. ఈ సందర్భంగా రెడ్డి శాంతి మాట్లాడుతూ గత వైఎస్ఆర్ సిపి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని,అదే విధంగా ఎన్నికలకు ముందు చంద్రబాబు ,కూటమి నేతలు సూపర్ సిక్స్ తో పాటువు143 హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి పధ్నాలుగు నెలలు అవుతున్నా హామీలను అమలు చేయకపోవడాన్ని వివరించారు. ప్రజా సంక్షేమం ఒక్క జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్య పడుతుందన్నారు. గత ముఖ్యమంత్రి ఎన్నికల మ్యానిఫెస్టో ను ఒక పవిత్ర గ్రంధంలా భావించి హామీలన్నింటినీ అమలు చేయగా, నేడు చంద్రబాబు ఎన్నికల మ్యానిఫెస్టో అమలుపై దృష్టి సారించడంలేదన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు,




పవన్ కళ్యాణ్ లు త్రికరణ శుద్ధితో సంతకాలు చేసిన బాండ్లను ప్రజలకు ఇచ్చారని, అధికారంలోకి వచ్చి పధ్నాలుగు నెలలు దాటుతున్నా బాండ్లలో పేర్కొన్న ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయలేదన్నారు. అంబేద్కర్ ను చూస్తే రాజ్యాంగం,అబ్దుల్ కలాం ను చూస్తే రాకెట్లు,ఉప గ్రహాలు స్మరణ కు వచ్చినట్లు చంద్రబాబును చూస్తే దగా,నయవంచన, మోసం గుర్తుకు వస్తాయన్నారు. కూటమి ప్రభుత్వ వైపల్యాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. నూతన పెన్షన్ రాలేదని వృద్ధులు, ఉద్యోగం కానీ.. నిరుద్యోగ భృతి రూ 3 వేలు ఇవ్వలేదని నిరుద్యోగులు, 50 ఏళ్లకే పెన్షన్ అని చెప్పి మోసగించారంటూ బడుగు, బలహీన వర్గాలు, రెండవ ఏడాది ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నా రైతు భరోసా అందివ్వలేదని రైతన్నల గోడు.. రెడ్డి శాంతి ఎదుట ఆవేదన వ్యక్తం చేసిన పాసిగంగుపేట గ్రామ ప్రజలు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తామర గ్రామానికి వెళ్లిన రెడ్డి శాంతి తో గ్రామ మహిళలు,రైతులు, నిరుద్యోగులు వారి గోడును వెళ్లబోసుకున్నారు. కొత్త పక్కా గృహాలు,కొత్త పెన్షన్లు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు




ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు కల్పిస్తామని లేదా నిరుద్యోగ భృతి క్రింద నెలకు రూ 3 వేలు అందిస్తామని చెప్పిన కూటమి నేతలు ఆ హామీని మరిచారని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తంచేశారు. రెండవ ఏడాది ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నా రైతు భరోసా అందివ్వలేదని, ఏ పంటలకూ గిట్టుబాటు ధరలు లేక ఎన్నో కష్టాలను ఎదుర్కొంటున్నామంటూ రైతన్నలు నేతల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో విద్యార్థులకు నాణ్యమైన బ్యాగులు, మధ్యాహ్న భోజనం అందేదని, కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన స్కూల్ బ్యాగులు నెలలోపే చిరిగిపోయాయని విద్యార్థుల తల్లిదండ్రులు వివరించారు. గత జగన్ ప్రభుత్వం ఇంటికే వచ్చి అన్ని సంక్షేమ పథకాలను అందించేదని, చంద్రబాబు మోసపు మాటలు నమ్మి నమ్మి మోసపోయా మంటూ గ్రామస్థులు రెడ్డి శాంతి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్ గేదెల సూర్యం ఏనుగుతల సూర్యం, మద్దు తాతయ్య మాస్టారు, బొంగు శ్రీరాములు, పాసిగంగుపేట సర్పంచ్,మండల వైసీపీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు..

## ప్రజా సంక్షేమం కోసమే కూటమి పాలన

- పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు
- కూటమి పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం
- మండల ఉపాధ్యక్షులు , యూనిట్ ఇంచార్జి బాడాన శేషగిరి



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని మండల ఉపాధ్యక్షులు , యూనిట్ ఇంచార్జి బాడాన శేషగిరి అన్నారు. ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి. యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న నేపథ్యంలో పొందూరు మండలం కృష్ణాపురం గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఏడాది కాలంలో కూటమి అందించిన సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల , మత,ప్రాంతీయ విభేదాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాల్ని అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని తెలిపారు. ఎన్నడూ లేని విధంగా చరిత్రలో నిలిచిపోయేలా ఎన్నికలో ఇచ్చిన మాట ప్రకారం ఒక్కసారిగా పెంచిన ఫించన్లు లబ్దిదారులకు అందించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని కొనియాడారు. ఆమదాలవలస నియోజకవర్గంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తూ స్థానిక ఎమ్మెల్యే,రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ప్రజల మన్ననలను పొందుతున్నారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబాల శ్రీనివాస రావు , బాబూ రావు ,బాలకృష్ణ ,టీడిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారుద

## అనంతగిరి బొడ్డ చెట్లు కాలనీలో ఇంటింటి ప్రచారం పాల్గొన్న దోన్నుదొర.



**అనంతగిరి మండలం జూలై 28. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** మండల కేంద్రమైన అనంతగిరి బోడ్డచెట్టుకాలనీ. ఎమ్మార్వో కాలనీలలో సోమవారం నాడు పార్టీ అధ్యక్షులు సోవేరి సుబ్బారావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఇంటింటి ప్రచారం చేసి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అందుతున్నపథకాల యొక్క వివరాలనుఅడిగి తెలుసుకున్నారు. పథకాలు ప్రతి ఒక్కరు సక్రమంగా వినియోగించుకోవాలని నాయకులు సూచించారు. కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ అరకు ఇంచార్జ్. ఆర్టీసీ జోనల్ చైర్మన్ సోమవారంనాడు పాల్గొని నేరుగా ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని సంక్షేమ పథకాలు వినియోగించుకుని అభివృద్ధి బాటలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సర్పంచ్ అప్పారావు. రవీంద్ర. శివ.అధ్యక్షుడు సుబ్బారావు. మండల క్లస్టర్ ఇంచార్జి సందీప్. శంకర్రావు. భీమన్న.గంగన్న. సాంబ తదితరులు పాల్గొన్నారు.

## దత్తత యువకుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న కలెక్టర్ మురళి




**బాపట్ల జులై 28 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** చెరుకుపల్లి మండలం తూర్పుపాలెం గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు, కోనేటి నరసింహారావు, కోనేటి చింతయ్య, ఉప్పు లక్ష్మయ్యలు, సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళిని కలిసి ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ ముగ్గురినీ పీఫోర్ కార్యక్రమం కింద దత్తత తీసుకుని వారి భవిష్యత్‌కు అండగా నిలుస్తున్న కలెక్టర్, స్వయంగా లెర్నింగ్ లైసెన్సులను అందజేశారు. లైసెన్సుతో పాటు వారు ఆటోలు కొనుగోలు చేసి జీవనోపాధి సంపాదించేందుకు ఒక్కొక్కరికి 65 వేల నగదు ఆర్థిక సహాయం ప్రకటించారు. మిగిలిన అవసరమైన మొత్తాన్ని బ్యాంకుల రుణాల ద్వారా మంజూరు చేయించేందుకు సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు చేపట్టారు. ప్రభుత్వ పాలనలో మానవీయత ఎలా ఉండాలో కలెక్టర్ మురళి చూపిస్తున్న విధానం ఆదర్శంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు. సేవా దృక్పథంతో నిరాధార కుటుంబాలకు అండగా నిలుస్తున్న కలెక్టర్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మాయి కోసం స్నేహితుని పొడిచిన నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష



**అన్నమయ్య జిల్లా జూలై 28 (ప్రజా జ్యోతి)** హత్యాయత్నం కేసులో నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష విధిస్తూ మదనపల్లె 7త్ ఏడిజె కోర్టు జడ్జి శ్రీలత సోమవారం తీర్పు చెప్పారు. ఇందుకు సంభందించి పుంగనూరు సీఐ సుబ్బారాయుడు, మదనపల్లె ఏపీపి జయ నారాయణరెడ్డి లు తెలిపిన వివరాల మేరకు. చిత్తూరు జిల్లా, పుంగనూరు పట్టణం, నక్కబండకు చెందిన తోటి రాజేష్(26) అదే ఊరికి చెందిన ఫరూక్ గ్రామానికి చెందిన ఓకే అమ్మాయిని ప్రేమించారు. దీంతో ఇరువురు అమ్మాయి కోసం 2022లో కొట్టుకున్నారు. రాజేష్ తన వద్ద ఉన్న కత్తితో ఫరూక్ ను పొడిచి హత్యా యత్నానికి పాల్పడడంతో అప్పటి ఎస్ఐ నిందితుడు రాజేష్ ను అరెస్ట్ చేశాడు. ఈ కేసును మదనపల్లె 7త్ ఏడిజే కోర్టు పూర్వాపరాలని విచారించి, నిందితుడిపై నేరం రుజువు కావడంతో జడ్జి పదేళ్ల జైలు శిక్ష, రూ.30,000జరిమాన విధిస్తూ తీర్పు చెప్పారని తెలిపారు.

## నా పొలం కబ్జా దారుల నుండి విడిపించండి.



**జూలై 28( ప్రజా జ్యోతి రిపోర్టర్ )** నంద్యాలలో భూఅక్రమాలకు పాల్పడుతున్న దళారులపై అధికారులు కఠన చర్యలు తీసుకోవాలని నంద్యాలకు చెందిన భాదితురాలు లక్ష్మీ దేవి ఆలియాస్ ఫాతిమా కోరారు. ఫాతిమా కు తన భర్త మహబూబ్ బాష పెద్దల నుంచి వచ్చిన భూమిని కొందరు వ్యక్తులు తప్పుడు రిజిస్ట్రేషన్ చేసి ఇబ్బందులు పెడుతున్నారని ఆమె తెలిపారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 82 లో 2 ఎకరాల 28 సెంట్ల భూమి ఫాతిమా కు ఉంది. ఈ పొలానికి సంబంధించి ఫాతిమా కుటుంబ సభ్యులు ముగ్గురికి చెందాలని ఆమె తెలిపారు. ఇందులో తన వాటా మధ్యవర్తులు ఫేక్ డాక్యుమెంట్లతో తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించారని ఆమె తెలిపారు. ఈవిషయంలో నంద్యాల తాలూకా పోలీసులు స్టేషన్లో కేసు నమోదు అయ్యిందన్నారు. పోలీసులు, మత పెద్దలు సహకరించి తనకు ఏదో విధంగా న్యాయం చేయాలని ఆమె కోరారు. బైట్. ఫాతిమా. భాదితురాలు.

# ప్రమాదకర స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి.

**పోడూరు /పెనుగొండ, జులై 28,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని సిపిఎం పార్టీ పశ్చిమగోదావరి జిల్లా సెక్రటేరియట్ సభ్యుడు కేతా గోపాలన్ అన్నారు. స్మార్ట్ విద్యుత్ మీటర్లను రద్దు చేయాలని కోరుతూ పెనుగొండ మండల కేంద్రంలో ప్రచారం చేశారు. విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరణ చేయడం ద్వారా కార్పొరేట్లకు కట్ట పెట్టడానికి చేస్తున్న కుట్రలో ఇది ఒక భాగమన్నారు. ముందుగానే డబ్బు చెల్లించి కరెంట్ రీఛార్జి చేయించుకోవడం పై విమర్శిస్తూ అధికారంలోకి వస్తే చార్జీలు పెంచబోమని, తగ్గిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కిందని అన్నారు. ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లు పగలగొట్టండని, చెప్పిన లోకేష్ ఇప్పుడు మౌనం వహించారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రజల పక్షాన లేక సంపన్నుల పక్షాన అనేది స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పెరిగి వస్తున్న కరెంటు బిల్లులు చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని లేకపోతే విద్యుత్ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకుపోతామని తెలిపారు. పెనుగొండ పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన స్మార్ట్ మీటర్ల ర్యాలీ పెనుగొండ పురవీధుల గుండా, ప్రజలను కలుస్తూ స్మార్ట్ మీటర్లు బిగించడానికి ఎవరైనా వస్తే తిరస్కరించాలని ప్రజలకు తెలియజేస్తూ కార్యక్రమం నిర్వహించారు దీనిలో జిల్లా కమిటీ సభ్యులు ఎస్ వెంకటేశ్వర్ రావు, మండల కార్యదర్శి షేక్




పాదుషా, గ్రామ కార్యదర్శి నాగిశెట్టి గంగారావు, మాదాసు నాగేశ్వరరావు, గుడిమెట్ల వరహాల్ రెడ్డి, కుడిపూడి గోపాలకృష్ణ, పాల ఏడుకొండలు, తాతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు మోసాలు.. ప్రజలకు శాపాలు

ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడాన్ని ప్రజల్లో ఎండగడుతూ...

రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో.. చంద్రబాబు మ్యానిఫెస్టోను గుర్తుకు తెస్తూ

రాయచోటి పట్టణంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ- చంద్రబాబూస్ రీకాలింగ్ మ్యానిఫెస్టో కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీకాంత్ రెడ్డి

మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లె ప్రాంతంలో బాబు షూరిటీ- మోసం గ్యారెంటీ- చంద్రబాబూస్ రీకాలింగ్ మ్యానిఫెస్టో కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, పట్టణ అధ్యక్షుడు నవాజ్, స్థానిక కౌన్సిలర్లు ఇర్ఫాన్, రౌనక్ ,నాయకులుతో కలసి పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి జూలై 28 (ప్రజా జ్యోతి)** చంద్రబాబు మోసాలు ప్రజలకు శాపాలుగా మారాయని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి మున్సిపల్ పరిధి లోని కొత్తపల్లె ప్రాంతంలోని వార్డులలోని నూరాని మసీదు,మహమ్మద్ పురా మసీదు, బడీకరీమియా మసీదు ప్రాంతాల వీధులలో బాబు షూరిటీ- మోసం గ్యారెంటీ- చంద్రబాబూస్ రీకాలింగ్ మ్యానిఫెస్టో కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, పట్టణ అధ్యక్షుడు నవాజ్, స్థానిక కౌన్సిలర్లు ఇర్ఫాన్, రౌనక్ ,నాయకులు తో కలసి పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఆయా వీధులలో శ్రీకాంత్ రెడ్డి పర్యటించి ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడాన్ని ప్రజల్లో ఎండగట్టారు .రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో.. చంద్రబాబు మ్యానిఫెస్టోను గుర్తుకు తెచ్చారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంపై ప్రజల మొబైల్ ఫోన్ లలో క్యూ ఆర్ కోడ్ ను డౌన్ లోడ్ చేయించి ,స్కాన్ చేపించి కూటమి ప్రభుత్వ మోసాలను వివరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూఎన్నికల్లో ప్రజలను మోసగించేందుకు ఇచ్చిన హామీలైన అన్నదాత సుఖీభవ, నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, ఉచిత బస్సు పథకాలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు వైఎస్సార్ సీపీ నాయకులు ప్రజలకు వివరించాలన్నారు.

**హమారా గల్లీకు శ్రీకాంత్ రెడ్డి సార్ ఆయే ఉల్లాసంగా..ఉత్సాహంగా కొనసాగిన శ్రీకాంత్ రెడ్డి పర్యటన...**



మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పర్యటించిన కొత్తపల్లె ప్రాంతంలోని వీధులలో ప్రతి ఇంటిలో కొత్త ఉత్సాహం కనిపించింది. రాయచోటి ని జిల్లా కేంద్రం చేసి, పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేసిన నాయకుడిని తిరిగి కలిసిన ఆనందం, కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ముస్లిం మైనారిటీలు, యువత, మహిళలు, వృద్ధులు వర్గ భేదం లేకుండా అందరూ శ్రీకాంత్ రెడ్డి ని ఆత్మీయంగా పలకరించారు. అచ్చా ఆద్మీ జగనన్న అని పేర్కొన్నారు. వైఎస్ఆర్ సిపి హయాంలో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలును , పట్టణం లో వంద పడకల ఆసుపత్రి,ఆర్ టి సి బస్ స్టాండ్ విస్తరణ, మున్సిపల్ సభా భవనం, డైట్ మున్సిపల్ పార్క్,రైతు బజార్, నగర వనం, పాఠశాలల అభివృద్ధి, ఉర్దూ మీడియంతో కూడిన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, పట్టణంలో రహదారుల అభివృద్ధి, ఠానా- చెన్నముక్కపల్లె రింగ్ రోడ్డు సర్కిల్ వరకు నాలుగు వరుసల రహదారి అభివృద్ధి, గుణ్ణికుంట్ల రోడ్ తదితర అభివృద్ధి పనులును, స్టేడియం, పట్టణ పేదల కోసం 6 వేల మందికి నారాయణ రెడ్డి పల్లె వద్ద జగనన్న కాలనీలో పక్కా



గృహాలు మంజూరు తదితర అభివృద్ధి పనులు జరిగాయని శ్రీకాంత్ రెడ్డి ఎదుట మైనారిటీ ప్రజలు గుర్తుకు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కొలిమి హారూన్ బాష, జాఫర్ అలీ ఖాన్, సీనియర్ నాయకులు జాకీర్, , కౌన్సిలర్లు కొలిమి ఛాన్ బాష, ఫయాజ్ అహమ్మద్, సాదక్ అలీ, షబ్బీర్, గౌస్ ఖాన్, ఆల్తాఫ్,జాఫర్ అలీఖాన్, అన్నా సలీం,అబుజర్, రియాజుర్ రెహమాన్,తాజ్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, శశిధర్ రెడ్డి, సుగవాసి శ్యామ్, నియోజక వర్గ మేధావుల ఫోరం అధ్యక్షుడు జానం రవీంద్ర యాదవ్, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్, రోటరీ హుసేన్, నవాజ్ క్రిష్, అమీర్, ఇనాముల్లా,ఖాదర్ వలీ,ఖలీల్,అజ్మతుల్లా ఖాన్,కో ఆప్షన్ ఖాదర్ వలీ,ఫైరోజ్ ,సాధక్ అలీ, అంజాద్ అలీ,ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు చేసిన కలెక్టర్

కృత్రిమ కొరత సృష్టిస్తే ఖబడ్దార్.. రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే ఉపేక్షించేది లేదు

దుకాణాల లైసెన్సుల రద్దుకూ వెనుకాడం జిల్లాలో సమృద్ధిగా ఎరువులు, పురుగుమందులు

అందుబాటులో 30,332 మెట్రిక్ టన్నుల ఎరువులు నానో యూరియాను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం

ప్రకృతి సేద్యం దిశగా అన్నదాతలను మళ్లిస్తున్నాం పెట్టుబడిని తగ్గించి ఆదాయ వృద్ధికి కృషిచేస్తున్నాం

జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మి షా

**కంచికచర్ల, జూలై 28 (ప్రజాజ్యోతి)** ఎన్టీఆర్ జిల్లాలో ఖరీఫ్ వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నవేళ సమృద్ధిగా ఎరువులు, పురుగు మందులు ఉన్నాయని.. ప్రస్తుతం 9,976 మెట్రిక్ టన్నుల యూరియా, 2,457 మెట్రిక్ టన్నుల డీఏపీ, 1,157 మెట్రిక్ టన్నుల ఎంవోపీ, 14,197 మెట్రిక్ టన్నుల ఎన్పీకే ఇలా మొత్తం దాదాపు 30,332 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎరువులు, పురుగుమందులకు సంబంధించి కృత్రిమ కొరత సృష్టించి, అన్నదాతలను గందరగోళానికి గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని, దుకాణాల లైసెన్సులు రద్దుచేస్తామని హెచ్చరించారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ కంచికచర్లలో శ్రీ కనకదుర్గ ఎరువులు, పురుగుమందుల దుకాణం, గోదాముతో పాటు మన గ్రోమోర్ ఎరువులు, పురుగుమందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌తో పాటు ఫిజికల్ స్టాటస్‌ను ఆన్‌లైన్ రికార్డులతో సరిపోల్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఎరువుల సరఫరాపై అప్రమత్తంగా ఉన్నామని, క్షేత్రస్థాయిలో ఆర్‌డీవోలు, తహసీల్దార్లు తనిఖీలు చేస్తున్నారని పేర్కొన్నారు. కృత్రిమ కొరతను సృష్టించడం, ఎరువులను అధిక ధరలకు అమ్మడం, అడిగిన ఎరువును కాకుండా వేరే ఎరువును ఇవ్వడం వంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవని, ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదులూ రాలేదని, ఒకవేళ రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే సహించేది లేదని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. ఎరువులు, పురుగు మందులపై ఫిర్యాదులు లేదా సమాచారం అందించేందుకు కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు.

**విచ్చలవిడి వినియోగంపై అవగాహన కల్పిస్తున్నాం:**

రసాయన ఎరువుల విచ్చలవిడి వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై రైతులకు అవగాహన కల్పించి ప్రకృతి సాగు విధానాలు దిశగా వారిని మళ్లిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ (జెడ్‌బీఎన్‌ఎఫ్) వల్ల సాగు ఖర్చులు తగ్గడంతో పాటు అధిక రాబడులు, ఆదాయాలు వస్తాయన్నారు. ఇష్టమొచ్చినట్లు రసాయన ఎరువులు ఉపయోగిస్తే భూ సారం క్షీణిస్తుందని, పర్యావరణానికీ ముప్పు ఏర్పడుతుందని ఈ నేపథ్యంలో రసాయన ఎరువుల వినియోగాన్ని 15-20 శాతం వరకు తగ్గించేందుకు, పీఎం ప్రణమ్ పథక లక్ష్యాలను చేరుకునేందుకు సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందన్నారు. నానో యూరియా వల్ల ఎరువు సామర్థ్యంతో పాటు సగానికి సగం ఆదా జరుగుతుందని, అందుకే ఈ నానో యూరియా వినియోగాన్ని పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో అగ్రీ టెక్‌ను, అధికా ఆదాయాలు వచ్చే ఉద్యాన పంటలను కూడా







ప్రోత్సహిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. కలెక్టర్ వెంట నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, అగ్రి ఏడీ శ్రీనివాస్, ఏవో విజయ్ కుమార్, తహసీల్దార్ నరసింహారావు తదితరులు ఉన్నారు.

## మదనపల్లె బాబూ కాలనీలో పోలీసుల కార్డెన్ సర్చ్



**అన్నమయ్య జిల్లా జూలై (ప్రజా జ్యోతి)** అన్నమయ్యా జిల్లాలోని మదనపల్లె బాబూ కాలనీలో సోమవారం వేకువ జామున పోలీసులు కార్డెన్ సర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాలతో డిఎస్పీ మహేంద్ర డివిజన్ లోని సీఐ, ఎస్ఐలు మరియు పోలీస్, ఎస్టియఫ్ బృందాలతో ఇల్లిళ్లు గాలించి తనిఖీలు జరిపారు. బయట వ్యక్తులు, అనుమానితులు, రికార్డులు లేని వాహనాలను పెద్ద ఎత్తున పట్టుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ. సారా, గంజాయి ఇతర అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడానికి పోలీస్ బృందాలతో కార్డెన్ సర్చ్ నిర్వహించామని డిఎస్పీ తెలిపారు. మరిన్ని వివరాలను మీడియా సమావేశంలో వెల్లాడిస్తామని డిఎస్పీ చెప్పారు.

## మానవత్వం చాటుకున్న ఫాస్ట్ న్యూస్ చైర్మన్

పెద్దపల్లి శేఖర్ గారి పర్సనల్ పిఎస్ఓ వినోద్ కుమార్..

అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసిన పిఎస్ఓ వినోద్ కుమార్..




**రాయచోటి జూలై 28 (ప్రజాజ్యోతి)** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని ఫాస్ట్ న్యూస్ కార్యాలయంలో ఫాస్ట్ న్యూస్ చైర్మన్ పెద్దపల్లి శేఖర్ గారి పర్సనల్ పీఎస్ఓగా పనిచేస్తున్న వినోద్ కుమార్ అత్యవసర పరిస్థితుల్లో ఒకరికి రక్తదానం చేయడం జరిగింది.టి. సుండుపల్లి మండలం మడితాడు గ్రామానికి చెందిన చిన్నప్ప వయస్సు 56 రాయచోటి కృష్ణ హాస్పిటల్లో అనారోగ్యంతో అడ్మిట్ అయి చికిత్స పొందుతున్న ఆయనకు పాజిటివ్ రక్తం అత్యవసరం అవడంతో వాలంటరీగా రక్తం ఇవ్వడానికి పిఎస్ఓ వినోద్ కుమార్ ముందుకు రావడం జరిగింది. దీంతో వారు పీఎస్ఓ వినోద్ కుమార్ కు ధన్యవాదాలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు.

## -4 మోడల్ లో గ్రామం అభివృద్ధి

తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జ్ కసినేని మహేంద్ర నాయుడు



**రాయచోటి జూలై 28 (ప్రజాజ్యోతి)** స్వర్ణాంధ్ర-2047 విజన్ లో భాగంగా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబు నాయుడు -4 మోడల్ కు శ్రీకారం చుట్టారు. సామాజిక బాధ్యత కింద ఆర్థిక గా ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది ధనికులు 20 శాతం మంది పేదలను ఆదుకునేలా -4 కార్యక్రమం రూపొందించారు. మార్గదర్శులు, బంగారు కుటుంబాల పేరుతో ఎంతో సదుద్దేశంతో రూపొందించిన కార్యక్రమంలో భాగ్య స్వాములు కావాలని , గ్రామ అభివృద్ధి కోసం సహకార అందించాలని గ్రామంలో ఉన్నత స్థానంలో ఉన్న వారు మరియు విదేశాల్లో ఉంటూ, బయట నగరాల్లో ఉంటూ గ్రామ అభివృద్ధికి సహకరించాలనుకునేవారికి పిలుపునిస్తున్నాను... ఏదైనా పల్లెను దత్తత తీసుకోవచ్చు అన్నారు. తమ స్థాయికి తగ్గినరీతిలో త్రాగునీటి కల్పన కోసం ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడం వంటి సాయం అందించాలన్నారు. విద్యుత్ సదుపాయం కోసం సోలార్ విద్యుత్ ప్లాన్లు ఏర్పాటు చేయుచున్నారు. నిర్మాణాలు, మెటీరియల్ పై దాతల పేర్లు ప్రచురిస్తామని, దీనివల్ల మరింతమందికి స్ఫూర్తిగా పొందడానికి అవకాశం కలుగుతుందని తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జ్ కసినేని మహేందర్ నాయుడు తెలిపారు. సామాజిక సేవ పట్ల ఆసక్తి కలిగి, పేదలకు అండగా నిలవాలన్నారు.ం

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ అనంతపురం జిల్లా పర్యటనను విజయవంతం చేయండి



**గుంతకల్లు జూలై 28 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ సంస్థాగతంగా అభివృద్ధి నిర్మాణం కోసం రాయలసీమ జిల్లాలో పర్యటనలో భాగంగా రేపు అనగా జూలై 30 తేదీన బిజెపి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట నూతన అధ్యక్షులు పివిఎన్ మాధవ్ అనంతపురం జిల్లా కు విచ్చేస్తున్న సందర్భంగా గుంతకల్లు పట్టణ స్థానిక లక్ష్మీనారాయణ భవనం నందు స్థానిక బిజెపి నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో భారతీయ జనతా పార్టీ క్షేత్రస్థాయి పోలింగ్ బూత్ స్థాయిలో అభివృద్ధి నిర్మాణం చేస్తూ బలపడే విధంగా నాయకులకు,కార్యకర్తల మార్గదర్శనం చేసినందుకు అనంతపురం జిల్లాకి వస్తున్న టువంటి నూతన రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పర్యటనను విజయవంతం చేసేందుకు గుంతకల్లు పట్టణం లో ఉన్నటువంటి ముఖ్య నాయకులు రాష్ట్ర జిల్లా నాయకులు మండల అధ్యక్ష పదాధికారులు వివిధ మోర్చాల నాయకులు పోలింగ్ బూత్ అధ్యక్షులు మరియు క్రియాశీలక కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసముద్రం శ్రీదేవి, పట్టణ అధ్యక్షుడు వాసం రవిబాబు,జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కొలిమి రామాంజనేయులు,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సింగంశెట్టి విశ్వనాథ్,పట్టణ మాజీ ఉపాధ్యక్షులు జి. కృష్ణమూర్తి,నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు విజయ జ్యోతి పై దాడి

విజయ జ్యోతి పై జరిగిన దాడిని ఖండిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ గారి ఆదేశాల మేరకు మీడియా సమావేశం నిర్వహించిన రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డి సురేష్

**అన్నమయ్య జిల్లా జులై 28 (ప్రజాజ్యోతి)** ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు విజయ జ్యోతి పై జరిగిన దాడిని ఖండించిన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డి సురేష్ ఒక మహిళ అని చూడకుండా కులం పేరుతో దూషించిన కుల అహంకారులైన అగ్రవర్ణాల వారు కర్రలతో కొట్టి కాళ్లతో తన్ని చిత్రహింసలకు గురి చేస్తూ ఆమె ఎక్కడికి వెళ్లినా వెంటాడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్న అగ్రవర్ణాల వారుమాదిగలకు అన్యాయం చేశారని ప్రశ్నించిన మహిళపై దాడి చేస్తారా అని మండిపడ్డ దొడ్డి సురేష్ మహిళపై విచక్షణారహితంగా దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేసిన రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డి సురేష్ కేసు వెనక్కి తీసుకోకపోతే నిన్ను చంపుతామంటూ ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు విజయ జ్యోతిని బెదిరిస్తున్న మంగళి గోవర్ధన్,బోయ నాగరాజు వారి అనుచరులు.గుంతకల్లు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి చేతులు దులుపుకుంటే సరిపోదని నిందితులకు శిక్ష పడేలా చూడాలన్న దొడ్డి సురేష్ ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బాధితురాలికి న్యాయం చేసి నిందితులను రిమాండ్ కు పంపాలని రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డి సురేష్ డిమాండ్



లేనిపక్షంలో మా నాయకులు రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు గారు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ గారి ఆధ్వర్యంలో గుంతకల్లు పోలీస్ స్టేషన్ ను ముట్టడి చేస్తామన్న ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డి సురేష్.

# చారు మజుంధార్ స్ఫూర్తితో ఫాసిస్టు వ్యతిరేక పోరాటం చేయాలి:

## చార్మజుందార్ 53వ వర్ధంతి సభలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ శంకర్

**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్. వీరబాబు** నాడు ప్రత్తిపాడు మండల కేంద్రమైన ప్రత్తిపాడు లో సిపిఐ(యమ్.యల్) లిబరేషన్ పార్టీ చారు మజుందార్ 53వ వర్ధంతి సభను నిర్వహించింది. పార్టీ జిల్లా కార్యదర్శి వై అర్జున్ రావు అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వి శంకర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుగత బంగారు రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కామ్రేడ్ శంకర్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి దోపిడీదారులకి అనుకూలమైన ప్రభుత్వాలు సామాన్య ప్రజలపై జరుపుతున్న అణిచివేతలకు వ్యతిరేకంగా నిలిచి అనేకసార్లు నేలమట్టం చేయబడినా కూడా తిరిగి ప్రజల తరఫున పోరాడే బలమైన విప్లవ శక్తిగా ఆవిర్భవించింది. అందుకు కామ్రేడ్ చారు మజుందార్ చూపించిన దిశానిర్దేశమే కారణం. ఈరోజు బీహార్ తో మొదలుకొని దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో వారికి వ్యతిరేకంగా ఉన్న శ్రామిక వర్గ మైనారిటీ మహిళ దళిత ఆదివాసి ప్రజల ఓట్లను జాబితా నుంచి తొలగించి ఎన్నికలలో గెలిచేందుకు బిజెపి కుయుక్తులు పన్నుతోంది. ప్రజాస్వామ్యాన్ని చిదిమేసే మత పరమైన ఉన్మాదాన్ని ప్రేరేపిస్తున్న బిజెపి లాంటి ఫాసిస్టు శక్తులను ఎదుర్కొనేందుకు చారు మజుందార్ ని స్ఫూర్తిగా తీసుకొని పోరాడాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. పార్టీ కార్యదర్శి బుగత బంగారు రావు మాట్లాడుతూ బీహార్ లో బిజెపికి నితీష్ కుమార్ ఏ విధంగా సహాయపడ్డాడో అదేవిధంగా మన రాష్ట్రంలో చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు బిజెపికి సహకరిస్తున్నారు. ఈరోజు బీహార్ ప్రజలకు తలపెట్టిన నష్టం భవిష్యత్తులో మన రాష్ట్రానికి కూడా వస్తుంది. కాబట్టి ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని ఇటువంటి శక్తులను ఎక్కడున్నా తరిమికొట్టాలి అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉదయ్ కిరణ్,



గొడుగు సత్యనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు మానుకొండ లచ్చు బాబు, కే జనార్ధన్, వేమన, అప్పలరాజు, సీనియర్ నాయకులు రేచుకట్ల సింహాచలం లతోపాటు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కాకినాడ జిల్లా వివిధ మండలాల నుంచి వచ్చిన బ్రాంచ్ కార్యదర్శులు లోకల్ కమిటీ కార్యదర్శులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు కోసం కోనేటి వీధి ప్రజలు పోరాటం

**కలసపాడు ప్రజా జ్యోతి (జులై 28)** కలసపాడు గ్రామము కోనేరు వీధికి చెందిన గ్రామ ప్రజలము,ఈ సందర్భం సి. పి. యం. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్ మాట్లాడుతూ కోనేరు వీధి అనేది గత 30 సం?రాల నుండి . కోనుగోలు చేసి ఇల్లు కట్టు కొని శాస్వత గృహ నిర్మాణలు కలవు ఇంటి పన్ను, నీటి పన్ను, కరెంట బిల్లు చెల్లిం చే వారు అందు వలన ఈ వీధికి, గతంలో 15 అడుగుల రోడు నిర్వాణం చేశారు. ఈ రోడ్డు ప్రభుత్వం వారు మట్టి రోడ్డు వేసినారు . అప్పటి నుండి అదే రొడ్డు రాక పోకలు సాగిస్తున్నారు అయితే ఈమధ్య ఈ గ్రామమునకు చెందిన గర్రె ఎల్లాలు కుమారుడు గర్రె నారాయణ గ్రామమునకు చెందిన సర్వే నెంబర్ 231 ఈ వీధికి ఎదురుగా వున్న కోనేరు బావి (హ్నిరువులకు) సంబంధించినది, అక్కడే వేణు గోపాల స్వామి పురాతన శిలలు 'ఉండేవి. ఇతను ఈ స్థలం నాది అని రోడ్డు వేసుకోవడానికి ముదుకెళ్తే రహదారి (రస్తా) అడ్డంగించినారు. ఇతనికి ఈ స్థలంకు ఎలాంటి హక్కు దారుడు కారు మేము పంచాయితీనందు పన్నులు కట్టి, అక్కడ ప్రభుత్వం వారు గతం లో రోడ్డు వేసినారు అలాగే కులాయి పైప్ లైన్ వేసినారు అపుడు చెప్పని అభ్యంత్రం ఇపుడు రోడ్డు కు అడ్డుగా నిలుస్తున్నారు ఈ కోనేటి వీధిలో ఓసీ, బీసీ, మైనారిటీ లు నివసిస్తున్నారు తహసీల్దార్ మధురవాణి కి పై వివరాలన్నీ తెలియజేశారు అలాగే వినతి పత్రం అందజేయడం జరిగింది తహసీల్దార్ మేడం ఈ సమస్య ను పరిష్కరిస్తామని



తెలియజేయడం జరిగింది యం. పి. డి. ఓ. ఆఫీస్ లో మరియు పంచాయతీ సెక్రెటరీ సుజనా మేడం కు కూడా తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు కోనేటి వీధి ప్రజలు సిపిఎం కేవీపీస్ జకరయ్య సిపిఎం మండలం కార్యదర్శి సగిలి గురయ్య సిపిఎం నాయకులు షేక్ నాగూర్ వల్లి షేక్ హుసేన్ పీరా నతనేయులు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుడిమే సుదర్శన్ పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలోని వ్యవసాయ కార్యాలయంలో 93 లక్షల రూపాయలు కాజేసిన ఇద్దరు జేడీఏలు పై కఠిన చర్యలు తీసుకొని వారిని అరెస్టు చేయాలని

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం

**(ప్రజా జ్యోతి రిపోర్టర్) జులై 28** కర్నూలు జిల్లా కలెక్టర్ గారికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు 2016 మరియు 2019 సంవత్సరం కాలంలో జేడీఏగా ఉన్నటువంటి ఠాగూర్ నాయక్ ఉమామహేశ్వరమ్మ గార్లు మరియు రాజేష్ అనే వ్యక్తి మరి కొంతమంది కలిసి జాతీయ ఆహార భద్రతా మిషన్ యొక్క నిధులు 93 లక్షల రూపాయలు కాజేశారు దొంగ అకౌంట్లు దొంగ సంస్థను బోగస్ సంస్థలు సృష్టించి ప్రభుత్వ నిధులు దారి మళ్ళించారు ఈ సమస్యపై విచారణ కూడా జరిగింది దోషులుగా నిర్ధారణ అయ్యారు అయినా గాని ప్రభుత్వం చర్య తీసుకోలేదు వ్యవసాయానికి రైతులకు గ్రామీణ ప్రాంతాలకి ఉపయోగపడే ఈ 93 లక్షల రూపాయలను ఇతర వ్యక్తుల ఖాతాలోకి జమ చేశారు దీనిలో ఇద్దరు జేడీఏల పాత్ర ప్రత్యక్షంగా ఉన్నది అయినా కానీ ఇంతవరకు జిల్లా కలెక్టర్ గారు రాష్ట్ర ప్రభుత్వము వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు నామమాత్రంగా విచారణ చేసి వీరిని వదిలేశారు నిజంగా ఈ సంఘటనలో ఐదు మంది అధికారుల పాత్ర ఉన్నదని స్పష్టంగా తెలిసిన కూడా ఎందుకు చర్యలు తీసుకోలేదో అర్థము కావడం లేదు ప్రభుత్వ సొమ్మును జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే యదేచ్ఛగా దోపిడీ చేస్తున్న పక్కదారి పట్టిస్తున్న జిల్లా కలెక్టర్ గారి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు ఇంత జరిగిన సంఘటనకు జిల్లా కలెక్టర్ గారు,రాష్ట్ర ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసి వీరిపై చర్యలు తీసుకొని అరెస్టు చేయించాలి. వీరిని ఉద్యోగాల నుండి సస్పెండ్ చేయాలి ప్రభుత్వ పరంగా వీరికి వచ్చేటువంటి ఆర్థికపరమైన డబ్బులు కూడా రాకుండా అడ్డుకట్ట వేయాలి 93 లక్షల రూపాయలను ఠాగూర్ నాయక్ మరియు ఉమామకేశ్వరం గార్ల నుండి రికవరీ చేసి ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలి డిమాండ్ చేశారు ఈ సమస్యపై వెంటనే చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము జిల్లా కలెక్టర్ గారి భవనంలోనే లక్షలాది రూపాయలు మరియు కోట్లాది రూపాయలు దిగమించడానికి అధికారులు పన్నాగాలు పనిన కలెక్టర్ గారు పట్టించుకోవడం లేదు ఈ సంఘటన సుదూర ప్రాంతంలో లేదా మారుమూల ప్రాంతంలో జరగలేదు సాక్షాత్తు జిల్లా కలెక్టర్ గారి ఛాంబర్ కి సమీపంలోనే 93 లక్షల రూపాయల కుంభకోణం జరిగింది జిల్లా కలెక్టర్ గారి కార్యాలయంలోనే ఇంత పెద్ద కుంభకోణం జరిగిన పట్టించుకోలేదు ఇతర ప్రాంతాల్లో మండల కేంద్రాల్లో లేదా నియోజకవర్గ కేంద్రాల్లో కేంద్రాల్లో ఇంతకన్నా ఎక్కువ జరిగితే కూడా పట్టించుకునే నాధుడే లేదు అంటే దీనిని బట్టి ఇంత పెద్ద కుంభకోణం జరిగిన అంటే దాదాపు కోటి రూపాయలు కుంభకోణం జరిగిన కలెక్టర్ గారు చర్యలు తీసుకోలేదంటే పరిపాలన ఏ విధంగా నడుస్తు వున్నదో అర్థమవుతున్నది కలెక్టర్ గారి కార్యాలయంలోనే అవినీతిపరులకు అడ్డుకట్ట వేసేవారు లేరు అంటే కింది స్థాయిలో ఏ విధంగా ఉంటుందో దీనిని బట్టి పరిపాలన స్పష్టంగా అర్థం అవుతున్నది ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఈ సమస్య పరిష్కారమయ్యే వరకు రైతులను సమీకరించి పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నేడు కర్నూలుకు రాక:

బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ



**(ప్రజా జ్యోతి రిపోర్టర్) జులై 28** కర్నూలుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. రాయలసీమ జిల్లాల పర్యటనలో భాగంగా ఆయన కర్నూలు కు రానున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ తెలిపారు. ఉదయం ఛాయ్ పే చర్చ, మధ్యాహ్నం భారీ ర్యాలీ అనంతరం విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం లో పాల్గొంటారు. రాష్ట్ర అధ్యక్షుడి పర్యటనలో బీజేపీ లో చేరికలు ఉన్నాయని తెలిపారు.

## శీలం వారి పల్లె దళితవాడలో పర్యటించిన సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు



**బద్వేల్ జూలై 28 (ప్రజా జ్యోతి న్యూస్)** భారత కమ్యూనిస్టు పార్టీ బద్వేల్ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఈరోజు శీలం వారి పల్లె దళితవాడలో పర్యటించారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి పెద్దుల్లపల్లి బాలు మాట్లాడుతూ. అక్కడ ప్రధానంగా డ్రైనేజీ కాలువలు క్లీన్ చేయకపోవడం కారణంగా డ్రైనేజీ వాటర్ ఎటు పోనటువంటి పరిస్థితి నెలకొందన్నారు డ్రైనేజీ ఇండ్లలోకి పోతున్న మున్సిపల్ అధికారులు గాని సచివాలయాల సిబ్బంది గాని పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమన్నారు రాత్రిపూట వీధిలైట్లు కూడా వెలగటం లేదన్నారు పక్కనే ఉన్న సచివాలయం వద్ద కూడా మురికి వాటర్ చేరి ఉండడం వలన కాలనీలో ఉండే ప్రజలు పిల్లలు రోగాల బారిన పడే అవకాశం ఉందని వెంటనే కమిషన్ గారికి ఫోన్లో మాట్లాడడం వలన స్పందించిన కమిషనర్ గారు రెండు రోజులలో క్లియర్ చేస్తామని చెప్పి సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు మున్సిపాలిటీ లో ఉన్న దళితుల కాలనీలలో అధికారులు దృష్టి పెట్టి డ్రైనేజీ సమస్య వాటర్ సమస్య కరెంటు సమస్య రాకుండా చూడాలని లేనిపక్షంలో దళిత కాలనీలలో సిపిఐ పార్టీ పర్యవేక్షించి సమస్యల పైన దృష్టి పెట్టి పోరాటం నిర్వహిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి పొంగూరు నాగరాజు జిల్లా సమితి సభ్యులు పడిగ వెంకటరమణ పట్టణ నాయకులు ముని శీలం వారిపల్లి గ్రామవాసులు పాల్గొన్నారు.

## ఆవులను బహిరంగ ప్రదేశాలలో వదిలితే గో సంరక్షణ శాలకు తరలిస్తాం:

మున్సిపల్ కమిషనర్

**గుంతకల్లు జూలై 29 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పురపాలక సంఘ పరిదిలో ఆవులు బహిరంగ ప్రదేశాలలో సంచరిస్తూ ప్రజలకు ఇబ్బంది కలుగజేయుచున్నాయని ఈనెల 26 తేదీన పురపాలక సంఘం నందు జరిగిన మునిసిపల్ సాదారణ కౌన్సిల్ సమావేశము నందు పలువురు కౌన్సిల్ సభ్యులు బహిరంగ ప్రదేశాలలో ఆవులు సంచరించకుండా వాటిని దగ్గరలో ఉన్న గోసంరక్షణ శాలలకు తరలించాలని మునిసిపల్ కమిషనర్ కి సూచించడమైనది మరియు ఈ విషయములో ప్రజా సంఘాల ద్వారా కూడా ట్రఫిక్ అంతరాయములు కలుగుచు న్నదని మరియు పాదా దారులకు తగులుతూ ఇబ్బందులు కలుగజేస్తున్నా యని పలు ఫిర్యాదులు వచ్చుచున్నవి.అందుపై, గుంతకల్లు పురపాలక సంఘం పరిధిలో బహిరంగ ప్రదేశాలలో సంచరిస్తున్న ఆవుల యజమా నులు వెంటనే తగు చర్యలు తీసుకొని మీ యొక్క పశువు లను మీ వద్దనే ఉంచుకోనుట కు తగు చర్యలు తీసుకోనవల సినదిగా,బహిరంగ ప్రదేశాలలో మరియు మెయిన్ రోడ్ల పై ఆవులు సంచరించ కుండా 7 రోజుల లోగా తగు చర్యలు తీసుకోవలెనని ఆదేశించడ మైనది.లేని యెడల ఎటు వంటి ముందస్తు సమాచార ము మరియు నోటీస్ లేకుండా గుంతకల్లు పురపాలక ము వారే సదరు గోవులను గోసంరక్షణ శాలలకు తరలిం చు చర్యలకు ఉపక్రమించగల రని సోమవారం మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ తెలియజేయడమైనది.

## శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయానికి 25 వేల రూపాయల విరాళం అందించిన గుమ్మనూరు నారాయణస్వామి.

**గుంతకల్లు జూలై 28 (ప్రజా జ్యోతి):** మూడు నెలలు క్రితం శుభోదయం డోర్ టు డోర్ పర్యటనలో భాగంగా ధోనిముక్కల రోడ్డులో పర్యటించిన గుమ్మనూరు నారాయణస్వామి దృష్టికి శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయానికి అభివృద్ధికి సహాయం చేయాల ని ఆలయ నిర్వాహకులు మల్లేంపల్లి రామలింగన్న, వెంకటేష్ కోరగా సోమవారం దేవాలయం వారికి గుమ్మనూరు నారాయణ స్వామి 25 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు, గుమ్మనూరు నారాయణ స్వామి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్లాస్టిక్ నిర్మూలనపై బాపట్ల కమిషనర్ ఆకస్మిక తనిఖీ





**బాపట్ల జులై 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని నందమూరి తారకరామారావు కూరగాయల మార్కెట్‌లో మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి అకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్పిస్తూ, ప్రజల భవిష్యత్‌ను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్లాస్టిక్ వల్ల ఏర్పడే పరిణామాలపై కమిషనర్ హెచ్చరిస్తూ, ప్లాస్టిక్ భూమిలో అంతరించిపోవడానికి వందల సంవత్సరాలు పడుతుంది. దాని వినియోగం భవిష్యత్ తరాల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది,అని అన్నారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల స్థానంలో గుడ్డ సంచులను వినియోగించాల్సిన అవసరముందని కొనుగోలు దారులను, వ్యాపారులను కోరారు. కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్లు, కార్యదర్శులతో సమావేశమై ప్లాస్టిక్ నిషేధాన్ని విజయవంతం చేసేందుకు దుకాణదారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కమిషనర్ ఆదేశించారు. ఇంటి నుంచి వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు గుడ్డ సంచులు తీసుకురావడం ద్వారా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించవచ్చని ప్రజలను అభ్యర్థించారు. ఈ తనిఖీలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సయ్యద్ నజీర్, సి. హెచ్. కరుణ, పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com